నవతెలంగాణ

1

సమగ్ర తెలుగు దినపత్రిక

వరంగల్

బుధవారం | అక్టోబర్ 25, 2023 | www.navatelangana.com

నిస్వార్థ సేవలతో ప్రజల మన్ననలు పొందాలి

నవతెలంగాణ-వర్ధన్నపేట



రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన కానిస్టేబుల్ ఫలితాల్లో అర్హత సాధించిన అభ్యర్థులను వర్ధన్నపేట బ్లాక్‌కాంగ్రెస్ అధ్యక్షులు అబ్బిడి రాజిరెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. మంగళవారం మండలంలోని దమ్మన్నపేటకు చెందిన సంతోష్, శ్రీకాంత్, రాకేష్‌లు కానిస్టేబుళ్లుగా ఎంపికకావడంతో కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బ్లాక్‌కాంగ్రెస్ అధ్యక్షులు అబ్బిడిరాజిరెడ్డి హాజరై వారిని శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా రాజిరెడ్డి మాట్లాడుతూ తమ గ్రామానికి చెందిన ముగ్గురు యువకులు పోలీస్‌కానిస్టేబుల్ ఉద్యోగాలకు ఎంపిక అవడం సంతోషకరమన్నారు. అంకితభావంతో విధులె నిర్వర్తిస్తూ నిస్వార్థంగా ప్రజలకు సేవలు అందించి ప్రజల మన్ననలు పొందాలని సూచించారు. ఈ కార్యక్ర మంలో గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు రాజు, వార్డు సభ్యులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో భారీ కుంభకోణం

నవతెలంగాణ-పర్వతగిరి

తెలంగాణ రాష్ట్రానికి తలమానికమైన ప్రాజెక్టు అని చెప్పుకుంటున్న కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో భారీకుంభకోణం జరిగిందని కాం గ్రెస్ పార్టీ మండలఅధ్యక్షుడు జాటోతు శ్రీనివాస్‌నాయక్ ఆరోపించారు. మండల కేంద్రంలో మంగళవారం ఆయన విలేకరులతో మాట్లా డుతూ కాళే శ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో ఎంతో అవినీతి జరిగిందని మేడిగడ్డనే ఉ దాహరణగా తీసుకోవచ్చున్నారు. ఎన్నో ఏళ్ల క్రితం కాంగ్రెస్ పార్టీ నిర్మించిన ప్రాజెక్టులు ఎలా ఉన్నాయో, బీఆర్ఎస్ ప్రభు త్వం కట్టిన ప్రాజెక్ట్ ఏవిధంగా ఉందో? తెలంగాణ ప్రజలు, మేధావులు ఉద్యమకా రులు, పూర్వప్రముఖులు చూస్తున్నార న్నారు. నాడు కాంగ్రెస్‌హయంలో నిర్మించిన శ్రీరాంసాగర్, పోచంపాడు, ఎస్ఆర్ఎస్పీ తది తర ప్రాజెక్ట్ లు అందరికీ కనబడుతున్నాయన్నారు. ఈ ప్రభుత్వంలో ఎక్కడ చూసిన అవినీతి, అక్రమాలు, నాణ్యత లేకుండా పెద్ద ప్రాజెక్టు నిర్మాణం కంటికి కనబడటం లేదా అని ప్రశ్నిస్తున్నారు. రేపు రాబోయే కాంగ్రెస్ సర్కార్లో బడుగు బలహీనవర్గాలకు ఏదైతే కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన ఆరు గ్యారెంటీ పథకాలతో ప్రభుత్వం వచ్చిన వెంటనే అమలు చేసేలా కృషి చేస్తుందని చెప్పారు. అలాగే పేదలకు విద్య, వైద్యం రేవంత్‌రెడ్డి సారథ్యంలో అందించే వి ధంగా కృషి జరుగుతుందని తెలిపారు.

గీత కార్మికునికి తీవ్ర గాయాలు

నవతెలంగాణ-ఎల్కతుర్తి



మండలంలోని బహుపేటలో బత్తిని కనకయ్యగౌడ్ గీత కార్మికుడు తాడిచెట్టు పైనుండి కింద పడిపోవడంతో తీవ్రగాయాలయ్యాయి. అతనిని గమనించిన తోటి గీతకార్మికులు 108 వాహనం ద్వారా వరంగల్ ఎంజీఎం ఆసుపత్రికి తరలించి చికిత్స చేయిస్తున్నట్లు పేర్కొన్నారు.

గ్యారెంటీ పథకాలతోనే గెలుపు ఖాయం

నవతెలంగాణ-పర్వతగిరి

కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో పొందుపరిచిన ఆరు గ్యారెంటీ పథకాలతోనే అధికారంలోకి రావడం ఖాయమని కాంగ్రెస్ నాయకులు ధీమా వ్యక్తంచేశారు. మండలంలోని ఏనుగల్‌లో మంగళవారం 1వ,2వ వార్డులో సోనియాగాంధీ ప్రకటంచిన ఆరుగ్యారంటీ పథకాలను ఇంటి ఇంటికి వెళ్లి ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో కార్యక్రమంలో పాల్గొన కాంగ్రెస్‌పార్టీ మండల ప్రధాన కార్యదర్శి నాయకులు మాంకాల శ్రీనివాస్, మాసాని యాకుబ్, ఎస్సీ సెల్ కన్వినర్ నరుకుడు రవీందర్, మాసాని భాస్కర్, మాసాని బిక్షపతి, గిద్దె దయాకర్ రెడ్డి, మాసాని భాస్కర్, జన్ను దిలీప్, మూడుతండా ఇంచార్జి చెందు, మాసాని సామేల్, మాసాని వేణు తదితరులు పాల్గొన్నారు.

మంత్రి ఎర్రబెల్లిని కలిసిన సర్పంచ్

నవతెలంగాణ-పర్వతగిరి



మండల కేంద్రంలో గ్రామీ ణాభి వృద్ధి, పంచా యతీ రాజ్‌శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాక ర్‌రావు స్వగృహంలో మంగళ వారం స్థానిక సర్పంచ్ చింతపట్ల మాలతి సోమేశ్వర్‌రావు మర్యాద పూర్వకంగా కలిసి దసరా పండుగ సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ మాడుగుల రాజు, ఉప సర్పంచ్ రంగు జనార్ధన్, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు రంగుకుమార్, చిన్నపెల్లి దేవేందర్ తదితరులు ఉన్నారు.

బీఆర్ఎస్ నుండి కాంగ్రెస్‌లో చేరికలు



నవతెలంగాణ-కాశిబుగ్గ

గ్రేటర్ వరంగల్ 14వ డివిజన్ పరిధిలోని ముసలమ్మకుంటకు చెందిన పలువురు బీఆర్ఎస్ పార్టీకి నాయకులు మంగళవారం డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడు అడుప మహేష్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరగా వారికి రిటైర్డ్ ఐపీఎస్ అధికారి నాగరాజు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో చేరిన ప్రతి ఒక్కరిని కంటికి రెప్పలా కాపాడుకుంటామన్నారు. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయమని ముసలమ్మకుంటకు సంబంధించిన సమస్యలుతీర్చే బాధ్యత నాదేనన్నారు. కాంగ్రెస్‌పార్టీలో చేరినవారిలో ముసలమ్మకుంట బీఆర్ఎస్ మాజీ అధ్యక్షుడు గొలుసుల సంతోష్, దేవేంద్ర చారి, వెంకట్, రాధా, రాజు, మాధవి, రాజమౌళి, రవితేజ, సంధ్య, తదితరులు ఉన్నారు. కార్యక్రమంలో నాయకులు కాశెట్టి కమలాకర్, ఏకాంబచారి, వడ్లకొండ తిరుపతి, దసరానాయక్, కంభం శివ, తదితరులు ఉన్నారు.

దుర్గాదేవి శోభాయాత్ర



నవతెలంగాణ-శాయంపేట

శాయంపేట గ్రామంలోని శ్రీశివ మార్కండేయ ఆలయంలో నిర్వహించిన దేవీ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా మంగళవారం దుర్గాదేవి శోభాయాత్ర నిర్వహించారు. సీనియర్ న్యాయవాది, వరంగల్ బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు లెక్కల లక్ష్మీ-జలంధర్ రెడ్డి దంపతులు దుర్గామాత విగ్రహాన్ని బహుకరించగా, ఆలయ అర్చకులు మార్త రాజకుమార్ తొమ్మిది రోజులపాటు హోమాలు, కుంకుమార్చన, ప్రత్యేక పూజలు నిర్వహించారు. మంగళవారం ప్రత్యేకంగా అలంకరించిన వాహనంపై దుర్గాదేవిని గ్రామంలోని పురవీధుల గుండా ఊరేగించగా మహిళలు మంగళహారతులతో స్వాగతం పలికారు. డిజె సౌండ్స్ నడుమ మహిళలు నృత్యాలు చేశారు. అనంతరం దేవుని చెరువులో దుర్గామాతను నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ బాసాని సూర్యప్రకాష్, భక్తులు ఆదిరెడ్డి, తిలక్, గోపాల్, చంద్రమౌళి, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

నెక్కొండ : నెక్కొండలోని శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయంలో కొలువుదీరిన దుర్గ అమ్మవారికి నిర్వహించిన దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మంగళవారం దుర్గా దేవి శోభాయాత్ర కన్నుల పండువగ సాగింది. మహాకాళి మహాలక్ష్మి మహాసరస్వతి స్వరూపిణి దుర్గాంబికను తొమ్మిది రోజులపాటు వివిధ రూపాలలో కొలిచిన భక్తులు దసరారోజున రాజరాజేశ్వరిగా ప్రార్థించి దేవి శరన్నవరాత్రి ఉత్సవాలను ము గించారు. రాత్రి కలశవుద్వాసన చేసిన అర్చకులు మంగళవారం ఉదయం 11 గంటలకు అమ్మవారి శోభాయాత్ర నిమజ్జన కార్యక్రమం చేపట్టారు. తొలుతగా ఉత్సవమూర్తికి పల్లకిసేవ నిర్వహించిన అనంతరం మహిళలు కోలాటాలు మంగళహారతులతో అమ్మవారిని నెక్కొండ పురవీధులగుండా ఊరేగించి చెరువులో నిమజ్జనం చేశారు. కార్యక్రమంలో ఆలయ అర్చకులు బి.వి.యన్.శాస్త్రి, శ్రవణ్ శాస్త్రి , గోపాలకృష్ణమూర్తి శర్మ వరప్రసాద్, సహజల్ యోదన్ శాస్త్రి, దింగరి పవన్,గడ్డం సూరయ్య, బొల్లం చందు, గిరగాని శ్రీను, మార్త రాజు, గోరంట్ల వెంకట నారాయణ, దుర్గ భవాని మాలదారులు సత్తిరెడ్డి,బన్నీ పవన్ ,కార్తీక్, ఆదిత్య, వెంకటేష్, సురేష్,అఖిల్, శ్రీనివాసరెడ్డిలు పాల్గొన్నారు.

చెడును పారద్రోలేందుకే పోలీసులు : వరంగల్ సీపీ

- **పోలీసు కమిషనరేట్‌లో ఘనంగా ఆయుధ పూజ**









నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

దసరా పండుగను పురస్కరించుకొని హన్మకొండలోని పోలీసు కమిషనరేట్ కార్యాలయంలో వరంగల్ పోలీసు కమిషనర్ అంబర్ కిశోర్‌ఝా ఆయుధ పూజను నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో ఆయుధాలతోపాటు ఎంటి విభా గంలోని వాహనాలకు పూజా చేశారు. అనంతరం శమ్మి వృక్షం వద్ద సీపీ ప్రత్యేక పూజలు నిర్వహించి పోలీసు అధికారులు, సిబ్బంది శమ్మివృక్ష పత్రాలు, మిఠాయిలను అందచేసి దసరా శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో చెడునుపారద్రోలేందుకే పోలీసు లు నిరంతరం కృషి చేస్తున్నారన్నారు. ప్రతిఒక్కరు తాము తలపెట్టిన పనులను విజయవంతంగా పూర్తిచేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో డీసీపీలు రవీందర్, అబ్దుల్ బారి, అదనపుడీసీపీలు సంజీవ్, సురేష్‌కుమార్, ఏసిపిలు నాగయ్య, అనంతయ్య, జితేందర్‌రెడ్డి, మధుసూదన్, కృష్ణ, రమేష్‌కుమార్, ఆర్ఐలు శ్రీనివాస్, శ్రీధర్, పర్శున్‌రాజు పాల్గొన్నారు.

బీజేపీ మతకల్లోలం.. కాంగ్రెస్ వైఫల్యం.. బీఆర్ఎస్ సంక్షేమం...

- **ఆశీర్వదించి మరోసారి అసెంబ్లీకి పంపించండి**
- **ముస్లీం, క్రైస్తవుల ఆశీర్వాద సభలో ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి**



నవతెలంగాణ-నర్సంపేట

బీజేపీని చేరదీస్తే మత కల్లోలాలు..కాంగ్రెస్‌కు ఓటేస్తే వైఫల్యాలు..కేసీఆర్ నేతృత్వంలోని బీఆర్ఎస్‌ను ఆదరిస్తే సంక్షేమ ఫలాలు దరిచేరుతాయని ఎమ్మెల్యే, బీఆర్ఎస్ అభ్యర్థి పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. మంగళవారం పట్టణంలోనిఎంఎఆర్ ఫంక్షన్ హాల్, జీఆర్‌గార్డెన్‌లో నిర్వహించిన ముస్లీం, క్రైస్తవుల ఆత్మీయసభల్లో ఎమ్మెల్యే మాట్లాడారు. చరిత్రలో ఎన్నడు లేనివిధంగా తెలంగాణ ప్రభుత్వం ముస్లీం, క్రైస్తవుల మనోభావాలకు ప్రాధన్యతనిచ్చి గౌరవిం చిందన్నారు. 60 ఏళ్ల పాలనలో కాంగ్రెస్ మైనార్టీలను కేవలం ఓటు బ్యాంకుగానే చూసిందన్నారు. మైనార్టీల సంక్షేమం పూర్తిగా గాలికి వదిలేయడం వల్ల ముస్లీంలు పేదరికంతో గ డపాల్సిన పరిస్థితి వచ్చిందన్నారు. వారి వైఫల్యాల వల్ల మత కలహాలు ఉత్పన్నమయ్యాయని ఆందోళన వ్యక్తం చేశారు. బీజేపీ మత కల్లోలాలు సృష్టించమే పనిగా కొనసాగించి ముస్లీం, క్రైస్తవులకు భద్రత లేకుండా చేసిందని విమర్శించారు. బీజేపీ పాలనలోని వివిధ రాష్ట్రాలలో మతకల్లోలే నిదర్శమన్నారు. ఉద్యమనేత కేసీఆర్ నేతృత్వంలోని తెలంగాణ ప్రభుత్వం అన్నిమతాలకు సమానగౌరవాన్ని ఇస్తూ సంక్షేమ ఫలాలు ఇంటింటా అందజేసిందని తెలిపారు. షాదిముబా రక్ వంటి అనేక సంక్షేమ పథకాలు అందజేసిందని, మసీదు లు, చర్చీల నిర్మాణాలకు నిధులనుకేటాయించిందన్నారు. న ర్సం పేట నియోజకవర్గంలో 37మసీదులకు ఎస్‌డీఎఫ్ నిధు లను మంజూరు చేశామన్నారు. మైనార్టీ గురుకులం ఏర్పా టు చేసి విద్యా అవకాశాలను మెరుగుపర్చామన్నారు.

నర్సంపేటలో అన్ని కులసంఘాలకు కమ్యూనిటీ భవనాలను మంజూరు చేస్తే కాంగ్రెస్ నాయకులు కోర్టులకెళ్లి స్టే తీసుకొచ్చి అడ్డుకొన్నారని వారి దుర్మార్గపు పనుల వల్ల షాదిఖాన నిర్మాణం చేయలేకపోయమన్నారు. కేసీఆర్ ఆశీర్వాదంతో ఎస్‌డీఎఫ్ కింద రూ.18 కోట్లను తీసుకొచ్చామని తెలిపారు. అన్ని కులాల కమ్యూనిటీ భవనాలను నిర్మాణం చేసి అప్పగిస్తామన్నారు. 118చర్చిల మరమ్మత్తులు కోసం, నూతన చర్చిల కోసం నిధులను మంజూరు చేశామని తెలిపారు. ప్రత్యేకంగా క్రైస్తవులకు సశ్మానవాటికు నిధులను మంజూరు చేశామని క్రిస్టియన్‌భవన్ నిర్మిస్తామని ఇందుకోసం స్థల సేకరణ కూడా చేశామన్నారు. ముస్లీం, క్రైస్తవులకు సంక్షేమ పథకాలు అందజేసిఅండగా ఉంటానన్నారు. ఎన్నికల్లో తిరిగి ఎమ్మెల్యేగా ఆశీర్వదించినట్లయితే మిగిలిపోయిన పనులను పూర్తి చేసి అప్పగిస్తానని హామీనిచ్చారు. ఈ కార్యక్రమంలో ఓడీసీఎంఎస్ చైర్మన్ గుగులోతు రామస్వామి నాయక్, నాయకులు రాయిడి రవీందర్ రెడ్డి, నల్లా మనోహర్ రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ గుంటి రజనీకిషన్, నాగెల్లి వెంకటనారాయణ గౌడ్, ముస్లీం, క్రైస్తవులు, పాస్టర్‌లు పాల్గొన్నారు.

కేంద్రం మెడలువంచి ఎస్‌సీ వర్గీకరణ సాధించుకోవాలి

- **ఉస్మానియా యూనివర్శిటీ ప్రొఫెసర్ గాలి వినోద్‌కుమార్**

నవతెలంగాణ-కాశిబుగ్గ



కేంద్ర ప్రభుత్వం మెడలువంచి ఎస్సీ వర్గీకరణ సాధించుకోవాలని ఉస్మానియా యూనివర్సిటీ ప్రొఫెసర్ గాలి వినోద్‌కుమార్ అన్నారు. వరంగల్ కాశిబుగ్గలోని డాక్టర్ బీఆర్.అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఎంఆర్పిఎస్ ఎంఎస్పీ నేతలు వర్ధన్నపేటకు మహాజన నేత మంద కృష్ణమాదిగ, మాదిగల విశ్వరూప రథయాత్రకు స్వాగతం పలికేందుకు అదేవిధంగా విశ్వరూప మహాసభను విజయవంతం చేయడానికి వారు బయలు దేరినారు. ఎంఎస్పీ, ఎంఆర్పిఎస్ నేతలు ముఖ్య అతిథులు వినోద్ కుమార్, చంద్రకళ దంపతులు హాజరై మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం వచ్చే శీతాకాల పార్లమెంట్ సమావేశాల్లో ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ బిల్లును ప్రవేశపెట్టాలని డిమాండ్ చేస్తూ అంతిమదశకు చేరుకున్న వర్గీకరణ పోరులో మాదిగ, ఉపకులాలు హాజరై మన శక్తిని చూపెట్టి వర్గీకరణ సాధించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో దండోరా ఉద్యమ నేత ఈర్ల కుమార్ మాదిగ, ఎంఆర్‌పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి జన్ను మధుకర్, గబ్బేటా సుధాకర్,గంగరపు మాల్లన్న, కవ్వంపల్లి రవి, పీహెచ్‌పీఎస్ మండల అధ్యక్షులు కన్నూరు శేఖర్, బస్కూల దేవన్న, పాల స్వామి, ఐత క్రాంతి, నారాయణ రజక , జన్ను ప్రవీణ్,మేకల శివ, జన్ను దయాకర్ తదితరులు పాల్గొన్నారు.

అశోక విజయదశమిమే అసలైన పండుగ

- **బౌద్ధ మహాసభ కేంద్ర కమిటీ సభ్యులు మిద్దెపాక ఎల్లయ్య**



నవతెలంగాణ-హన్మకొండ

మానవీయ విలువలకు ప్రతిరూపం, ప్రపంచానికి శాంతి బోధించిన బౌద్ధ ధర్మాన్ని అశోకుడు స్వీకరించిన దశమి రోజు నిజమైన విజయదశమని అంబేద్కర్ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు, భారతీయ బౌద్ధ మహాసభ కేంద్ర కమిటీ సభ్యులు మిద్దేపాక ఎల్లయ్య అన్నారు. అశోక విజయదశమి పురస్కరించుకొని సోమవారం హన్మకొండ జిల్లా కేంద్రం అంబేద్కర్ సెంటర్ లోని బుద్ధిని విగ్రహం వద్ద అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో జరిగిన అశోక విజయదశమి కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న తెలంగాణ ఉద్యమకారుల వేదిక రాష్ట్ర సమన్వయకర్త సాయిని నరేందర్ మాట్లాడుతూ అశోక విజయదశమిని కనుమరుగు చేయడం కోసమే దేశంలోని బ్రాహ్మణీయ సనాతన వర్గాలు దసరాను ముందుకు తీసుకొచ్చి పరస్పర విరుద్ధమైన రావణాసుర వధ, పాండవులకు సంబంధించిన ఆయుధపూజ, దుర్గమ్మ మైసాసుర మర్ధిని దసరా సందర్భంగా జరుపుతూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని అన్నారు. విజయదశమి సందర్భంగా అశోకుడు స్వీకరించిన మానవీయ విలువల బౌద్ధ ధర్మాన్ని ప్రతి ఒక్కరూ స్వీకరించి ప్రపంచ శాంతికి ముందువరుసలో ఉండాలన్నారు.

ఈ కార్యక్రమంలో ఏవైఎస్ వరంగల్ జిల్లా అధ్యక్షులు మాంకాల యాదగిరి, బందెల అరుణ్‌కుమార్, చిట్యాల బాబు, ఇమ్మడి కొము రయ్య, ఎస్సీ,ఎస్టీ ఎల్ఐసి ఉద్యోగులసంఘం డివిజనల్ నాయకులు లక్ష్మీనా రాయణ, కులఅసమానతల నిర్మూలన పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు గురిమల్ల రాజు, హన్మకొండ జాక్ చైర్మన్ తాడిశెట్టి క్రాంతి, ఎస్సీ, ఎస్టీ సంక్షేమ సంఘం జాతీయ వ్యవస్థాపక అధ్యక్షులు కొమ్ముల బాబు, మెడికల్ ఉద్యోగ సంఘ నాయకులు రాజయ్య, ఉపాధ్యాయురాలు శోభ, ఏంజెల్, డాక్టర్ కీర్తన, గౌత మ్‌రావు, వాత్సల్య, ఠాగూర్, జన్ను భాస్కర్ తదితరులు పాల్గొని అంబేద్కర్, బుద్ధ విగ్రహాలకు పూలమాలలు వేసి మాట్లాడారు.

తూర్పు బీజేపీ అసంతృప్తులను బుజ్జగించేదేవరో ?

నవతెలంగాణ-వరంగల్



వరంగల్ తూర్పు నియోజకవర్గంలో ఇటీవల బీజేపీ విడుదల చేసిన అభ్య ర్థుల జాబితాలో ఎర్రబెల్లి ప్రదీప్‌రావుకు అభ్యర్థిత్వం ఖరారు కావడం పట్ల బీజేపీ శ్రేణుల్లో కొంత నూతన ఉతనోత్సాహం వస్తుందని ఆశించినప్పటికి గతంలో తూర్పు నియోజకవర్గం లో బీజేపీకి వెన్నంటి ఉంటూ చురుకైన కార్యకలాపాలతో పార్టీని కనుమరుగుకాకుండా చూసుకున్న కొంతమంది నాయకులు తమకు టిక్కెట్ దక్కకపోవడం వలన అసంతృప్తిగా ఉన్నట్లు సమాచారం. చాలా ఏళ్లుగా బీజేపీకి అనుకూలంగా విధేయులుగా ఉంటున్నవారు టికెట్ ఆశించి చివరకుటిక్కెట్ దక్కకపోవడంతో పార్టీ పట్ల అసంతప్తిగా ఉన్న కొంతమంది నాయకులను తూర్పు బీఆర్ఎస్‌కు చెందినఒక ప్రముఖ నాయకుడు సదరు బీజేపీలోని అసంతృప్తులను కలిసినట్లు విశ్వసనీయ సమాచారం. దీనితో సదరు అసంతృప్త నాయకులు బీఆర్ఎస్ పార్టీలోకి చేరుతారేమో అనే ఊహాగానాలు వినవస్తున్నాయి.

సదరు బీఆర్ఎస్ నాయకుడు బీజేపీ లోని అసంతృప్త నాయకులను బుజ్జగించి, తన వైపు మలుచుకునే విధంగా ప్రయత్నిస్తున్నట్లు పలువురు చర్చించుకుంటున్నారు. గతంలో కూడా తూర్పులో వివిధ పార్టీల్లో చేరి అభ్యర్థిత్వాన్ని ఖరారు చేసుకుని నియోజకవర్గంలో బరిలో నిలిచిన ఎర్రబెల్లి ప్రదీప్‌రావు ఈసారి ఏకంగా బీజేపీ నుండి తూర్పు అభ్యర్థిత్వాన్ని మొదటి జాబితాలోనే ఖరారు చేసుకోవడం వెనక ఆర్థికంగా, సామాజికంగా పలుకుబడి ఉన్నఅభ్యర్థిగా బీజేపీ అధినాయకత్వం అభ్యర్థిత్వాన్ని ఖరారు చేయడం జరిగిందేమోనని పలువురు అనుకుంటున్నారు.

గతంలో బీజేపీ నాయకత్వంలో పనిచేసిన కొంత మంది నాయకులకు ప్రదీప్‌రావు కన్నా పార్టీని బలోపేతం చేసే క్రమంలో సహాయ సహకారాలు మెండుగా నిండుగా లేకపోవడం ఒక కారణమై ఉండవచ్చేమోనని అనుకునేవారు లేకపోలేదు. గతంలో ఎర్రబెల్లి ప్రదీప్‌రావుకు తూర్పులో ఎంతో కొంత ఓటు బ్యాంకు కూడా ఉండి ఉండవచ్చునే ఆలోచనలో బీజేపీ అధిష్టానం ఎర్రబెల్లి ప్రదీప్‌రావుకు అభ్యర్థిత్వాన్ని ఖరారు చేసినట్లు పలువురు చర్చించుకుంటున్నారు.

ఈ క్రమంలో బీఆర్ఎస్ పార్టీకి గట్టి పోటీని ఇచ్చేందుకే బీజేపీ అభ్యర్థి ఎర్రబెల్లి ప్రదీప్ రావు ను బరిలో నిలిపిందనే సంశయం కలుగక మానదు నిజానిజాలు ఏమైనప్పటకి గతంలో బీజేపీ పార్టీని వెన్నంటి ఉండి టికెట్టును ఆశించి భంగపడి, పూర్తిస్థాయిలో అసంతృప్త నాయకులను ఎర్రబెల్లి ప్రదీప్‌రావు ఏ విధంగా సరిదిద్ది కలుపుకుపోతాడో లేక బీఆర్ఎస్ పార్టీ వారు బీజేపీ అసంతృప్త నాయకులను తమ వైపుకు అనుకూలంగా మలుచుకుంటారో వేచి చూడాల్సిందే.!

బీఆర్ఎస్ పార్టీలో చేరికలు

నవతెలంగాణ-ఖానాపురం

మండలంలోని అయోధ్యనగర్‌కు చెందిన కాంగ్రెస్, బీజేపీలకు చెం దిన 50కుటుంబాలు మంగళవారం బీఆర్ఎస్ అభ్యర్థి ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీలో చేరాయి. ఈ సందర్భంగా సుదర్శన్‌రెడ్డి వారికి కండువాకప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఆ యన వెంట ఓడిసిఎంఎస్ చైర్మన్ రామస్వామినాయక్, ఎంపీపీ వేములపల్లి ప్రకాష్‌రావు, బీఆర్ఎస్ అధ్యక్షులు మహాలక్ష్మి వెంకటరామ నరసయ్య, సర్పంచ్ జర్పుల అశోక్, ఉప సర్పంచ్, గ్రామ పార్టీ అధ్యక్షులు కూస లింగమూర్తి, నాయకులు ఉపేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఏషియన్ పారాగేమ్స్‌లో ఆర్‌డీఎఫ్ పూర్వ విద్యార్థిని

నవతెలంగాణ-పర్వతగిరి



ఏషియన్ పారా గేమ్స్‌లో తెలంగాణ యువతి, వరంగల్ జిల్లా పర్వతగిరి మండలంలోని కల్లెడ ఆర్‌డిఎఫ్ కళాశాలకు చెందిన పూర్వ విద్యార్థిని దీప్తి జీవాంజీ టి 20 400 పరుగులో బంగారు పతకాన్ని కైవసం చేసుకున్నారు. ఈ పతకం సాధించిన సందర్భంగా కళాశాల యాజమాన్యం, ప్రిన్సిపాల్ జనార్ధన్, అధ్యాపకులు, విద్యార్థులు, పలువురు ప్రముఖులు అభినందనలు తెలిపారు.

దేవన్నపేటలో వృద్ధురాలిపై వ్యక్తి దాడి

నవతెలంగాణ-హసన్‌పర్తి

గ్రేటర్ 65వ డివిజన్ పరిధి దేవన్నపేటలో దారుణం చోటు చేసుకుంది. వద్దురాలి పై కర్రతో దాడి చేసిన ఘటనలో వెన్నుపూస విరిగిన విషయం స్థానికులను కలిసి వేసింది. బాధితురాలి కథనం ప్రకారం. దేవన్నపేటకు చెందిన టేకుమట్ల లచ్చమ్మ, శ్రీపతి రామచంద్రం కుటుంబాల మధ్య గత కొంతకా లంగా భూతగాదాల విషయంలో గొడవలు జరుగుతున్నాయి. ఈ క్రమంలో వద్దురాలిపై గతంలో హత్యా యత్నానికి పాల్పడినట్లు బాధిత కుటుంబ సభ్యులు తెపారు. ఈ విషయం మనసులో పెట్టుకొని శ్రీపతి రామచంద్రం అతని భార్య అనవసర విషయాలకు తరచూ గొడవలు పడుతున్నారు. మంగళవారం శ్రీపతి రామచంద్రం ఎండుగడ్డిని పోగు చేసి లచ్చమ్మ ఇంటి ముందు కాల్చివేస్తున్నాడు. కొంచెం దూరం కాల్చమని వారించగా రామచంద్రం అతని భార్యలు కలిసి లచ్చమ్మను నానా బూతులు తిడుతూ అందరు చూస్తుండగానే వద్దురాలిపై కర్రతో దాడి చేసి వెన్నెముక విరిగేలా కొట్టాడు. దీంతో లచ్చమ్మ ఒక్కసారిగా కుప్పకూలిపోయింది. కుప్పకూలిన వద్దురాలిని కుటుంబ సభ్యులు మెరుగైన వైద్యం కోసం ఆసుపత్రికి తరలించారు. బాధితురాలి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఇన్ స్పెక్టర్ తుమ్మ గోపి తెలిపారు.

ఆత్మకూర్‌లో కేంద్ర బలగాల కవాతు


నవతెలంగాణ-ఆత్మకూర్



కొద్ది రోజులలో జరగబోయే తెలంగాణ శాసనసభ ఎన్నికల తరుణంలో సోమవారం ఆత్మకూరు మండల కేంద్రంలో కేంద్ర బలగాలు కవాతు నిర్వహించారు. జరగబోయే ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు అలాగే ప్రజలు తమ ఓటు హక్కును నిర్భయంగా వినియోగించుకునేందుకు వీలుకల్పించడంతోపాటు వారిలో మనోధైర్యాన్ని నింపడం కోసం సోమవారం ఆత్మకూర్ పోలీసుల ఆధ్వర్యంలో కేంద్ర బలగాలతో కవాతును నిర్వహించారు. ఈ కవాతులో ఏసీపీ కిషోర్ కుమార్, సీఐ రవి రాజు, ఎస్సైలు ప్రసాద్, రాజేష్ రెడ్డి, కేంద్ర బలగాలకు చెందిన అధికారులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

పోలీస్ స్టేషన్లో ఆయుధ పూజ

నవతెలంగాణ-ఆత్మకూర్



విజయానికి ప్రతీక విజయదశమి పండుగ అని సీఐ రవి రాజు అన్నారు. మంగళవారం స్థానిక పోలీస్ స్టేషన్లో భక్తిశ్రద్ధలతో ఆయుధ పూజా కార్యక్రమాన్ని సీఐ ఆధ్వర్యంలో నిర్వహించారు.స్టేషన్లో ఆయుధాలకు, పనిచేసే సిబ్బంది వాహనాలకు,వేద పండితులు ఆయుధ పూజలు వేదమంత్రాల నడుమ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ రవి రాజు మాట్లాడుతూ శక్తికి ప్రతీకగా నిలిచే దుర్గామాత సమక్షంలో ప్రతి ఆయుధానికి ఎంతో శక్తి ఉంటుందని..అలాంటి విజయాలను చేకూర్చే దశమి పర్వదినోత్సవం ప్రజలందరికీ సుఖశాంతులు కలిగించాలని ఆకాంక్షించారు. నేర ప్రవృత్తి కలిగిన వారిలో మార్పు రావాలని అన్నారు. ఎస్సైలు ప్రసాద్,రాజేష్ రెడ్డి పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

హసన్‌పర్తి : దసరా వేడుకలు పురస్కరించుకొని హసన్ పర్తి పోలీసు స్టేషన్‌లో ఇన్ స్పెక్టర్ తుమ్మ గోపి ఆధ్వర్యంలో వేదపండితుల సమక్షంలో ఆయుధ పూజ నిర్వహించారు. ముందుగా పోలీసు స్టేషన్ లో ఉన్న ఆయుధాలను శుభ్రం చేసి ఆయుధ పూజకు సిద్ధం చేశారు. ఈ సందర్భంగా ఇన్ స్పెక్టర్ గోపి మాట్లాడుతూ ఆయుధ రహిత సమాజ నిర్మాణమే లక్ష్యంగా ప్రతీ పౌరుడు పోలీసులతో సహకరించాలన్నారు. దుష్ట శిక్షణ అంటే మనిషిలోని అహాన్ని దూరం చేయడమేనని అన్నారు. సమాజావు మంచి మార్పు కోసం మనమంతా కలిసి పనిచేయాలన్నారు. సమాజాన్ని ధర్మం వైపు నడిపించే బాధ్యత పోలీసులతో పాటు యువతపై ఉందన్నారు. మంచి ఆలోచనలు కలిగిన యువతతో సమసమాజం సాధ్యమన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సైలు సురేష్, అశోక్, రాజు, వలీ, ఏఎస్సైలు జనార్ధన్, నందమాచారీ, రైటర్లు విద్యాసాగర్, వివేక్, క్రైమ్ కానిస్టేబుల్ క్రాంతికుమార్, గన్ మెన్ నరేందర్, పోలీసు సిబ్బంది, కేంద్ర బలగాలు పాల్గొన్నారు.

గెలుపుకు కృషి చేయాలి : డాక్టర్ జీవీఆర్

నవతెలంగాణ-వేలేరు

రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో స్టేషన్ ఘనపూర్ లో బిజెపి గెలుపు దిశగా ప్రతి కార్యకర్త కృషిచేయాలని స్టేషన్ ఘనపూర్ అసెంబ్లీ నియోజకవర్గ బీజేపీ అభ్యర్థి డాక్టర్ గుండె విజయరామారావు మంగళవారం కమ్మరిపేటలో అన్నారు. మండలంలోని కమ్మరిపేటలో తన నివాసం వద్ద నియోజకవర్గ బిజెపి బూత్‌కమిటీ అధ్యక్షులకు, శక్తి కేంద్రం ఇంచార్జీలకు రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో విజయం సాధించే విధంగా ఏ విధంగా పనిచేయాలో మంగళవారం దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ జీవీఆర్ బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలపై నిప్పులు చెరిగారు. తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమ సమయంలో కెసిఆర్‌పై విమర్శలు చేసిన కడియం శ్రీహరికి బీఆర్ఎస్ టిక్కెట్ ఇవ్వడం తెలంగాణ ప్రజలు గమనిస్తున్నారని, అలాగే అధికారంలోకి వచ్చిన కేసిఆర్ ఉద్యమద్రోహులను అందలమెక్కించి తెలంగాణ ప్రజలను నట్టేట ముంచారన్నారు. అలాగే కాంగ్రెస్ అభ్యర్థి సింగపురం ఇందిర విధానాలపై ఆ కాంగ్రెస్ పార్టీ నాయకులే విమర్శలు చేస్తున్న పరిస్థితి ఉందన్నారు. ఈ కార్యక్రమంలో అంజిరెడ్డి, గురజాల వీరన్న, గురజాల విజయరావు, గంకిడి శ్రీనివాస్ రెడ్డి, కాట్రేవుల రాజు యాదవ్, దిలీప్, బూత్ కమిటీ అధ్యక్షులు, శక్తికేంద్రం ఇంచార్జీలు తదితరులు పాల్గొన్నారు.

అధికారమే లక్ష్యంగా పార్టీల హామీల వర్షం



నవతెలంగాణ-హన్మకొండ

రాష్ట్రంలో ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో అధికార, ప్రతిపక్షాలు ఈసారి ఎలాగైనా అధికారంలోకి రావడానికి నానా తంటాలు పడుతున్నారు.ప్రధానంగా గత ఎన్నికల సమయంలో అధికార పార్టీ తమ మానిఫెస్టోలో ప్రకటించిన హామీలే పూర్తిగా నెరవేర్చలేదని ప్రజలు మండిపడుతున్నారు. ప్రధానంగా నిరుద్యోగ భృతి, డబుల్‌బెడ్ రూములు, రై తులకు రూ.1లక్ష రుణమాఫీ, యువకులకు ఉద్యోగ కల్పన లో ప్రభుత్వం పూర్తిగా విఫలమైంది. అయితే దీనికి ప్రభుత్వ పెద్దలు అనేక కుంటిసాకులు చెబుతున్నారు. ప్రధానంగా నిరుద్యోగ భృతి అమలు కాకపోవడానికి కారణం కరోనాఅని మహమ్మారి దెబ్బతో రెండేళ్ల ఆర్థికవ్యవస్థ దెబ్బతిందని ఇక ప్రభుత్వపరంగా ప్రకటించాల్సిన గ్రూప్-1, గ్రూప్-2 ఉద్యోగుల విషయంలో 95శాతం మన రాష్ట్ర యువతకే ఉద్యోగాలు రావాలని రాష్ట్రపతి ఉత్తర్వుల కోసం రెండుసంవత్సరాలు ఎదురు చూశామని అవి రాగానే నోటిఫికేషన్లు జారీ చేశామని కారణాలు వెతుక్కుంటున్నారు.

ఇక ప్రధాన ప్రతిపక్షం కాంగ్రెస్ గత ఎన్నికల్లో రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేస్తామన్న ప్రజలు నమ్మలేదు కానీ ఈసారి ఆరు గ్యారెంటీల పేరుతో రాష్ట్ర ప్రభుత్వ బడ్జెట్ కు మించి అలవికాని హామీలతో అధికారం చేజిక్కించుకోవడానికి మరోసారి ప్రజలను నమ్మించడానికి ప్రయత్నాలు చేస్తున్నారు.

మరోసారి అధికారపార్టీ అలవికాని హామీలు ...

ముందుగా ప్రకటించిన కాంగ్రెస్ పార్టీ మానిఫెస్టో పరిశీలించిన ముఖ్యమంత్రి కేసీఆర్ సుదీర్ఘ కసరత్తు చేసి కాంగ్రెస్ పార్టీకి దీటుగా మేనిఫెస్టోను ప్రకటించారు. ఆసరా పెన్షన్లు ఐదు వేల రూపాయలు,గ్యాస్ సిలిండర్ నాలుగు వందలు, తెల్ల రేషన్ కార్డుదారులకు సన్న బియ్యం, రైతు బంధు పదహారు వేల రూపాయలు, పది లక్షల రూపాయలు వరకు కేసీఆర్ భీమా, ప్రతి ఒక్కరికి ధీమా లాంటి పథకాలు అమలు చేస్తామని హామీ ఇస్తున్నారు.

కాని గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేయలేదని ఒకవైపు ప్రజలు నిలదీస్తుంటే మళ్లీ ఈసారి కూడా అలవికాని హామీలతో ఎన్నికలకు సిద్ధమవుతున్న అధికార,ప్రతిపక్ష పార్టీలలో ఎవరిని నమ్ముతారో వేచి చూడాలి.

అశోకుడు నడిపిన బౌద్ధ ధర్మమే అశోక విజయదశమి

- డీబీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి చుంచు రాజేందర్

నవతెలంగాణ-హసన్‌పర్తి



ప్రజా సంక్షేమ పాలన దిశగా అశోకుడు నడిపిన బౌద్ధ ధర్మమే అశోక విజయమని డీబీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి చుంచు రాజేందర్ అన్నారు. ఆశోక విజయదశమి సందర్భంగా దేవన్నపేటలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి అశోక చక్రవర్తి యుద్ధనీతిని గుర్తు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సామ్రాట్ అశోక చక్రవర్తి యుద్ధనీతిని వదిలి ప్రజల కష్ట సుఖాలను అర్థం చేసుకొని కళింగ రాజ్యాన్ని వశపరుచుకునే దృష్టి నుండి బౌద్ధ ధర్మమే దేశానికి సరైన మార్గమని బుద్ధుని పాదాలవద్ద తన ఆయుధాలను వదిలి, ఇకనుండి యుద్ధము ప్రకటించినట్లు తెలిపారు. ప్రజల అలోచన విధానాలే తనకు అచరణీయమని, బౌద్ధమే మనకు త్రికరణ శుద్ధిగా భావించిన గొప్ప మానవతా వాది ఆశోకుడని గుర్తు చేశారు.

ప్రతి సం వత్సరం అశోక విజయదశమి రోజున ఈ దేశమూల వాసులను స్మరించుకుంటూ అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించడం జరుగుతుం దన్నారు. బాబాసాహెబ్ అంబేద్కర్ 1956 లో నాగపూర్ దీక్ష భూమిలో 6 లక్షల మంది అనునాయులతో దీక్ష తీసుకోని దేశానికి బౌద్ధమే శరణ్యమని పిలుపుని చ్చారన్నారు. ప్రతి సంవత్సరం రావణ సూరుడు, మహిషా సూరుడు, నరకాసూరుడి ప్రతిమలను కాల్చివేయడం మూలవాసుల గౌరవాన్ని, ఆత్మగౌరవాన్ని దెబ్బతీయడమేనన్నారు. దళిత బహుజనుల అస్థిత్వాన్ని కాపాడాలని, ఈదేశ అత్యున్నతమైన భారత రాజ్యాంగాన్ని రక్షించుకునే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో హసన్‌పర్తి పీఏసీఎస్ డైరెక్టర్ చుంచు విజేందర్, గ్రామ మాజీ సర్పంచ్ చుంచు రవి, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఎస్సీ సెల్ చైర్మన్ నందిపాక బాస్కర్, డీబీఎఫ్ జిల్లా కార్యదర్శులు చుంచు నరేష్, చుంచురాజు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కలకోటి సుధాకర్, పోలేపల్లి రవి, సందెల చిన్న, నాగరాజు, బీఆర్ఎస్ 65వ డివిజన్ ఎస్సీ సెల్ అధ్యక్షులు మేకల సూదన్, డీబీఎఫ్ నాయకులు చుంచు రాజు, చుంచు రావణ్, సందెల అనిల్, జ్ఞానేశ్వర్, అయిలయ్య తదితరులు పాల్గొన్నారు.

వైన్‌షాపు ముందు ఆకతాయిల ఆందోళన

- రెండువర్గాల మధ్య ఘర్షణ - పలువురికి గాయాలు

నవతెలంగాణ-హసన్‌పర్తి

హసన్‌పర్తి వైన్‌షాపు ముందు ఆకతాయిల ఆందోళనలు రోజురోజుకు మితిమీరి పోతున్నాయి. ప్రతి రోజు మద్యం కొనుగోలు చేసేందుకు వచ్చే వినియోగదారులు ఇష్టారాజ్యంగా వాహనాలను పార్కింగ్ చేస్తూ తరచూ గొడవలు పడుతున్నారు. అంతేకాకుండా సిట్టింగ్ రూం వద్ద గుంపులు గుంపులుగా చేరి ఒకరిపై మరొకరు గొడవలు పడుతూ చిల్లర చేష్టలు చేస్తూ గ్రూపు తగాదాలుగా మారుతున్నాయి. మంగళవారం హసన్‌పర్తి వైన్‌షాపు ముందు ఓ ఇద్దరు మద్యం సేవించి బీరు సీసాలు పగులగొడుతూ నానా రబస చేస్తూ వచ్చిపోయే వారికి ఇబ్బందులు కలిగిస్తూ రౌడీయిజం ప్రదర్శించడం స్థానికులను భయాందోళనకు గురిచేసింది. దసరా పండుగ వేళ వైన్‌షాపు ముందు సీసాలు పగులగొడుతూ ఇబ్బంది పెడుతున్న వారిని నివారించేందుకు ప్రయత్నించే క్రమంలో గ్రూపు తగాదాలకు దారితీసింది. మా వాడినే మందలిస్తావా అంటూ సీసాలు పగులగొట్టిన వ్యక్తికి సంబంధించిన వారు పదుల సంఖ్యలో వైన్‌షాపుకు చేరుకొని రచ్చ చేశారు. వైన్‌షాపుకు వచ్చిన సంబంధంలేని వ్యక్తిపై దాడి చేయడంతో రెండు గ్రూపుల మధ్య సుమారు రెండు గంటల వాగ్వాదం ముదిరి దాడులకు పాల్పడ్డారు. విషయం తెలిసిన పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని ఆందోళకారులను చెదరగొట్టి పోలీసు స్టేషన్‌కు తరలించి కౌన్సిలింగ్ ఇచ్చి వదలివేశారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగించేవిధంగా ప్రవర్తించేవారిపై క్రిమినల్ కేసులు నమోదు చేసేందుకు ఎంతటివారైనా వెనకాడేదిలేదని ఇన్‌స్పెక్టర్ తుమ్మ గోపి ఆందోళనకారులను హెచ్చరించారు.

అంబరాన్నంటిన విజయదశమి పర్వదిన సంబరాలు













నవతెలంగాణ-మట్టెవాడ

వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని 41 డివిజన్ రంగలీల మైదానంలో దసరా ఉత్సవాలు అంబరాన్ని అంటేలా జరిగాయి. తెలంగాణ రాష్ట్రంలోనే అత్యంత వైభవంగా నిర్వహించే రావణాసుర వధ కార్యక్రమం వీక్షకులను ఆకట్టుకుంది వందల సంవత్సరాలుగా కరీమాబాద్ దసరా ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ప్రతి ష్టాత్మకంగా నిర్వహిస్తున్న రావణాసుర వధ కార్యక్రమన్ని సోమవారం మరింత ఆకర్షణీయంగా వీక్షకులను కట్టిపడేసే విధంగా నిర్వాహకులు పకడ్బందీగా చర్యలు తీసుకున్నారు. క్రితం ఏడాది కంటే మరింత వినూత్నంగా కొత్త కొత్త రంగురంగుల తారాజువ్వలతో వీక్షకులకు కనువిందు చేశారు. కరీమాబాద్ సద్దుల బతుకమ్మ దసరా ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన దసరా ఉత్సవాలలో భాగంగా రావణాసుర వధ కార్యక్రమం కమిటీ అధ్యక్షులు నాగపురి సంజయ్ బాబు సభ అధ్యక్షతన జరగగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాజ్యసభ సభ్యులు బండ ప్రకాష్, తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ లు హాజరు అయ్యి కార్యక్రమాన్ని ప్రారంభించారు. రావణాసురవధ కార్యక్రమంలో ముందుగా భారతీయ సంస్కృతిక కార్యక్రమాలు వీక్షకులను ఆకట్టుకున్నాయి. భరతనాట్యం, కూచిపూడి, పేరని, వీక్షకులను కట్టిపడేశాయి.

కనువిందు చేసిన రంగురంగుల తారాజువ్వలు ...

రావణాసుర వధ కార్యక్రమాన్ని వీక్షించేందుకు వచ్చిన వీక్షకుల కనులకు కనువిందు చేసాయి. శివకాశి నుండి తెప్పించిన ప్రత్యేక రకమైన తారాజువ్వలు వినిలాకాశంలోకి జువ్వున చొచ్చుకొని వెళ్లుతూ రంగురంగుల నక్షత్రాల వలె సందర్శకులను కంటిమీద రెప్పవేయకుండా చూసేలాచేశాయి. గంటన్నర పాటు క్రమం తప్పకుండా ఆకాశంలో రకరకాల తారాజువ్వలు పేలుతూ చిన్నపిల్లల నుండి ముదుసలి వరకు కేరింతలు కొట్టేలా చేశాయి.

ఠీవిగా నిలిచిన రావణాసుర ప్రతిమ. ....

ఎంతో ప్రతిష్టాత్మకంగా తయారు చేయించిన రావణాసుర ప్రతిమ ప్రేక్షకులను ఆకట్టుకుంది. ఉరుసు గుట్ట పైన టీవీగా గదా ధరించి ఉన్న రావణా సుర ప్రతిమకు రాజ్యసభ సభ్యులు బండ ప్రకాష్, వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నన్నపనేని నరేందర్ రిమోట్ సహాయంతో స్విచ్ ఆన్ చేసి నిప్పు అంటించడంతో రంగురంగుల టపాసులు పేలుతూ రావణ బొమ్మ నుండి టపాసులు ఆకాశంలోకి దూసుకు వెళ్ళుతు వీక్షకుల కనులకు కనువిందు చేశాయి.

చెడుపై మంచి సాధించిన విజయానికి గుర్తు దసరా వేడుకలు

ఏనాటికైనా మంచి గెలుస్తుంది అనేదానికి చక్కటి నిదర్శనం రావణాసురుని చరిత్ర అని చెడుపై మంచి ఏనాటికైనా విజయం సాధిస్తుందని రాజ్యసభ సభ్యులు బండ ప్రకాష్, తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్లు అన్నారు. చరిత్రలో చెడు ఎప్పుడు గెలవలేదని మంచికే అంతిమ విజయం దక్కుతుందని అన్నారు. చెడు మార్గంలో పోయేవారు మొదట సంతోషంగా ఉన్న తరువాత ఇబ్బందులు పడి చరిత్రహీనులుగా నిలిచిపోయారని అది భావితరాలకు తెలియజేయడం కోసమే దసరా రోజు రావణాసురవధ కార్యక్రమాన్ని దేశవ్యాప్తంగా జరుపుకుంటున్నామని కరీమాబాద్ రంగలీల మైదానంలో జరిగే రావణాసుర వధ కార్యక్రమం రాష్ట్రంలో మొదటిస్థానంలో నిలిచిందన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు, కరీమాబాద్ సద్దుల బతుకమ్మ దసరా ఉత్సవ కమిటీ ప్రధాన కార్యదర్శి మేడిద మధుసూదన్, కోశాధికారి మండ వెంకన్న గౌడ్, కన్వీనర్ వద్నాల నరేందర్, ట్రస్ట్ చైర్మన్ వంగరి కోటేశ్వర్,వి.కేశవమూర్తి,రాంప్రసాద్,పొగాకుసందీప్, కమిటీసభ్యులు పాల్గొన్నారు.

హసన్‌పర్తి : చెడుపై మంచి విజయం సాధించిన రోజుగా విజయదశమిని (దసరా)ను జరుపుకుంటామని బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు పావుశెట్టి శ్రీధర్ అన్నారు. గ్రేటర్ 66వ డివిజన్ కేంద్రం ఆర్‌టీసీ కాలనీలో బజరంగ్ దళ్ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో దసరా వేడుకలను పురస్కరించుకొని నిర్వహించిన రావణ వధ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై వేడుకలను ప్రారంభించి మాట్లాడారు. ప్రతి మనిషిలో చెడు లక్షణాలు ఉంటాయని వాటిని అధిగమించినప్పుడే సమాజంలో మంచిగుర్తింపు ఉటుందన్నారు. ప్రతి ఒక్కరు ఇతరులకు మేలు చేయకపోయినా పరువాలేదుకాని చెడు మాత్రం చేయవద్దని కోరారు. ఈ కార్యక్రమంలో కార్యక్రమ నిర్వాహకులు గౌరిశెట్టి శ్రీనివాస్, గరిగె అనిల్, జానపట్ల లక్ష్మణ్, సాయిసుమిత్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ వీసం సురేందర్ రెడ్డి, స్థానిక ఎస్ఐ మహ్మద్ వలీ, గరిగె శ్రీనివాస్, గౌరిశెట్టి రాజు, మేకల రాజేందర్, శ్రావణ్, దాది నాగరాజు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

కాశిబుగ్గ : విజయానికి సంకేతంగా విజయదశమి పండుగ జరుపుకుంటున్నామని తూర్పు ఎమ్మెల్యే నన్నపనేని నరేందర్ అన్నారు.కాశిబుగ్గలో దసరా ఉత్సవ సమితి అధ్యక్షుడు దుపం సంపత్ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా ఏర్పాటు చేశారూ.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆయన విచ్చేసి మాట్లాడుతూ గత సంవత్సరం నుండి చిన్న వడ్డపల్లి చెరువు ప్రాంతంలో సద్దుల బతుకమ్మకు దసరా ఉత్సవాలకు 10ఎకరాల స్థలాన్ని ఏర్పాటు చేసినట్టు తెలిపారు అలాగే గత సంవత్సరం రూ.46 లక్షలతో అభివృద్ధి పనులు కూడా చేపట్టినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా శాసనమండలి వైస్ చైర్మన్ బండ ప్రకాష్, వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి, వరంగల్ ఎంపీ పసునూరి దయాకర్, ఉత్సవ సమితి కన్వీనర్, మాజీ కార్పొరేటర్ బయ్య స్వామి, బాంబుల కుమార్, 14, 18,19,26వ డివిజన్‌ల కార్పొరేటర్లు తూర్పాటి సులోచన సారయ్య, వాస్కుల బాబు, ఓని స్వర్ణ లత భాస్కర్, బాలిన సురేష్, గోరంటల మనోహర్, గుత్తికొండ నవీన్, ఓం ప్రకాష్ కొలారియా, సిలువేరు థామస్,గోరంటలరాజు వేముల నాగరాజు, దుబ్బ శ్రీనివాస్, సిలువేరు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఎల్కతుర్తి : ఘనంగా దసరా వేడుకలు ప్రజలు జరుపుకున్నారు. మండలంలోని 19 గ్రామాల్లో దసరా వేడుకలను ఘనంగా నిర్వహించి జమ్మి ఆకులు ఒకరి చేతిలో ఒకరు పెట్టి అలాయిబలై తీసుకున్నారు. అదేవిధంగా సాయంత్రం బస్తాలు కూడలి వద్ద, రావణ వాద కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. రావణ వధను అడ్డుకుంటామని ఎమ్మార్పీ నాయకులు హెచ్చరించడంతో ముందు జాగ్రత్త చర్యగా ఎస్సై రాజకుమార్ ప్రత్యేక బలగాలతో బందోబస్తు నిర్వహించారు.

వేలేరు : మండల కేంద్రం వేలేరులోని అమ్మ భవాని యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ముదిరాజ్ కాలనీలో విజయదశమి పురస్కరించుకొని రావణాసుర వధ నిర్వహించారు. అమ్మ భవాని యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో దుర్గామాత విగ్రహాన్ని ప్రతిష్టించి దుర్గామాతమాలను ధరించిన యూత్ సభ్యులు పూజలు నిర్వహిస్తున్నారు. విజయదశమి సందర్భంగా యూత్ సభ్యులు రావణాసుర ప్రతిమను ఏర్పాటు చేసి దహనం చేసారు. యూత్ అధ్యక్షులు ఇట్టబోయిన శ్రీకాంత్, వంగపల్లి సురేష్ తమ సొంత ఖర్చులతో రావణాసుర ప్రతిమను ఏర్పాటు చేసి దహనం చేసారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఇట్టబోయిన భూపతిరాజు, యూత్ సభ్యులు ఇట్టబోయిన అరవింద్, తిరుపతి, బన్నీ, గణేష్, శివస్వామి, జి నరేష్, ఆదిత్యతోపాటు ముదిరాజ్ కాలనీవాసులు పాల్గొన్నారు.

శాయంపేట : మండల పరిధిలోని 24 గ్రామాలలో దసరా ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నారు. స్థానిక పోలీస్ స్టేషన్లో సిఐ మల్లేష్, ఎస్సై దేవేందర్ ఆయుధపూజ నిర్వహించారు. శాయంపేట గ్రామంలో శ్రీ మత్స్యగిరి స్వామి ఉత్సవ దేవత మూర్తులను ప్రత్యేకంగా అలంకరించిన పల్లకిపై డప్పు చప్పుల మధ్య పురవీధుల గుండా ఊరేగించారు. మహిళలు మంగళహారతులతో స్వాగతం పలికారు. జమ్మి చెట్టు వద్దకు తీసుకెళ్లి ఆలయ అర్చకులు ఆరుట్ల కృష్ణమా చార్యులు జమ్మిపూజ నిర్వహించారు. జమ్మి ఆకులను, కంకణాలను పంచిపెట్టారు. దసరా ఉత్సవాలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా సీఐ మల్లేష్, ఎస్సై దేవేందర్ పోలీసులతో బందోబస్తు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ సామల బిక్షపతి, ఉపసర్పంచ్ ధైనంపల్లి సుమన్, జిన్నా ప్రతాప్‌సేనరెడ్డి, వినుకొండ శంకరాచారి, మారపల్లి రవీందర్, పరమేశ్వర్, రమేష్, వెంకటరమణ, సదాశివుడు, సత్యం, చంద్రమౌళి, నాగరాజు, గోపి పాల్గొన్నారు.

నెక్కొండ : మండలంలోని అన్ని గ్రామాల్లో బుధవారం నిర్వహించిన దసరా ఉత్సవాలు ప్రశాంతంగా సాగాయి. దసరా వేడుకలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకునేలా పోలీసులు బందోబస్తు నిర్వహించారు. నెక్కొండ సీఐ హతిరామ్, ఎస్సై షేక్ జానీపాషా ఆధ్వర్యంలో పోలీసులు దసరా వేడుకల వద్ద బందోబస్తు నిర్వహించారు. నెక్కొండ బొడ్రాయి వద్ద నిర్వహించిన దసరా వేడుకల్లో సర్పంచ్ యమున, ఉపసర్పంచ్ వీరభద్రయ్య, ఎంపీటీసీ కరిష్మా, పార్టీల పూజా కార్యక్రమాలు నిర్వహించి దసరా వేడుకలను ప్రారంభించారు. నెక్కొండ సంతలో షమీ పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. అలాగే మండలంలోని అలంకానిపేట, అప్పల్‌రావుపేట, తోపనపల్లి, రెడ్లవాడ, సాయిరెడ్డిపల్లె, వెంకటాపురం, పెద్దకోర్పోలు, మడిపల్లితోపాటు ఆయా గ్రామాల్లో దసరా వేడుకలు గ్రామ సర్పంచ్‌ల ఆధ్వర్యంలో ప్రశాంతంగా సాగాయి. అలాగే నెక్కొండలోని శ్రీ రామలింగేశ్వర ఆలయంలో వాహనాల పూజలు ఆలయ అర్చకులు బివియస్ శాస్త్రి, శ్రావణ్ శాస్త్రీలు చేపట్టారు. నెక్కొండ పోలీస్ స్టేషన్లో సిఐ హతి రామ్, ఎస్ఐ షేక్ జానీ పాషా, పోలీస్ సిబ్బంది ఆయుధ పూజా కార్యక్రమాన్ని చేపట్టారు.

ఆత్మకూర్ : విజయదశమి వేడుకలు మండల వ్యాప్తంగా సోమవారం ఘనంగా నిర్వహించుకున్నారు. మంగళవారం ఆత్మకూరు మండల కేంద్రంలో సర్పంచ్ పర్వతగిరి రాజు ఆధ్వర్యంలో వేలాది ప్రజల మధ్య దసరా ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. గ్రామాల్లో పంచాయతీల ఆధ్వర్యంలో జమ్మిచెట్టుకు సర్పంచ్ లు, ప్రజాప్రతినిధులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్థానిక సీఐ రవి రాజు ఆధ్వర్యంలో గ్రామాల్లో ఎస్సైలు ప్రసాద్, రాజేష్ రెడ్డి పోలీస్ సిబ్బంది తో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా బందోబస్తు ఏర్పాటు చేశారు. దేవాలయాలు భక్తులతో నిండిపోగా, ప్రజలు ఆలయాల వద్ద వాహన పూజలు నిర్వహించారు. పెద్దాపురంలో గాయత్రి,చెన్నై గ్రానైట్స్ సహకారంతో దసరా ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో రావణువధ ఘనంగా నిర్వహించారు .ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పరకాల ఏసీపీ కిషోర్‌కుమార్, సీఐ రవి రాజు హాజరై రావణ దహనానికి నిప్పంటించారు. కార్యక్రమాల్లో పెద్దలు, యువకులు, ప్రజలు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
3
జనగామ
బుధవారం అక్టోబర్ 25, 2023 www.navatelangana.com

ఎమ్మెల్యే అభ్యర్థి ఇందిరకు దసరా శుభాకాంక్షలు

నవతెలంగాణ-లింగాలఘనపురం



స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి సింగాపురం ఇందిరా ని సోమవారం మర్యాద పూర్వకంగా కలిసి విజయదశమి శుభాకాంక్షలు తెలియ జేశారు. ఈ.కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కొల్లూరి శివకుమార్. రాష్ట్ర యూత్ ప్రధాన కార్యదర్శి కిసరా దిలీప్ రెడ్డి. మండల అధికార ప్రతినిధి భీమరాజు. మండల సీనియర్ నాయకులు దామెర నాగరాజు. మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు. చీటాకోరు సంపత్ తదితరులు పాల్గొన్నారు.

విస్తృతంగా తనిఖీలు...

నవతెలంగాణ-బచ్చన్నపేట



ఎలక్షన్స్ సందర్భంగా మండలంలో విస్తత తనిఖీలు చేపట్టిన ఎస్సై కంకల సతీష్ కుమార్ మంగళవారం మండలంలో ఎలక్షన్ కోడ్ ఉన్న సందర్భంలో ఆయన తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు కొమ్మూరు ప్రతాప్ రెడ్డి వాహనాన్ని ఆయన తనిఖీలు చేశారు. ఆయన మాట్లాడుతూ ఎలక్షన్లు వివిధ పార్టీలకు చెందిన వ్యక్తులు డబ్బులు పంపిణీ చేస్తున్న సమాచారం మేరకు తనిఖీలు చేపడుతున్నామని అన్నారు. ఎలక్షన్ కోడ్ ఉన్న సందర్భంగా ఎవరైనా అధిక మొత్తంలో డబ్బులు తీసుకుని వెళుతున్నట్లయితే దానికి సంబంధించిన పత్రాలు అందుబాటులో ఉంచుకోవాలని ప్రజలకు సూచించారు. వీరి వెంట పోలీస్ సిబ్బంది ఉన్నారు.

ఎర్రబెల్లి గెలుపుకై దర్గాలో పూజలు



నవతెలంగాణ-పాలకుర్తి

రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖామంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు రాబోవు ఎన్నికల్లో అధిక మెజార్టీతో గెలువాలని కోరుతూ మంగళవారం అన్నారం షరీఫ్ దర్గాలో బిఆర్ఎస్వి రాష్ట్ర నాయకులు, కేయూ జేఏసీ వైస్ చైర్మన్ మేడారపు సుధాకర్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా సుధాకర్ మాట్లాడుతూ పాలకుర్తీ గడ్డ పై అద్భుతాలను ఆవిష్కరిస్తూ, పాలకుర్తీ ఆధ్యాత్మిక ప్రాంతంగా అభివద్ధి చేస్తూ, ఊరూరా రోడ్లు, సాగు,తాగు నీటి వసతితో పాటు, ప్రతి ఇంటికి సంక్షేమ ఫలాలు అందిస్తున్న బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని ప్రజలు ఎన్నుకోబోతున్నారని తెలిపారు, ఈ కార్యక్రమంలో పాలకుర్తీ యువజన, సోషల్ మీడియా,విద్యార్థీ నాయకులు జలగం నాగరాజు, జోగు కష్ణ, వంగాల అశోక్, తోకల శోభన్,నవీన్, మహేష్, ఈశ్వర్, రవి, అంజి, అరుణ్, సురేష్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



నవతెలంగాణ-లింగాలఘనపురం

మండల కేంద్రంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చదువుకున్న2006-07 పదవ తరగతి బ్యాచ్ విద్యార్థిని విద్యార్థులు మంగళవారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. విద్యార్థులు కలుసుకుని కష్టాలను సుఖాలను పలకరించుకునారు. చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ అప్యాయంగా ఒకరినొకరు ఆలింగనం చేసుకున్నారు. ఈ పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

దసరా ఉత్సవాలలో పాల్గొన్న జడ్పీటీసీ



నవతెలంగాణ-లింగాల ఘనపురం

మండలం లోని వనపర్తి గ్రామంలో గ్రామస్తుల ఆహ్వానం మేరకు దసరా ఉత్సవాలలో సోమవారం జెడ్పీటీసీ గుడి వంశీధర్ రెడ్డి ...గ్రామస్తులతో కలిసి అమ్మవారిని దర్శించుకున్నారు. నెల్లుట్ల గ్రామంలో జడ్పీటీసీ కార్యలయం లో మండల ప్రజా ప్రతినిధులు, పార్టీ ప్రతినిధులు దసరా పర్వదిన సందర్భంగా జడ్పీటీసీ వంశీధర్ రెడ్డి కి మర్యాద పూర్వకంగా కలిసి విజయదశమి శు భాకాంక్షలు తెలియజేశారు.

ఘనంగా దసరా ఉత్సవాలు



నవతెలంగాణ-లింగాలఘనపురం

విజయదశమి దసరా ఉత్సవాలలో పురస్కరించుకుని సోమవారం మండల కేంద్రం తోపాటు అన్ని గ్రామాల్లో దసరా పండగ వేడుకలు ఎంతో అంగరంగవైభవంగా నిర్వహించారు. ప్రజలు ఎంతో భక్తి శ్రద్ధలతో జమ్మీచెట్టు కు పూజలు చేసిన జమ్మీఆకు ను ఒకరినొకరు పంచుకొంటూ ఆలింగనం చేసుకున్నారు. గ్రామాల్లో సొరకాయ ను , గొర్రె పోటేలను నరికి బలించి మొక్కులు సమర్పించారు. మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన రావణసురిని దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ విజయమనోహర్, ఎంపిటిసి భిక్షపతి, మాజీ ప్రజాప్రతినిధులు గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

జనగామ పోలీస్ స్టేషన్‌లో ..
ఘనంగా ఆయుధ పూజ



నవతెలంగాణ-జనగామ

దసరా పండుగను పురస్కరించుకోని జనగామ పోలీస్ స్టేషన్‌లో ఘనంగా ఆయుధ పూజను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జనగామ సిఐ శ్రీనివాస్ తన పోలీసు బందంతో హాజరై పోలీస్ స్టేషన్లో ఆయుధపూజ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం పోలీస్ సిబ్బందికి దసరా శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ చెడుపై మంచి విజయం సాధించిన విజయానికి గుర్తుగా విజయ దశమి పండుగను నిర్వహించుకుంటున్నామని, సమాజంలో చెడు పారద్రోలేందుకు పోలీసుల వ్యవస్థ నిరంతరం కషి చేస్తుందని. ప్రతి ఒక్కరు తాము తలపెట్టిన పనులను విజయవంతంగా పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై సజన్, తిరుపతి, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

అయోమయంగా రైతు రుణమాఫీ.. ఆశలు రేకెత్తిస్తున్న రైతుబంధు

● ఎన్నికల కోడ్ తో ఆందోళనలో రైతులు

నవతెలంగాణ-పాలకుర్తి రూరల్

టీఆర్ఎస్ పార్టీ 2014 ఎన్నికల ముందు ప్రకటించిన మేనిఫెస్టోలో తొమ్మిదో పేజీలో రైతు రుణమాఫీ గురించి స్పష్టంగా ప్రకటించింది.2018 ఎన్నికల్లో కూడా ప్రకటించిన హామీల్లో పేజీ నెంబర్ 6 లో రుణమాఫీ గురించి కంటిన్యూ చేసింది. 2023 నవంబర్ లో జరగనున్న అసెంబ్లీ సాధారణ ఎన్నికల ప్రచారంలో రుణమాఫీ గురించి ఎక్కడ స్పష్టత ఇవ్వకపోవడం విడ్డూరం అని రైతులు వాపోతున్నారు. మొదటిసారి రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన తెలంగాణ ప్రభుత్వంనాలుగు సంవత్సరాల పాటు నాలుగు విడతలుగా రైతుల లక్ష రూపాయల రుణమాఫీ నిఅమలు చేసి చేసింది.రెండవసారి అధికారంలోకి వచ్చిన తరువాత ఇచ్చిన రుణమాఫీని నాలుగేళ్ల పాటు ఊసెత్తకుండా ఉంది. గత సంవత్సరం 36వేల రూపాయల లోపు రుణ ఉన్న రైతులకు రెండు విడుదలుగా మాఫీ చేసింది. కాగా ఆగస్టు నెలలో మిగిలిన వారందరికీ లక్ష రూపాయల లోపు ఉన్న రుణాలన్నీ మాఫీ చేస్తామని ప్రకటించి అమలుకు పూనుకుంది. దాదాపు 60 శాతం మంది రైతులకు రుణమాఫీ అమలు జరిగినను, మిగిలిన రైతులు ఆందోళనలో ఉన్నారు. ఈ నెల 9న ఎన్నికల కోడ్ అమలులోకి రావడంతో రైతుల రుణమాఫీ ప్రక్రియను ప్రభుత్వం నిలిపివేసింది. ప్రభుత్వము రుణమాఫీ చేస్తుందన్న ఆశతో గత నాలుగు సంవత్సరాలుగా లక్ష రూపాయలు ఉన్న రైతుకు రెండు లక్షల పైచిలుకు పెరిగిందని ఆందోళన



చెందుతున్నారు.ప్రభుత్వానికి పరిపాలన కాలం దగ్గర పడుతున్నదని తెలిసినప్పటికీ కూడా ముందస్తుగా మాఫీ చర్యలు చేపట్టక పోగా ఎన్నికల సమీపంలో రుణమాఫీ ప్రక్రియ మొదలుపెట్టడంతో రైతులను ఇబ్బంది పెట్టడమే అయిందని వారు ఆందోళన చెందుతున్నారు.

● ఆశలు రేకెత్తిస్తున్న రైతుబంధు..

2018 ఎన్నికలకు ముందు తెలంగాణ ప్రభుత్వం రైతుబంధు పథకాన్ని ప్రవేశపెట్టి ఎన్నికలకు ముందు రెండుసార్లు రైతుల పెట్టుబడి సాయంగా ఎకరానికి 4,000 రూపాయలచొప్పునమంజూరు చేసింది. ఎన్నికల మేనిఫెస్టోలో భాగంగా ఎకరానికి 5,000 రూపాయల రైతు పంట పెట్టుబడి సహాయాన్ని అమలుపరిచింది. కానీ వందల ఎకరాల భూమి ఉన్న రైతులకు కూడా అదే స్థాయిలో అమలు చేయడం వల్ల కోట్ల రూపాయల ప్రజాధనం ప్రభుత్వం దుర్వినిగా చేసిందని ఆరోపణ ఉంది. కొండలు ,గుట్టలు, ఖాళీ ప్రదేశాలు, లేఅవుట్ ప్లాట్లు ఉన్న వాటి అన్నిటికి కూడా రైతుబంధు ఇవ్వడం వల్ల కోట్ల రూపాయల దుర్వినియోగం జరిగిందని ప్రజల్లో వ్యతిరేకత ఉంది. కనీసం 10 ఎకరాల లోపు భూమి ఉన్న రైతులకు మాత్రమే అమలు చేసినట్లయితే వాస్తవంగా న్యాయం జరుగుతుందని రైతు సంఘాలు కోరుకుంటున్నాయి. ఇటీవల వివిధ ప్రసార మాధ్యమాల ద్వారా నవంబర్ లో జరగనున్న ఎన్నికలకు ముందే రైతుబంధు అమలు చేస్తారన్న ఆలోచనతో రైతులు ఆనందంతో ఉన్నారు.

● రైతు సంఘర్షణ యాత్రలో...

గత ఏడాది మే 6న వరంగల్‌లో జరిగిన కాంగ్రెస్ సంఘర్షణ యాత్రలో రాహుల్ గాంధీ ఆధ్వర్యంలో భూమి ఉన్న రైతులకు ఎకరాకి 15 వేల రూపాయల చొప్పున పంట పెట్టుబడి ఇస్తామని ప్రకటించింది. రైతు రుణమాఫీ ఒకేసారి రెండు లక్షల రూపాయలను మాఫీ చేస్తామని హామీ ఇచ్చింది. ఇదే సమయంలో రైతు సంక్షేమం కోసం కృషి చేస్తామని సభలో కాంగ్రెస్ పార్టీ తమ నిర్ణయాన్ని ప్రకటించింది.

ఆరు గ్యారెంటీల హామీతో గడపగడపకు కొమ్మూరి ప్రచారం

నవతెలంగాణ-బచ్చన్నపేట

నా ఓటు ఈసారి నా తల్లికి అన్నట్లుగా ప్రతి ఓటరు తన స్వతంత్రంగా చెప్పన్న మాటలు... ఎలక్షన్లు కామన్ అందులో ప్రతి పార్టీ ఇచ్చే హామీలు సర్వసాధారణం కాని ఈసారి మాత్రం తెలంగాణలో ప్రతి ఓటర్లు పెన్షన్ అందుకుంటున్న వారితోపాటు మునుముందు అందుకు ప్రతి ఒక్క లబ్ధిదారుడు ఆలోచించే ఓటరు ఈసారి కాంగ్రెస్ కి ఓటేద్దాం అనే ఆలోచనలో ఉన్నారని జనగామ డిసిసి అధ్యక్షులు కొమ్మూరు ప్రతాప్ రెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని ఇటికాలపల్లి నక్క వాని గూడెం గ్రామాల్లో కాంగ్రెస్ ఇచ్చే ఆరు గ్యారంటీ హామీలతో గడపగడపకు ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన తెలంగాణ ప్రజానీకానికి పది సంవత్సరాలు ఒక కుటుంబం తన మాటల గారడీతో తెలంగాణను దోచుకున్న విషయాన్ని ఆయన గుర్తు చేశారు. అలాగే రాబోయే రోజుల్లో కుటుంబం పాలనకు చరమగీతం పాడాల్సిన అవసరం ఉందని గుర్తు చేశారు. వీరి వెంట



మండల పార్టీ అధ్యక్షులు వంచ వెంకటరెడ్డి, టౌన్ అధ్యక్షులు కోడూరు మహాత్మ చారి, ఎంపీటీసీలు నల్లగోని పుష్ప బాలకష్ణ, అల్వాల రాధా ఎల్లయ్య, మండలంలోని ఆయా గ్రామ శాఖ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

పాలకుర్తికి చేసిన అభివృద్ధే ఎర్రబెల్లి ని గెలిపిస్తుంది



● బీఆర్ఎస్ సోషల్ మీడియా నియోజకవర్గ

కోఆర్డినేటర్ గోపి

నవతెలంగాణ-పాలకుర్తి

పాలకుర్తి నియోజకవర్గం లో చేసిన అభివద్దే మంత్రి ఎర్రబెల్లిని గెలిపిస్తుందని బీఆర్ఎస్ సోషల్ మీడియా నియోజకవర్గ కోఆర్డినేటర్ జోగు గోపి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో గల బిఆర్ఎస్ కార్యాలయంలో గోపి మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన అనంతరం రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు పాలకుర్తి నియోజకవర్గం అభివద్ధిలో తీర్చిదిద్దాడని తెలిపారు. 60 ఏళ్లుగా కాంగ్రెస్ ప్రభుత్వం నియోజకవర్గ అభివద్ధిని విస్మరించిందని తెలిపారు. పులిని చూసి నక్క వాతలు పెట్టుకున్న చందంగా కాంగ్రెస్ పరిస్థితి దాపురించిందని అన్నారు. రాబోవు ఎన్నికల్లో ప్రతిపక్షాలకు డిపాజిట్ గల్లంతు అవుతుందని తెలిపారు. టూరిజం ప్యాకేజీ లో పాలకుర్తి నియోజకవర్గాన్ని పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దడంలో మంత్రి ఎర్రబెల్లికే సాధ్యమని తెలిపారు. నియోజకవర్గ అభివద్ధిని చూసి ప్రజలు ఎర్రబెల్లి వెంటనే ఉన్నారని అన్నారు. మంత్రి ఎర్రబెల్లి పై సోషల్ మీడియాలో వస్తున్న అసత్య ప్రచారాలను తిప్పికొట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సోషల్ మీడియా మండల కో-ఆర్డినేటర్ గర్వందుల మల్లేష్, బిఆర్ఎస్వి మండల అధ్యక్షులు పోశాల పవన్ గౌడ్ ,మండల యువజన నాయకులు పసుల వెంకటేష్,మండల సోషల్ మీడియా ప్రధాన కార్యదర్శి పశులాది ప్రశాంత్ రాజు మండల యువజన నాయకులు జంపాల రాజు తో పాటు సోషల్ మీడియా నాయకులు పాల్గొన్నారు.

ఎంపీ, ఎమ్మెల్యే తో
సమావేశమైన గూడూరు నాయకులు



నవతెలంగాణ-గూడూరు

ఎంపీ కవిత ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ తో గూడూరు మండల కేంద్రానికి చెందిన ముఖ్య బి ఆర్ఎస్ నాయకులు మంగళవారం మహబూబాద్ జిల్లా కేంద్రంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సమావేశమయ్యారు ఈనెల 27న మహబూబాబాద్ జిల్లా కేంద్రానికి ముఖ్యమంత్రి కేసీఆర్ ఆశీర్వాద సభ కు విచ్చేస్తున్న సందర్భంగా విజయవంతం చేయాలని అంశంపై చర్చించేందుకు సమావేశం ఈ సమావేశంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు బీరవెల్లి భరత్ కుమార్ రెడ్డి, మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు వేం వెంకటకష్ణారెడ్డి, వైస్ ఎంపీపీ ఆరే వీరన్న, జిల్లా నాయకులు బీరవెల్లి వేణుగోపాల్ రెడ్డి, గుండెంగా ఎంపీటీసీ బోడ కిషన్, మాజీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ జలగం సంపత్ రావు, రైతు కమిటీ గ్రామ కన్వీనర్ నరసింహ నాయక్‌లున్నారు.

ఘనంగా శ్రీ దుర్గమాతా నిమజ్జనం

నవతెలంగాణ-లింగాలఘనపురం



మండల కేంద్రంలో గ్రామ పంచాయతీ సమీపంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు భాగంగా ఏర్పాట్లు చేసిన శ్రీ దుర్గాదేవి ఉత్సవ విగ్రహం ప్రత్యేక పూజలు మంగళవారం నిర్వహించారు. అమ్మవారి విగ్రహాన్ని ట్రాక్టర్ పై ఊరేగింపు గా నిమజ్జనానికి తరలించుతూ ఉంటే భక్తులు పోటెత్తారు. శ్రీ దుర్గమాతకు ప్రజలు మొక్కులు సమర్పించారు. ఈకార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు ప్రజాప్రతినిధులు విజయమనోహర్, భిక్షపతి, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.



ఘనంగా దసరా వేడుకలు.. రావణాసురవధ

నవతెలంగాణ-గూడూరు

గూడూరు మండల కేంద్రంలో హిందూ ఉత్సవ కమిటీ, మరియు గూడూరు గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో ఘనంగా దసరా ఉత్సవాలను నిర్వహించారు సంప్రదాయాల ప్రకారం బొడ్రాయి వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి జమ్మి చెట్టు వద్ద ప్రత్యేక నిర్వహించారు అలాగే బొల్లపల్లి గ్రామంలో జరిగిన బొడ్రాయి ప్రత్యేక పూజల్లో ఎంపీపీ బానోత్ సుజాత మోతిలాల్ నాయక్, సర్పంచ్ లావుడియా సునీత సురేష్ పూజల్లో పాల్గొన్నారు మట్టివాడ గ్రామంలో బొడ్రాయి వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు ఘనంగా వేడుకలు నిర్వహించారు గూడూరు మండల కేంద్రంలో దసరా సందర్భంగా ప్రతి ఏడాది నిర్వహించే రావణాసురవధ కార్యక్రమం రంగనీల మైదానంలో ఘనంగా నిర్వహించారు తిలకించినందుకు ప్రజల్లో వివిధ గ్రామాల నుండి భారీ సంఖ్యలో మండల కేంద్రానికి చేరుకొని తిలకించారు సందర్భంగా నిర్వహించిన సంస్కృతి కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి, ఈ కార్యక్రమంలో వివిధ పార్టీలకు చెందిన నాయకులు హిందు ఉత్సవ కమిటీ సభ్యులు పార్టీలకతీతంగా పాల్గొన్నారు, ఆయా గ్రామాలలో గ్రామ సర్పంచులు గ్రామ పెద్దలు పాల్గొన్నారు

గుర్తుతెలియని వ్యక్తులచే చర్చి గుడిసె దగ్ధం

నవతెలంగాణ-గూడూరు

మండలంలోని బొల్లపల్లి గ్రామంలో గుర్తుతెలియని వ్యక్తులు చర్చి కోసం నిర్మించిన గుడిసెను దగ్ధం చేశారు అర్ధరాత్రి ఈ ఘటనకు పాల్గొనటానికి స్థానికులు పేర్కొన్నారు సమాచారం తెలుసుకున్న సీఎస్ఐ పాస్టర్ డికెన్ వై, దీపక్ గూడూరు స్టేషన్లో ఫిర్యాదు చేశారు సంఘటన స్థలాన్ని పోలీసులు, విద్యుత్ శాఖ సిబ్బంది పరిశీలించారు





పెంబర్తి చెక్ పోస్ట్‌ను
ఆకస్మికంగా తనిఖీ చేసిన వరంగల్ సిపి

నవతెలంగాణ-జనగామ

వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా సోమవారం అర్ధ రాత్రి జనగాం జిల్లా పెంబర్తి గ్రామ శివారులో ఏర్పాటు చేసిన చెక్ పోస్ట్ ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. తెలంగాణ శాసన సభ ఎన్నికలు సమీపిస్తున్న సందర్భంగా వరంగల్ కమిషనరేట్ పోలీసులు తీరును క్షేత్రస్థాయిలో పరిశీలించేందుకు వరంగల్ పోలీస్ కమిషనర్ పెంబర్తి పోలీస్ చెక్ పోస్ట్ ను చెక్ చేశారు. ఈ తనిఖీల్లో కేంద్ర బలగాలు, స్థానిక పోలీస్ సిబ్బంది, వాహనాల తనిఖీలు తీరును పోలీస్ కమిషనర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా చెక్ పోస్ట్ సిబ్బంది నిర్వర్తించాల్సిన విధులపై పోలీస్ కమిషనర్ చెక్ పోస్ట్ సిబ్బందికి పలు సూచనలు చేశారు. అనంతరం పోలీస్ కమిషనర్ జనగాం రైల్వే స్టేషన్ లో పోలీసులు నిర్వహిస్తున్న తనిఖీలను పర్యవేక్షంచ్చారు.

ప్రశాంతమైన వాతావరణంలో
ఓటు హక్కు వినియోగించుకోవాలి: ఏసీపీ



నవతెలంగాణ-కొడకండ్ల

2023 సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలు ఎలాంటి భయాందోళనలకు గురికావాల్సిన అవసరం లేదని ప్రశాంతమైన వాతావరణంలో తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని వర్ధన్నపేట ఎసిపి రఘు చందర్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో పాలకుర్తి సీఐ విశ్వేశ్వర్ స్థానిక ఎస్సై శ్రావణ్ కుమార్ ఆధ్వర్యంలో 75 మంది బిఎస్ఎఫ్ జవాన్లతో మండల కేంద్రంలోని పురవీధుల గుండా పోలీస్ కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు తమ ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకోవాలని గ్రామాలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ప్రజలు పోలీసులకు సహకరించాలని చౌరస్తాల వద్ద అధిక సంఖ్యలో జనసమూహికంలో ఉండరాదని సూచించారు. మండల కేంద్రంతో పాటు మండలంలోని వివిధ గ్రామాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటన చోటు చేసుకోకుండా ఉండేందుకు అన్ని రాజకీయ పార్టీలు సహాయ సహకారాలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో దేవరుప్పుల పాలకుర్తి ఎస్సైలు పాల్గొన్నారు.

రూ..రెండున్నర కోట్ల నగదు
అరకిలో బంగారం సీజ్

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

ఎన్నికల నియావళి అమలులోకి వచ్చినప్పటి నుండి ఇప్పటి వరకు రూ.2, 31,07970 డబ్బుతో పాటు 5451.31 గ్రామాల బంగారం, 770 గ్రామల వెండి ఆభరణాలను సీజ్ చేసినట్లు జనగామ జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి సిహెచ్ శివలింగయ్య, సహాయ ఎన్నికల అధికారి, అదనపు కలెక్టర్ సుహాసిని మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. 12,475.35 లీటర్ల లిక్కర్‌ను పట్టుకున్నట్లు, 685 బెల్టు దుకాణాలను మూసివేసి 127 కేసులు నమోదు చేసినట్లు పేర్కొన్నారు. 47 మందిని అరెస్ట్ చేశామని తెలిపారు.

పోలీసు స్టేషన్ లో ఆయుధపూజ



నవతెలంగాణ-లింగాలఘనపురం

విజయదశమి దసరా ఉత్సవాలలో భాగంగా మండలం లోని స్థానిక పోలీస్ కార్యాలయం లో సోమవారం ఎస్ ఐ ప్రవీణ్ ఆధ్వర్యంలో పురోహితుడు అవ్వారు ఉమా నాద్ శర్మ ఆయుధ పూజ, వాహనాల పూజ ,శమీ వక్షానికి ప్రత్యేక పూజలు ఘనంగా నిర్వహించి టపాసులు కాల్చి అనంతరం తోటి సిబ్బందికి మిఠాయిలు పంపిణీ చేసి దసరా శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు.ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది వీరన్న, నరసయ్య, బాబు, భాస్కర్, నరేష్, ఉపేందర్ లు పాల్గొన్నారు.

సినిమా థియేటర్‌ను ప్రారంభించిన మంత్రి ఎర్రబెల్లి

నవతెలంగాణ-తొర్రూరు



గత కొంతకాలంగా మూతపడిన అశ్విని సినిమా థియేటర్‌ను మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు మంగళవారం ప్రారంభించారు. తొర్రూరు పట్టణంలో పునరుద్ధరించిన అశ్విని సినిమా థియేటర్‌లో మంత్రి జయం మనదే సినిమాను కొద్దిసేపు వీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, సినిమాను థియేటర్ లలో చూస్తే వచ్చే ఆనందమే వేరు అన్నారు. జనం సినిమాలను థియేటర్ లలోనే చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ సురేందర్ రెడ్డి, రామకష్ణ థియేటర్ యజమాని ఏ మోహన్ రెడ్డి, లిటిల్ ఫ్లవర్ విద్యాసంస్థ అధినేత ఏ దేవేందర్ రెడ్డి, మేనేజర్ పాషా, జలీల్, వెంకన్న, మండల పార్టీ అధ్యక్షుడు పసుమర్తి సీతారాములు తదితరులు పాల్గొన్నారు.

స్నేహితుని కుటుంబానికి చేయూత

నవతెలంగాణ-పెద్దవంగర



అనారోగ్యంతో మృతి చెందిన తమ చిన్ననాటి స్నేహితుని కుటుంబానికి బాల్య మిత్రులు అండగా నిలిచారు. మండలంలోని అవుతాపురం గ్రామానికి చెందిన బెల్లంకొండ అనిల్ (38) ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న తన పదోతరగతి (2000-01) బ్యాచ్ విద్యార్థులు మంగళవారం స్నేహితుడి కుటుంబాన్ని పరామర్శించి, రూ.15,500లు ఆర్థిక సాయాన్ని మృతుడి భార్య శ్రీలతకు అందజేసి మానవత్వాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్నేహితుని కుటుంబానికి అన్ని విధాలాఅండగా ఉంటామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో వేముల సంతోష్, అనేష్, మల్లేష్, సోమన్న, అశోక్, విజయ్, రాజు, సుధాకర్, భీష్మ చారి, షాబీర్, భోజ్య, అంజయ్య మస్తాన్‌లు పాల్గొన్నారు.

కొనసాగుతున్న రెడ్యానాయక్ బుజ్జగింపులు

నవతెలంగాణ-మరిపెడ

డోర్నకల్ నియోజకవర్గంలోని వివిధ మండలాలలో బిఆర్ఎస్ నేతలను మర్యాదపూర్వకం పేరుతో ఎమ్మెల్యే రెడ్యానాయక్ బుజ్జగింపులు కొనసాగుతున్నాయి. మంగళవారం మరిపెడ మండలంలోని పురుషోత్త మాయగూడెంలో బిఆర్‌యస్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి నూకల నరేష్ రెడ్డిని, గ్రామ సర్పంచ్ నూకల అభినవరెడ్డి, మరిపెడ (బంగ్లా) కేంద్రంలోని రాంపురం గ్రామవాసి మాజీ సర్పంచ్ రాంపల్లి అబ్బయ్యను, స్థానిక విద్యా సంస్థల అధినేత జి.ఎస్.రెడ్డి వెంకట్ రెడ్డి,ల తో పాటు ఇతర మండలాల్లో నాయకులను, కార్యకర్తలు బుజ్జగింపులు కొనసాగుతున్నాయి. ఏ పుట్టలో ఏపాము ఉందో తెలియదు కానీ ఎన్నికలవేళ ఎమ్మెల్యే రెడ్యానాయక్ పడరానిపాట్లు పడుతున్న పరిస్థితినెలకొందనీ పలువురు చర్చించుకుంటున్నారు. భయమా..? లేక భక్తి నా...? తెలియదు గానీ తిరిగిన ఇంటికి 10సార్లు తిరిగి వారిని మంచుక చేసుకునే పనిలో రెడ్యానాయక్ తన బృందంతో పండుగపబ్బంలేకుండా తిరగడం రాజకీయవర్గాలను ఆశ్చర్యానికి గురిచేస్తుంది. 40ఏళ్ల పాటు రాజకీయరంగంలో రారాజుగా వెలుగుతున్న రెడ్యానాయక్ ప్రత్యర్థి పార్టీలను ఎదుర్కోవడానికి అన్నివైపుల నుండి అస్త్రా తస్త్రాలను ప్రయోగిస్తున్నట్లు సమాచారం. అయితే గతంలోనే కొంతమంది ముఖ్య నేతలను కలిసినప్పటికీ మళ్లీ ఏమైందో తెలియదు కానీ రెండోసారి మర్యాదపూర్వకంగా కలవడం రాజకీయాలలో చర్చ నియమంగా మారిందన్నారు. మా గెలుపును ఎవరు ఆపలేరు అంటూనే కేవలం మెజార్టీ కోసమే ప్రయత్నం కొనసాగిస్తున్నామని చెప్పు నేతలు కాలుకు బట్టకట్టకుండా తిరగడంలో ఆంతర్యం ఏమిటో అర్థం కాని పరిస్థితి ఉందని పలువురు రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు.

తాళం వేసిన ఇంట్లో చోరీ

నవతెలంగాణ-దంతాలపల్లి

తాళం వేసిన ఇంట్లో గుర్తుతెలియని వ్యక్తులు ఇంట్లో చోరికి పాల్పడ్డారు. వివరాలు ఇలా ఉన్నాయి మండలంలోని కుమ్మరకుంట్ల గ్రా మానికి చెందిన పత్తి చుక్కమ్మ తమా కుమారుడి వద్దకు మహబూబాబాద్ కి వెళ్ళింది తిరిగి తమ గ్రామానికి చేరుకొని ఇంట్లోకి వెళ్ళబోగా ఇంటి తలుపులు తెరిచిఉన్నాయి. ఇంట్లో చోరీ జరిగిందని గుర్తించి పోలీసులకు ఫిర్యాదు చేశారు ఎస్సై రమేష్‌బాబు ఘటన స్థలాని మంగళవారం పరిశీలించారు. ఇంట్లో ఉన్న ఇత్తడి బిందెలు, ఇత్తడి బకెట్లు, 12వేలు నగదు పోయినట్లు ఫిర్యాదు దారు పత్తి సుక్కమ్మ తెలిపారు.

నల్లబెల్లం, పట్టిక పట్టివేత

నవతెలంగాణ-నెల్లికుదురు

అక్రమ రవాణా చేస్తే ఎంతటి వారినైనా సహించేది లేదనిఎస్సై కనుకుల క్రాంతి కిరణ్ అన్నాడు మంగళవారం ఆయన మాట్లాడుతూ మండలంలో వాహనాల తనిఖీ నిర్వహిస్తున్న క్రమంలో కాచికల్ క్రాస్ రోడ్‌వద్ద ఆక్రమంగా నల్లబెల్లం తరలిస్తున్నవాహనం దొరికిందని అందులో 31 క్వింటాళ్లబెల్లం, నాలుగుబస్తాలు పట్టిక దొంగతనంగా తరలిస్తున్న క్రమంలో వాహనాలను తనిఖీ చేస్తున్న క్రమంలో గుంటూరు జిల్లాకు చెందిన కొండ అవినాష్ దొరికారని అన్నారు. వీటి విలువ సుమారు మూడు లక్షలపై చిలుకే ఉంటుందని అన్నారు అక్రమ రవాణా చేసిన నిబంధనలకు విరుద్ధంగా నడిచిన వారిపై చట్టమైన చర్యలు తీసుకుంటామని అన్నారు. నిబంధనలు అతిక్రమిస్తే ఎంతటి వారినైనా సహించేది లేదన్నారు. ఈ కార్యక్రమంలో నెల్లికుదురు పోలీసు సిబ్బంది ఉన్నారు.

ఘనంగా దసరా వేడుకలు

నవతెలంగాణ-పెద్దవంగర

మండల వ్యాప్తంగా సోమవారం దసరా వేడుకలు ఘనంగా జరిగాయి. గ్రామాల్లోని ఆలయాల్లో ప్రజలు ప్రత్యేక పూజలు నిర్వహించా రు. సాయంత్రం పాలపిట్ట దర్శనం కోసం గ్రామ శివారులకు వెళ్లారు. భక్తులందరూ ఆలయాలకు వెళ్లి జమ్మిపూజ నిర్వహించి బంధువులకు, స్నేహితులకు అందజేసి శుభాకాంక్షలు తెలుపుకున్నారు. స్థానిక పోలీస్ స్టేషన్ లో ఎస్సై రాజు ఆధ్వర్యంలో ఆయుధ పూజ నిర్వహించారు. గ్రామాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎస్సై బందోబస్తు ఏర్పాటు చేశారు. వడ్డెకొత్తపల్లి గ్రామంలో రాష్ట్ర ఆరోగ్యశ్రీ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ నెమరుగొమ్ముల సుధాకర్ రావు దసరా వేడుకల్లో పాల్గొని, రాష్ట్ర ప్రజలకు దసరా శుభాకాంక్షలు తెలిపారు. ఆయా గ్రామాల్లో సర్పంచులు, ఎంపిటీసీ సభ్యులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

ప్రచారాన్ని విజయవంతం చేయండి

నవతెలంగాణ-బయ్యారం

ఇల్లందు నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి, ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ నాయక్ ఎన్నికల ప్రచారంలో భాగంగా నేడు మండలంలో తలపెట్టిన ప్రచార కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు, వైస్ ఎంపీపీ తాత గణేష్ కోరారు. మంగళవారం మండల బిఆర్ఎస్ పార్టీ ఎన్నికల కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ..ఈ నెల 25 (బుధవారం) ఇల్లందు నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి, ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ నాయక్ ఎన్నికల ప్రచార కార్యక్రమంలో కాచనపల్లి, గ్రామపంచాయతీ పరిధిలోగల, కిష్టాపురం, మొట్లగుడెం, కాచనపల్లి, కిందిగుంపు, పైగుంపు, మూలపుచారం, రామన్నపేట నాములపాడు గ్రామ పంచాయతీలో గల నామలపాడు, రాయికుంట, ధర్మపురం, కొత్తపేట గ్రామపంచాయతీలో గల, కొమరం భీమ్ కాలనీ, అంబేద్కర్ నగర్, గౌడ బజార్, సింగారం ఎస్సీ కాలనీ, బెస్త బజార్, బీసీ కాలనీ, రామాలయం సెంటర్, గంధంపల్లి సెంటర్, సింగారం గ్రామపంచాయతీ, సంతులాల్ పోడు, ఎస్సీ కాలనీ, కోటగడ్డ సెంటర్, గ్రామపంచాయతీ లలో పర్యటించి ఓటర్లను కలువనున్నారని ఆయన తెలిపారు. నవంబర్ 1 వ తారీఖున ఇల్లందులో జరిగే రాష్ట్ర ముఖ్యమంత్రి బిఆర్ఎస్ పార్టీ జాతీయ అధ్యక్షులు కల్వకుంట్ల చంద్రశేఖర రావు బహిరంగ సభకు బయ్యారం మండలం నుండి పదివేల మంది కార్యకర్తలను తీసుకెళ్ళుటకు మండలంలోని అన్ని గ్రామాల వారీగా జన సమీకరణ అభిప్రాయాలను చర్చించడం జరిగిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ వైస్ చైర్మన్ గంగుల సత్యనారాయణ, ఆత్మ కమిటీ జిల్లా మెంబర్ ఏనుగుల ఐలయ్య, మండల అధికార ప్రతినిధి సంకు సత్తిరెడ్డి, మండల యూత్ అధ్యక్షులు బానోతు లక్ష్మణ్ నాయక్, మండలం ప్రచార కార్యదర్శి రేపాకుల వెంకన్న, నాయకులు తమ్మిశెట్టి వెంకటపతి, తోట్టి కష్ణ, ఇస్లావత్ వీరన్న, చెరుకుపల్లి రవి, బాబురావు, రాజేష్, నరేందర్, సురేష్, సైదులు, యాకయ్య, సతీష్, శ్రీకాంత్, సాయి, రవి, గణేష్ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా దుర్గామాత నిమజ్జనం

నవతెలంగాణ-నెల్లికుదురు

మండల కేంద్రంలో రంగనాయక ఆలయ ఆవరణలో జెడ్ కేటగిరి యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన దుర్గామాత విగ్రహాన్ని నవరాత్రి ఉత్సవాల పూజలు నిర్వహించి ఘనంగా ఊరేగించుకుంటూ నిమజ్జనం ఏర్పాట్లను చేసినట్లు జెడ్ కేటగిరి యూత్ సభ్యులు మంగళవారం తెలిపారు ఈ సందర్భంగా దుర్గామాత విగ్రహానికి నవరాత్రులు ఉత్సాహాల్లో భాగంగా ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి కార్యక్రమాన్నిఘనంగా నిర్వహించారు చివరి రోజు ఆలయానికి వచ్చిన భక్తులకు 500 రూపాయలు తీసుకున్న వారి పేర్లను చిట్టి రాసి లక్కీ డ్రాలో వేయగా ఈరోజు డ్రా లో గెలుపొందిన వ్యక్తికి ఒక స్కూటీ వెంటనే అందించినట్లు యూత్ సభ్యులు తెలిపారు అనంతరం వీధుల గుండా కోలాటాలతో డీజే పాటలతో ఇంటింటి ముందు భక్తులు మొక్కలు మొక్కి, నూతన కోరికలు కోరుకునే కార్యక్రమం నిర్వహించిన తర్వాత ఆఖరి వాగులో నిమజ్జనార్పాట్లను చేసిన తెలిపారు ఈ కార్యక్రమంలో యూత్ సభ్యులు మహిళలు ప్రజలు వేద పండితుడు పాల్గొన్నారు.

మన సంస్కృతి, సాంప్రదాయాలను కాపాడుకోవాలి

- **రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు**

నవతెలంగాణ-తొర్రూర్



పట్టణ కేంద్రంలోని అన్నారం రోడ్డు శక్తి స్థలం వద్ద ఉత్సవ్ కల్చరల్ అండ్ డెవలప్మెంట్ సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ పోనుగోటి సోమేశ్వరరావు ఆధ్వర్యంలో సోమవారం రాత్రి రావణాసుర వధ వేడుకలు అంగరంగ వైభవంగా కొనసాగాయి. తారాజువ్వల వెలుగులు, జబర్దస్త్ టీం తో కళాకారులప్రదర్శనలు, పాండవ నత్య అకాడమీ ఆధ్వర్యంలో క్లాసికల్ డాన్స్, శ్రావణ్ఈవెంట్ బృందం ఆధ్వర్యంలో డ్యాన్సులు ఎంతగానో ఆకట్టుకున్నాయి. ము ఖ్యఅతిథిగా రాష్ట్ర పంచాయతీ శాఖరాజ్ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు హాజరై మాట్లాడుతూ భారతీయ సంస్కతి సాంప్రదాయాలను పరిరక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతిఒక్కరిపై ఉందన్నారు. నాడు సమాజ పరిరక్షణ కోసం శ్రీరాముడు రావణాసురుడిని వధించిలోక కళ్యాణం కోసం పాటు పాడడం జరిగిందన్నారు. నేటి ఆధునిక సమాజంలో ప్రజలు చెడు మార్గాల వైపు వెళ్లకుండా, చెడ్డవాళ్లను ఆదరించకుండా మంచి మార్గంలో ప్రయాణించాలని కోరారు. తొర్రూరు పట్టణాన్ని అన్ని రంగాల్లో ముందు నిలపడం కోసం నిరంతరం పని చేస్తున్నట్లు తెలిపారు. గతంలో తొర్రూరు.. ప్రస్తుతం తోర్రూరు పట్టణానికి ఎంతో వ్యత్యాసం ఉందన్నారు. ఎలక్షన్ కోడ్ మూలంగా పనుల నిర్వహణలో కొంత ఆలస్యం జరిగినప్పటికీ ఇంకా పూర్తికావాల్సిన అభివృద్ధి పనులు అనేకం ఉన్నాయన్నారు. రాష్ట్రంలోనే తొరూరును మోడల్ మున్సిపల్‌గా మార్చడం కోసం కషి చేస్తున్నట్లు తెలిపారు. ప్రజలంతా మరోసారి తనకు ఆశీర్వాదం అందించాలని పిలుపునిచ్చారు.

20 ఏళ్లుగా నిరంతరాయంగా డాక్టర్ పొనుగోటి సోమేశ్వరరావు ఆధ్వర్యంలో రావణాసుర వధ వేడుకలను నిర్వహించడం అభినందనీయమని కొనియాడారు. వందేమాతరం ఫౌండేషన్ డైరెక్టర్ రవీంద్ర మాట్లాడుతూ పండుగ సమయాల్లో మనుషుల మధ్య మరింత అనుబంధాన్ని పెంచే విధంగా సంస్కతి పట్ల గౌరవం పెంపొందించే విధంగా వేడుకలను కొనసాగించడం హర్షినియమన్నారు. జబర్దస్త్ కళాకారుడు రాజమౌళి, ప్రముఖ యాంకర్ రాములమ్మ వేడుకల్లో ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు.

ఈ కార్యక్రమంలో తొర్రూరు మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య, వైస్ చైర్మన్ జినుగ సురేందర్ రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ కాకిరాల హరిప్రసాద్, ఉత్సవ కల్చరల్ డెవలప్మెంట్ సొసైటీ ప్రతినిధులు ధరావత్ రాజేష్ నాయక్, కుర్ర శ్రీనివాస్, బిజ్జాల అనిల్, పొద్దుటూరు గౌరీ శంకర్ ,ధరావత్ జై సింగ్, సంకటాల సోమేశ్వర్ ,జాటోత్ సురేష్, నడిగడ్డ శ్రీనివాస్, సురేందర్, మున్సిపల్ కౌన్సిలర్లు, వివిధ సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబును జైలులో పెట్టి హింసించడం సరికాదు

- **డోర్నకల్ ఎమ్మెల్యే డీఎస్.రెడ్యానాయక్**



నవతెలంగాణ-మరిపెడ

14 ఏళ్ల ముఖ్యమంత్రిగా 15 సంవత్సరాలు ప్రతిపక్షనేతగా ఆంధ్రప్రదేశ్‌కు సేవలందించిన టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడుని అరెస్టు చేసి తీవ్రంగా హింసించి ఇబ్బందులకు గురి చేయడం జగన్ సర్కారు తీరుసరైంది కాదని డోర్నకల్ బిఆర్ఎస్ ఎమ్మెల్యే డిఎస్.రెడ్యానాయక్ అన్నారు. మంగళవారం మరిపెడ మండల కేంద్రంలోని స్థానిక నవీన్ రావు గెస్ట్‌హౌస్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి ,74 ఏళ్ల చంద్రబాబును ఇబ్బందులకు గురిచేస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇది సరైన చర్య కాదని హితువు పలికారు.చంద్రబాబు ఏ తప్పు చేయకపోయినా అక్రమంగా అరెస్టు చేసి జైల్లో పెట్టిన జగన్ ప్రభుత్వం ఆంధ్ర తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలను వైసీపీ ప్రభుత్వం తీవ్ర ఇబ్బందులకు గురి చేయాలని చూస్తోందని ఆరోపించారు. అంతేకాక తమ పార్టీ శ్రేణులను అనగదొక్కాలనీ చూస్తోందని, ఈ అణచవేత ధోరణితో తమ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరింత రెచ్చగొడుతుందని విమర్శించారు. అది జగన్ కే ప్రమాదంమాని ఆయన చరిత్రను గుర్తు చేశారు. ఏదేమైనా ప్రజారంజకంగా పాలన కొనసాగాల్సిన సమయంలో సీఎం జగన్మోహన్ రెడ్డి తీసుకునే నిర్ణయాలు ఆంధ్రప్రదేశ్ కు శాపంగా మారడందురదష్టకరమన్నారు.

ఈ సమావేశంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గుడిపూడి నవీన్ రావు, కొంపెల్లి శ్రీనివాస్ రెడ్డి, కుడితి మహేందర్‌రెడ్డి, బజ్జూరుపిచ్చిరెడ్డి, దొడ గోవర్ధన్ రెడ్డి, బి.రవీందర్ నాయక్, బాలాజీ నాయక్, శ్రీనివాస్ నాయక్, తదితరులు ఉన్నారు.

కాంగ్రెస్‌ను నమ్ముకుంటే అమ్ముడుపోయినట్లే

కాంగ్రెస్ పార్టీ ని నమ్ముకుంటే అమ్ముడు పోయినట్లేనని డోర్నకల్ ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్ అన్నారు. మంగళవారం మరిపెడ మున్సిపాలిటీ పరిధిలో పలువురు కాంగ్రెస్ పార్టీకి చెందిన కార్యకర్తలు ఎమ్మెల్యే రెడ్యానాయక్ , జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గుడిపూడి నవీన్ రావు సమక్షంలో బిఆర్ఎస్ లో చేరారు.కాంగ్రెస్ పార్టీ సీనియర్ లీడర్లు ముదిరెడ్డి వీరారెడ్డి,గంట్ల శ్రీనివాస్ రెడ్డి, మచ్చర్ల రాములు లతో పాటు మరి కొంత మంద బిఆర్ఎస్ పార్టీలో చేరారు. అనంతరం డిఎస్ రెడ్యా నాయక్ మాట్లాడుతూ 60 ఏండ్ల నుండిఅభివద్ధికి నోచుకోని కాంగ్రెస్ పార్టీ మా కొద్దుఅని డోర్నకల్ నియోజకవర్గం లో వివిధ పార్టీల నుండి బిఆర్ఎస్ లోకి వస్తున్నారని రెడ్యానాయక్ పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పట్టణ అధ్యక్షులు ఉప్పల నాగేశ్వరరావు, మరిపెడ మున్సిపాలిటీ చైర్మన్ సింధూర, పిఎసిఎస్ చైర్మన్ చాపల యాదగిరి రెడ్డి, వైస్ చైర్మన్ ముదిరెడ్డి బుచ్చిరెడ్డి, వార్డు కౌన్సిలర్ బయ్య భిక్షం, మాజీ ఎంపీటీసీ గంధసిరి అంబరీష, తదితరులు ఉన్నారు.

ఒకే గ్రామం.. మూడు దసరాలు..!

- **వడ్డెకొత్తపల్లిలో రాజకీయ పోరు**

నవతెలంగాణ-పెద్దవంగర

మండలంలోని వడ్డెకొత్తపల్లి గ్రామంలో రసవత్తర రాజకీయ పోరు నడుస్తుంది. వడ్డెకొత్తపల్లి అంటేనే మాజీ మంత్రి స్వర్గీయ నెమరుగొమ్ముల యతిరాజారావు స్వస్థలం కావడంతో మొదటి నుండి గ్రామానికి ప్రత్యేకత కలదు. ఆయన మరణానంతరం అతని వారసులు రాజకీయాల్లోకి రావడంతో గ్రామంతో పాటుగా, నియోజకవర్గ వ్యాప్తంగా ప్రజల్లో ఆసక్తి నెలకొంది. గ్రామంలో 3 వేలకు పైచిలుకు జనాభా, సుమారు 25 వందల ఓటర్లు కలరు. ఇటీవల గ్రామంలో జరిగిన దసరా వేడుకల్లో విచిత్ర పరిస్థితి ఏర్పడింది. గ్రామంలోని ముఖ్య నాయకులు మూడు వర్గాలుగా ఏర్పడి మూడు దసరాలు నిర్వహించడం చర్చనీయాంశమైంది. యతిరాజారావు వారసులైన తెలంగాణ ఆరోగ్యశ్రీ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ నెమరుగొమ్ముల సుధాకర్ రావు, గ్రామ సర్పంచ్ నెమరుగొమ్ముల ప్రవీణ్ రావు, ఇటీవల బీఆర్ఎస్ నుండి కాంగ్రెస్ లో చేరిన బండారి వెంకన్న నేతత్వంలో వేరువేరుగా మూడు దసరాలు నిర్వహించడం గ్రామస్తులను షాక్ కు గురి చేసింది. ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో గ్రామాల్లోని నాయకులు గ్రూపులుగా వీడడంతో ప్రధాన పార్టీలకు తలనొప్పిగా మారిందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. ఇది ఎటువైపు దారితీస్తుందోనని గ్రామస్తులు చర్చించుకుంటున్నారు.

ఘనంగా విజయదశమి వేడుకలు

నవతెలంగాణ-చిన్నగూడూరు

విజయదశమి పండుగ వేడుకలు మండల వ్యాప్తంగా సోమవారం ఘనంగా జరిగాయి. చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా ఈ దసరా పండుగను జరుపుకున్నారు. పోలీస్ స్టేషన్లో ఎస్సై సంతోష్ కుమార్ పంచకట్టులో ఆయుధ పూజ చేశారు. కొత్త బట్టలు ధరించి పాలపిట్టను దర్శించుకుని ఊరువాడ ముస్తాబై శమీ వక్షానికి ప్రత్యేక పూజలు చేశారు. అన్ని గ్రామాలలో దసరా పండుగ ఉత్సవాలు ప్రజలు ఘనంగా జరుపుకున్నారు.

మృతుడి కుటుంబానికి పరామర్శ

నవతెలంగాణ-మరిపెడ

మరిపెడ మండలంలోని అబ్బాయిపాలెం గ్రామ శివారు లోని బోడతండాలో బోడ బూబ (80) మంగళవారం మతి చెందగా స్థానిక శాసనసభ్యులు డిఎస్ రెడ్యా నాయక్ భౌతికాయానికి సందర్శించి మతదేహానికి పూలమాలు వేసి నివాళులర్పించారు. ఆయన వెంట మహబూబాబాద్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గుడిపుడి నవీన్, కుడితి మహేందర్ రెడ్డి, గ్రామ ఉపసర్పంచ్ బోడ రమేష్, కుటుంబ సభ్యులు బోడ రామోజీ తదితరులు ఉన్నారు.

మృతుని కుటుంబానికి బియ్యం పంపిణీ

నవతెలంగాణ-దంతాలపల్లి

మండలంలోని కుమ్మరికుంట్ల గ్రామానికి చెందిన పత్తి ముత్యలింగం ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా అతని కుటుంబానికి కుమ్మరి కుంట్ల మత్స్యశాఖ సొసైటీ అధ్యక్షులు దుండి వెంకటేశ్వర్లు మంగళవారం ఒక క్వింటా బియ్యం, నూనె డబ్బా, అందజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆపదలో ఉన్నవారికి నేనున్నాను అనే ధర్మాన్ని వారికి కల్పించారు ఇలాంటి సేవ చేయడం ఎంతో తప్తిగా ఉందని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో పొన్నేటి బాలాజీ,బిఆర్ఎస్ నాయకులు చమకూరి వెంకన్న, మాజీ ఎంపిటిసి ఎర్రం వెంకటరమణ, సోషల్ మీడియా మండల అధ్యక్షులు చిల్ల రామకష్ణ, కొంపెల్లి లింగన్నతదితరులు పాల్గొన్నారు.

అనారోగ్యంతో ఆర్ఎంపీ మృతి

నవతెలంగాణ-గార్ల

కిడ్నీ సంబంధిత వ్యాధితో బాధపడుతూ సీనియర్ గ్రామీణ వైద్యుడు మహానంది శివశంకర్ రెడ్డి (ఎంఎస్‌రెడ్డి) సోమవారం మృతి చెందారు. కుటుంబ సభ్యులు, బంధువులు తెలిపిన వివరాల ప్రకారం స్థానిక నెహ్రూ సెంటర్ లో సాయి క్లినిక్ నడుపుతున్న సీనియర్ గ్రామీణ వైద్యుడు ఎంఎస్ రెడ్డి గత కొంత కాలంగా కిడ్నీ సంబంధిత వ్యాధితో బాధపడుతూ మహ-బాద్ లో చికిత్స పొందుతూ మరణించారు. మతుడు కి భార్య కుమారుడు, కుమార్తె ఉన్నారు. ఏపీలోని కడప జిల్లా నుండి వలస వచ్చిన ఎంఎస్‌రెడ్డి 20 ఏళ్లుగా సాయి క్లినిక్ నడుపుతూ పలువురి కి ప్రథమ చికిత్స అందిస్తూ సుపరిచితుడుగా నిలిచారు.

ఎంఎస్‌రెడ్డి భౌతికకాయంపై పలువురు రాజకీయ పార్టీల నాయకులు, ప్రజాప్రతినిధులు, గ్రామీణ వైద్యుల అసోసియేషన్ జిల్లా, మండల నాయకులు, ప్రముఖులు పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.

26న బీఆర్ఎస్ ఎన్నికల ప్రచారం

నవతెలంగాణ-గార్ల

మండలంలోని వివిధ గ్రామాలలో ఈ నెల 26వ తేదీ గురువారం నియోజకవర్గ బిఆర్ ఎస్ పార్టీ అభ్యర్థి, ఎమ్మెల్యే బానోత్ హరిప్రియా చేపట్టే ఎన్నికల ప్రచారాన్ని జయప్రదం చేయాలని ఆ పార్టీ మండల అధ్యక్షుడు గంగావత్ లక్ష్మణ్ నాయక్ కోరారు. స్థానిక బిఆర్ ఎస్ ఎన్నికల పార్టీ కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బాలాజీ తండాలో ఉదయం 7 గంటలకు,శేరిపురం లో 9 గంటలకు,పినిరెడ్డిగూడెం లో 11 గంటలకు,గోపాలపురం లో మధ్యాహ్నం 3 గంటలకు,చిన్న బంజార లో సాయంత్రం 5 గంటలకు అయా గ్రామాలలో పర్యటించి ఎన్నికల ప్రచారం నిర్వహించనున్నట్లు తెలిపారు.నవంబర్ 1వ తేదీన ఇల్లందు పట్టణం లో జరిగే సియం కేసీఆర్ బహిరంగ సభకు మండలం నుండి పది వేల మంది కార్యకర్తలను తీసుకెళ్ళేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని కార్యకర్తల కు సూచించారు.ఈ సమావేశంలో నాయకులు పానుగంటి రాధాకష్ణ,భాస్కరరావు, ఉత్తరయ్య, పి వీరారెడ్డి,టి. కొండలరావు, యం. బన్సీలాల్,వి. వెంకటేశ్వరరావు, షఫీ,పి.లింగయ్య, వీరన్న, సోషల్ మీడియా ప్రతినిధి వల్లపుదాసు వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

మహబూబాబాద్‌లో ఎస్‌పీ ఆయుధ పూజలు

నవతెలంగాణ-మహబూబాబాద్



మహబూబాబాద్ జిల్లా సాయుధ ధళా కార్యాలయంలో విజయదశమి వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఉత్సవాల్లోభాగంగా శక్తికి రూపమై నటువంటి ఆయుధములకు ఆయుధ కర్మాగారం నం దు, జిల్లా ఎస్పీ సంగ్రామ్ సింగి జీ. పాటిల్ కుటుంబ సామెతంగా పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా జమ్మిచెట్టుకు పూజలు నిర్వహించి, పోలీసు వాహనాలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ జిల్లా పోలీసులుకు మరియు ప్రజలకు విజయదశమి శుభాకాంక్షలు తెలిపినారు. విజయదశమి ఉత్సవం విజయాలకు ప్రతీకగా అభివర్ణించారు. శక్తికి ప్రతీకగా నిలిచే దుర్గామాత సమక్షంలో ప్రతి ఆయుధానికి ఎంతో శక్తి కలిగి ఉంటుందని అలాంటి విజయాలను చేకూర్చే విజయదశమి పర్వదినోత్సవం అందరికి సుఖ సంతోషాలు కలిగించాలని ఆకాంక్షించారు.

పోలీస్ శాఖలో ప్రతి స్థాయిలోని అధికారి ప్రజా రక్షణలో ముందుంటూ మన్ననలు అందుకుంటూ పోలీస్ శాఖ గౌరవం మరింత పెరిగేలా పని చేయాలన్నారు. పండగను అందరు ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని, ముఖ్యంగా నవరాత్రులు పూజలందుకున్న దుర్గమాత విగ్రహాల నిమజ్జనంను కూడా ప్రశాంత వాతావరణలో నిర్వహించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీచెన్నయ్య, డీఎస్పీ సత్యనారాయణ, తొర్రర్ డీఎస్పీ వెంకటేశ్వరా బాబు, డీఎస్పీ మోహన్, ఏఆర్ డీఎస్పీ విజయ్ ప్రతాప్, సీఐలు ఎస్.ఐ లు సిబ్బంది పాల్గొన్నారు..

విజయదశమిన రెపరెపలాడిన మువ్వన్నెల జెండా

నవతెలంగాణ-గార్ల

విజయదశమి పండగ రోజున మండల కేంద్రంలోని మసీదు సెంటర్ లో సోమవారం సర్పంచ్ అజ్మీర బన్సీలాల్ జాతీయ జెండాను ఎగురవేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నైజాం నవాబుల కాలం నుండి అనవాయితీగా వస్తున్న జాతీయ జెండా ఆవిష్కరణ ను దసరా పండుగ రోజు నైజాం నవాబు నీలిరంగు జెండాలో నెలవంక గల జెండా ఎగురవేసేవారని నైజాం నవాబుల కాలం అంతరించిన నాటి నుంచి ప్రతి ఏడాది దసరా పండుగ రోజున రోజు మసీదు సెంటర్ లో ఉన్న జాతీయ జెండా ను ఆవిష్కరించడం ఆనవాయితీగా వస్తుందని చెప్పారు. దేశంలో ఎక్కడా లేని విధంగా విజయదశమి రోజు జాతీయ జెండా ఆవిష్కరించడం గార్లలో 70 ఏళ్లుగా కొనసాగుతుందని 1952లో గార్ల పట్టణం మున్సిపాలిటీగా ఉన్నప్పుడు కాంగ్రెస్ పార్టీ చైర్మన్ గా మాటేటి కిషన్ రావు ఎన్నిక కాగా నాడు దసరా పండుగ రోజు కాంగ్రెస్ పార్టీ చైర్మన్ మసీదు సెంటర్ లో కాంగ్రెస్ జెండా ఎగుర వేస్తుండగా కాంగ్రెస్ కమ్యూనిస్టు పార్టీల నాయకుల మధ్య ఘర్షణలు జరగటంతో ఈ విషయమై హైకోర్టుకు వెళ్ళగా హైకోర్టు దేశభక్తికి చిన్నంగా మత సామరస్యానికి ప్రతీకగా జాతీయ జెండా ఎగురవేయాలని తీర్పు ఇచ్చిందని నాటి నుండి గార్ల మున్సిపాలిటీ చైర్మన్ మాటేటి కిషన్ రావు జాతీయ జెండాను ఎగుర వేశారని మున్సిపాలిటీ కాస్తా, పంచాయతీ గా మారడంతో నాటి నుంచి ఇదే ఆనవాయితీని కొనసాగిస్తూ పంచాయతీ సర్పంచ్ చేతుల మీదుగా జెండాను ఎగురవేస్తూ అనవాయితీని కొనసాగిస్తున్నట్లు చెప్పారు. ముందుగా మేళ్ళ తాళాలతో జాతీయ జెండాను పట్టుకుని పట్టణ పురవీధుల గుండా ఊరేగింపు నిర్వహించి జెండాను ఎగురవేశారు. అనంతరం శ్రీఆంజనేయస్వామి ఆలయంలో ఉన్న జమ్మిచెట్టుకు పూజలు నిర్వహించి పాలపిట్టను దర్శించుకున్నారు.

ఈ కార్య క్రమంలో ఉప సర్పంచ్ కె.మహేశ్వరరావు, పంచాయతీ కార్యదర్శి కె.కుమార స్వామి, కె.శ్రీనివాస్,బి. నాగేశ్వరరావు, అరుణ్ గౌడ్, రాజశేఖర్, జి. మురళీ తారక్, రాజు యాదవ్, పాషా,పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



పోలీస్ స్టేషన్‌లో ఆయుధ పూజ

నవతెలంగాణ-నెల్లికుదురు

స్థానిక పోలీస్ స్టేషన్లో నెల్లికుదురు ఎస్సై క్రాంతి కిరణ్ ఆధ్వర్యంలో ఆయుధాలకు వేద పండితులచే పూజలు నిర్వహించినట్లు నెల్లికుదురు ఎస్సై కనుకుల క్రాంతి కిరణ్ మంగళవారం ఈ సందర్భంగా ఆయన మా ట్లాడుతూ చెడుపై మంచినీ విజయం సాధించిన రోజు ఆయన విజయ దశమి రోజు దసరా పండుగను పురస్కరించుకొని స్థానిక పోలీస్ స్టేషన్లో తన సిబ్బందితో కలిసి తన ఆయుధాలకు ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నా మని అన్నారు.

ప్రజలు సుభిక్షంగా ఉండాలి: ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు

నవతెలంగాణ-మల్హర్ రావు



యావత్ తెలంగాణతో పాటు మంథని నియోజక వర్గ ప్రజలు ఆయురారోగ్యాలతో, ఐష్ట ఐశ్వర్యాలతో సుభిక్షంగా ఉండాలని తెలంగాణ మేనిఫెస్టో చైర్మన్, మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్ బాబు దసరా పండుగ ఉత్సవాలు పురస్కరించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా అన్ని వర్గాల ప్రజలకు విజయ దశమి దసరా శుభ కాంక్షలు తెలిపారు. చెడు మీద మంచిని సాధించిన విజయానికి గుర్తుగా ఈ పండగను జరుపుకుంటారని, అందరి కుటుంబాల్లో వెలుగులు నిండి మంచి విజయాలు సాధించాలని మనస్పూర్తిగా కోరుతున్నట్లుగా మంథని నియోజక వర్గ ప్రజలకు విజయ దశమి దసరా శుభ కాంక్షలు తెలిపారు.

కాంగ్రెస్‌లో చేరికలు

నవతెలంగాణ-గణపురం



గణపురం మండలం రవి నగర్ గ్రామ టిపిసిసి సభ్యులు భూపాలపల్లి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గండ్ర సత్యనారాయణ రావు ఆధ్వర్యంలో మంగళవారం చేరారు మాజీ వార్డు సభ్యులు తూర్పాటి మధునయ్య ,లంక దాసరి స్వామి, ఎండి హకీం పాషా, రాపోలు సారంగంపాని, కందుకూరి రాజేంద్ర చారి, కందుకూరి శ్రీకాంత్ చారి ,బస్వాజు స్వరూప, బండి ఓదెలు, అమర కొండ రాజమ్మ ,తిరుహరి భారతి, రాజమ్మ పెండ్యాల రమేష్, కంచం సురేష్, దాదాపు 30 మంది గండ్ర సత్యనారాయణ రావు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.

చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీక విజయదశమి

- జిల్లా కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం ప్రారంభం
- జిల్లా అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మణ రావు

నవతెలంగాణ-ములుగు

చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీక విజయదశమి అని బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మన్ బాబు అన్నారు. జిల్లా కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయన్న జిల్లా అధ్యక్షులు లక్ష్మణ్ బాబు సోమవారం ప్రారంభించారు. అనంతరం కార్యాలయంలో, జిల్లా అధ్యక్షుడు లక్ష్మణ రావు ప్రత్యేక పూజలు నిర్వహించిన తర్వాత మాజీ ఎంపి సీతారం నాయక్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గోవింద్ నాయక్, ఎమ్మెల్యే అభ్యర్థి నాగజ్యోతిలు శాలువాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా అధ్యక్షుడు మాట్లాడుతూ ములుగు జిల్లాలోని ప్రతి బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకు అందుబాటులో ఉంటానని, ఏ సమస్య వచ్చినా అండగా ఉంటూ సమస్యలను పరిష్కరించేందుకు కషి చేస్తానని హామీ



ఇచ్చారు. పార్టీలో క్రమశిక్షణ చాలా ముఖ్యమని, క్రమశిక్షణ తప్పితే కునంగా ఉంటానని చర్యలకు సైతం వెనుకాడనని అన్నారు.. నియోజకవర్గంలోని మండల అధ్యక్షులు విధిగా కార్యకర్తలతో కలిసిన ఎమ్మెల్యే అభ్యర్థి నాగజ్యోతి గెలుపుకోసం ప్రచారం నిర్వహిస్తూ ప్రజలలోకి వెళ్లి ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరించాలని తెలిపారు. అదే నాగజ్యోతి గెలుపుకోసం ప్రతి కార్యకర్త శ్రమించాలని నియోజవర్గంలో గెలుపే లక్ష్యంగా పనివేయాలని కార్యకర్తలకు సూచించారు. తాను ఏవర్గానికో, వ్యక్తులకోసం పనిచేయనని, ప్రతి కార్యకర్తకు అండగా ఉంటానని అన్నారు. నియోజకవర్గంలో బడి నాగజ్యోతి ని గెలిపించి అసెంబ్లీ కి చెపి వరకు శ్రమించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రైతు బంధు సమన్వయ సమితి జిల్లా అధ్యక్షుడు చల్లా బుచ్చయ్య, ములుగు, వెంకటాపూర్, గోవిందరావుపేట, తాడ్వాయి, ఏటూర్ నాగారం, మంగపేట, కన్నాయిగూడెం మండలాల అధ్యక్షులు బాధం ప్రవీణ్. లింగాల రమణారెడ్డి, సాయిబాబు, మల్లయ్య, గడదాసు సునీల్, కుడుముల లక్ష్మీ నారాయణ, సమ్మయ్య, కొమ్మనబోయిన వేయి, సూరయ్య, ఎంపిపిలు గండ్రకోట శ్రీదేవి సుధీర్ యాదవ్, నూడి శ్రీనివాస్ రెడ్డి, జడ్పీ టీసీలు తుమ్మల హరిబాబు, సీనియర్ నాయకులు గండ్రకోట సుధీర్ యాచన్, మద్రోగాని వినయ్ కుమార్, రమేష్ రెడ్డి, ములుగు ఎంపిటిసి గొర్రె నమ్మయ్య, దొడ్డిపల్లి రఘుపతి, సర్పంచ్‌లు గ్రామశాఖ అధ్యక్షులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ ములుగు నియోజక వర్గ ప్రచార కమిటీ నియామకం

- కమిటీని ప్రకటించిన ఎమ్మెల్యే డాక్టర్ సీతక్క

నవతెలంగాణ -ములుగు



కాంగ్రెస్ పార్టీ ములుగు నియోజక వర్గ ప్రచార కమిటీ ని కాంగ్రెస్ పార్టీ జాతీయ నేత ఎమ్మెల్యే డాక్టర్ సీతక్క మంగళవారం నియమించి ప్రకటించారు. మల్లాడి రాం రెడ్డి,ఎండీ అయుబ్ ఖాన్,నమ కరం చంద్ గాంధీ,వల్లే పెల్లి శివయ్య,కొమురం ధన లక్ష్మి, దేవుళ్ళ పెల్లి విజయ్ కుమార్,లచ్చు పటేల్, కునురు అశోక్ గౌడ్, కొడురి రమేష్, ముడిగే సుభద్ర,జంపాల ప్రభాకర్,అబ్బు రమేష్, ఎక్స్ అఫిషియో మెంబెర్స్ గా డీసీసీ అధ్యక్షులు,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు,మండల అధ్యక్షులు, అనుబంధ సంఘాల అధ్యక్షులు,అనుబంధ సంఘాల మండల అధ్యక్షులు ప్రజా ప్రతినిధులు ఉంటారని తెలిపారు.

- ములుగు నియోజక వర్గ సమన్వయ కమిటీ

ములుగు బ్లాక్ పరిధిలోని ములుగు, వేంకటా పూర్,గోవిందా రావు పేట

పున్నం శ్యామ్ సుందర్ రెడ్డి,సురప నేనీ నాగేశ్వర్ రావు,బొక్క సత్తి రెడ్డి,వేముల సమ్మీ రెడ్డి,పాశం మాధవ రెడ్డి,తెళ్ళ హరిప్రసాద్, వనమా శ్రీనివాస్, ఏటూరు నాగారం బ్లాక్ లో ఆక రాధాకష్ణ,గుమ్మడి సోమయ్య,పూజారి సురేందర్ బాబు,జాలపూ అనంత రెడ్డి,ఎండీముజఫర్, బాలరాజు వైస్ చైర్మన్, కొత్త గూడ బ్లాక్ లో చల్ల నారాయణ రెడ్డి,పులసం పుష్ప లత శ్రీనివాస్, మాజీ జెడ్పీటీసీ మధుసూధన్ రెడ్డి,లావణ్య వెంకన్న లను నియమించినట్లు కాంగ్రెస్ పార్టీ జాతీయ నేత, ఎమ్మెల్యే సీతక్క తెలిపారు.

బీఆర్ఎస్ పార్టీ పథకాలే ప్రజలను ఆకర్షిస్తున్నాయి

- జిల్లా అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మీనరసింహారావు

నవతెలంగాణ-ఏటూరునాగారం ఐటీడీఏ

టిఆర్ఎస్ పార్టీ ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను చూసి ప్రజలు



ఆకర్షితులు అవుతున్నారని పార్టీలోకి చేరుతున్నారని బి ఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మీనరసింహారావు తెలిపారు. మండల కేంద్రంలో ఆకుల వారి ఘనపురం మానస పెల్లి ప్రాంతంలో సోమవారం వందమంది ప్రజలు టిఆర్ఎస్ పార్టీలో చేరారు లక్ష్మీ నరసింహారావు పాల్గొని వారికి పార్టీ కండువాలు కప్పి ఘనంగా ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బిఆర్ఎస్ పార్టీ గత పది సంవత్సరాలుగా కులాలకు అతీతంగా ప్రతి పేదవాడికి సంక్షేమ పథకాలు అందే విధంగా పథకాలను ప్రవేశపెట్టి ప్రజలందరికీ సమన్యాయం చేస్తుందన్నారు .రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో కూడా టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి బడే నాగజ్యోతిని ప్రజలు అధిక మెజార్టీతోగెలిపించాలన్నారు.పార్టీ తిరిగి అధికారంలోకి వస్తేనే సంక్షేమ పథకాలు ఉంటాయని ఇతర ఏ పార్టీలు వచ్చిన ప్రజలు ఇబ్బందులు ఎదుర్కోక తప్పదని లక్ష్మణ్ బాబు తెలిపారు. చేరిక కార్యక్రమంలో మండల అధ్యక్షుడు గడదాసుసునీల్ కుమార్, శివాలయం చైర్మన్ తాడూరి రఘు, కాజా పాషా, ఎండి వలి బాబా ,ఎండి ఖలీల్ కాకులమర్రి భాస్కర్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

పేదలందరికీ గృహలక్ష్మి పథకాన్ని వర్తింప చేస్తాం

ఏటూరు నాగారం ఐటిడిఏ:

పేదలందరికీ గహలక్ష్మి పథకాన్ని వర్తించేలా మీకు సహకరిస్తానని బిఆర్ ఎస్ జిల్లా అధ్యక్షుడు కాకుల మర్రి లక్ష్మీనరసింహారావు హామీ ఇచ్చారు. మండల కేంద్రంలో ఆయన నివాసంలో మంగళవారం ఆకుల వారి ఘనపురం ప్రాంతం మనసుపెల్లి వీధిక చెందిన 40 మంది మహిళలు లక్ష్మణ్ బాబును కలిసి గృహలక్ష్మీ పథకం వర్తింపజేయాలని దళిత బందును ఇప్పించాలని మహిళలు ఆయనను వేడుకున్నారు. ములుగు జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వం 3000 ఇండ్లు మంజూరు చేస్తే ఇంకా చాలామంది పేదలు ఉన్నారని మరో రెండు వేల ఇళ్లను మంజూరు చేపించాను అన్నారు. రెండో విడతలో మీ అందరికీ ఇండ్లను మంజూరు చేపిస్తానన్నారు. అర్హులను గుర్తించి దళిత బంధు కూడా వచ్చే విధంగా చేస్తానని మహిళలకు హామీ ఇచ్చారు. అనంతరం 40 మంది మహిళలు పార్టీలో చేరగా వారికి లక్ష్మణ్ బాబు కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

ప్రజా జీవితంలో ఉండేవాళ్లకే పట్టం కట్టాలి: ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధుకర్

నవతెలంగాణ-మల్హర్ రావు

ప్రజా జీవితంలో ఉంటూ ప్రజలకు సేవ చేసే వాళ్ళకే పట్టం కట్టాలని మంథని బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మదుకర్ అన్నారు.మంగళవారం బిఆర్ఎస్ కార్యకర్తలకు దిశ,నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా పుట్ట మాట్లాడారు మాట ఇచ్చి తప్పిన చరిత్ర తనకు లేదని, ముందుచూపుతో ఆలోచన చేయకపోవడం మూలంగానే ఐదేండ్ల కాలాన్ని వధా చేసుకున్నామన్నారు. మరోసారి అలా జరుగకుండా చూసుకోవాలని సూచించారు. రాబోయే ఎన్నికల్లో ప్రతి కార్యకర్త కష్టపడి పనిచేయాలని పిలుపునిచ్చారు .మనం ఓట్లు వేసి ఎమ్మెల్యేగా గెలిపించిన వాళ్ల ఏనాడు మనల్ని గుర్తించి మన ఆకలి తీర్చాలని ఆలోచన చేయలేదన్నారు.రాబోయేది రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వమేనని, సీఎంగా కేసీఆర్ ఉంటారని ఇప్పటికే అనేక సర్వే రిపోర్ట్లు చెబుతున్నాయన్నారు.రాష్ట్రంలో అధికారంలో ఉండే ప్రభుత్వంలో మనం ఉంటేనే అభివృద్ధిని సాధించుకుంటామని చెప్పారు.నాలుగేండ్లు ఎమ్మెల్యేగా అవకాశం కల్పిస్తే అనేక సేవా కార్యక్రమాలతో పాటు అభివృద్ధి చేసి చూపించామన్నారు.అంతేకాకుండా ప్రభుత్వం అందించే పథకాల్లో సైతం నిజమైన లబ్దిదారులకే న్యాయం చేశామని, కిందస్థాయిలో ఉండే పేదలను అభివృద్ధి పథంలోకి తీసుకువస్తూనే మరోవైపు పార్టీశ్రేణులకు ప్రయోజనం చేకూర్చుతున్నామన్నారు. దళితబందు, గహలక్ష్మి పథకంలో లబ్దిదారుల ఎంపికలో అనేక అపోహలు సష్టిస్తున్నారని ఆయన అన్నారు. ఇప్పటికే ముఖ్యమంత్రి కేసీఆర్ మూడువేల గహలక్ష్మి ఇండ్లు ఇస్తామనిచెప్పారని, తాను మరో



రెండువేల ఇండ్లు మంజూరీ చేయించేలా కృషి చేస్తానన్నారు. అంతేకాకుండా గృహలక్ష్మి ద్వారా ఇండ్లు మంజూరైతె ప్రభుత్వం అందించే రూ.3 లక్షలతో పాటు మరికొంత తాను సొంతంగా కలిపి దగ్గరుండి ఇళ్లు నిర్మించి గృహప్రవేశం చేయిస్తానని చెప్పారు. అనేక గ్రామాల్లో ఈ విషయాన్ని చెప్పడం జరిగిందని, తాను ఇప్పటి వరకు ఇచ్చిన మాట తప్పిన దాఖలాలు లేవని, మాట ఇస్తే ఎంత కష్టమైనా మాట నిలబెట్టుకుంటానని ఆయన స్పష్టం చేశారు. రాబోయే ఎన్నికల్లో ప్రతి ఒక్కరు కష్టపడాలని, ముప్పై అయిది రోజులు కష్టపడితే ఐదేండ్లు మన మండలం, మన గ్రామంలో ప్రగతిని సాధించుకోవచ్చని అన్నారు. బీఆర్ఎస్ పార్టీని, తనను ఆదరించి ఆశీర్వదించాలని ఈసందర్భంగా ఆయన కోరుతూ ప్రజలకు విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు.

పండుగలతో ప్రజల్లో నూతన ఉత్సాహం



- బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు

కాకుల మర్రి లక్ష్మినరసింహారావు

నవతెలంగాణ-ఏటూరు నాగారం ఐటీడీఏ

పండుగలు ప్రజల్లో నూతన ఉత్సాహం సంతోషాన్ని నింపుతాయని టిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మీనరసింహారావు తెలిపారు. దసరా ఉత్సవాలలో భాగంగా సోమవారం విజయదశమి పర్వదినాన్ని పురస్కరించుకొని మండల కేంద్రంలోని ఓడవాడ జంపన్నవాగు సన్నిదిలో రవాణవధకు గ్రామ పెద్దలు ఘనంగా ఏర్పాట్లు చేశారు. ప్రతి ఏడాది రామాలయం ఆధ్వర్యంలో జమ్మిచెట్టును ఊరేగింపుగా తీసుకెళ్లి ఆనవాయితీ ప్రకారం చైర్మన్ మోడెం రమేష్ ఆద్వర్యంలో కమిటీ సభ్యులు ఏర్పాటు చేశారు. గ్రామ పెద్దలు, పురప్రముఖలతోపాటు ఎన్నడు లేని విధంగా రావణవధకు హాజరు అయ్యారు. అనంతరం ఆ ప్రాంతంలో ఏర్పాటు చేసిన జమ్మిపూజలు అర్చకులు రాధాకష్ణశర్మ, సుదర్శనస్వామి, రాజ్‌కుమార్, మణిశర్మలు పూజలు నిర్వహించి పెద్దలకు అశీర్వచనం చేశారు. అనంతరం బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు లక్ష్మీనర్సింహరావు ప్రత్యేక పూజలు చేసి అనంతరం రావణాసురుడి వదకు నిప్పు పెట్టారు. అనంతరం మాట్లాడారు. ప్రతి సంవత్సరం వచ్చే దసరా పండుగా ప్రతి కుటుంబంలో సంతోషం, సంబరాలను నింపుతుందన్నారు. పండుగ రోజు వారి కుటుంబాలు ఎక్కడ ఉన్న పిల్లా పాపలతో స్వగ్రామాలకు చేరుకొని పండుగను ఘనంగా జరుపుకోవడం ఆనవాయితీగా వస్తుందన్నారు. ఆయా ఆలయాల కమిటీ చైర్మన్‌లు, కమిటీ సభ్యులు, ప్రజలు కలిసి ఇలాంటి ఉత్సవాలను ఘనంగా జరుపుకోవాలని పిలుపునిచ్చారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా సీఐ రాజు, ఎస్సై, కష్ణప్రసాద్‌లు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. దసరా ఉత్సవ కమిటీ నిర్వాహకులు ఇర్సవడ్ల వెంకన్న, నూక ప్రభాకర్, తాడూరి రఘు, తుమ్మ మల్లారెడ్డి, మెర్గు వెంకటేష్, గండెపల్లి నర్సయ్య, తుమ్మ అరుణ్, నూక మహంత్, అనిల్, శ్రీనివాస్, రాంనర్సయ్యలను లక్ష్మీనర్సింహరావు అభినందించారు. అలాగే ఆర్థికంగా సహకరించిన దాతలకు కమిటీ సభ్యులు సన్మానించారు. ఈ ఏడాది జరిగిన రావణవధకు ప్రజలుక ఎన్నడు లేని విదంగా అధికసంఖ్యలో హాజరు కావడంతో జంపన్నవాగు ప్రాంగణం కిక్కిరిసిపోయింది. రావణవధను ప్రజలు తిలకించి తిరుగుముఖం పట్టారు. కార్యక్రమంలో సర్పంచ్ ఈసం రామ్మూర్తి, ఎంపీటీసీ కుమ్మరి స్వప్న చంద్రబాబు, వార్డు సభ్యులు కమిటీ సభ్యులు అలువాల శ్రీనివాస్, సప్పిడి రాము, సదానందం, రెడ్డి ప్రమిల, బట్టు తిరుపతి, ముత్తయ్య ప్రసాద్, రామకృష్ణ పాల్గొన్నారు.

పోలీసు కార్యాలయంలో ఘనంగా దసరా పండుగ సంబరాలు

- పోలీస్ అధికారులకు, ములుగు జిల్లా ప్రజలకు, మీడియా మిత్రులకు విజయదశమి శుభాకాంక్షలు: ఎస్పీ

నవతెలంగాణ- ములుగు

జిల్లా పోలీసు కార్యాలయంలో దసరా పండుగ సందర్భంగా సోమవారం ఘనంగా సంబరాలు జరుపుకున్నారు. జిల్లా ఎస్పీ గౌష్ ఆలం కార్యాలయంలో ఆయుధ పూజ, జమ్మి చెట్టు కు పూజలు నిర్వహించారు. ఆయుధ పూజ సందర్భంగా జిల్లా ఎస్పి గౌష్ ఆలం, ఓఎస్డి అశోక్ కుమార్, ఏఎస్పి సిరిశెట్టి సంకీర్త్, ఇతర పోలీసు అధికారులతో కలిసి రైఫిళ్లు, ఇతర ఆయుధాలు, వాహనాలకు పూజలు చేశారు. జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్‌లో ములుగు పోలీసుల వాహనాలను పూలమాలలతో అలంకరించి పూజలు నిర్వహించారు. వాటిని ఉపయోగించే వారి భద్రత కోసం ప్రార్థించ్చారు.అనంతరం జిల్లా ఎస్పీ మాట్లాడుతూ చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీక విజయదశమి పండుగ అని చెడుపై మంచిని కాపాడే బాధ్యత పోలీస్ అయిన మన పై ఉన్నదని తెలియచేస్తూ దసరా



సందర్భంగా పోలీసు అధికారులకు, ములుగు ప్రజలకు మీడియా మిత్రులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పి సదానందం, డిఎస్పి రవీందర్, సిఐ రంజిత్ కుమార్, ఆర్ఐ అడ్మిన్ సతీష్, ఆర్ఐ ఆపరేషన్స్ సంతోష్ ఆర్ఐ హెూమ్ గార్డ్స్ వెంకటనారాయణ , సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

త్వరలో ములుగు జిల్లాకు మందకృష్ణ మాదిగ రాక

నవతెలంగాణ- ములుగు



త్వరలో ములుగు జిల్లాకు మందకృష్ణ మాదిగ వస్తున్నారని ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి జిల్లా ఇంచార్జ్ గుగ్గిళ్ళ పీరయ్య మాదిగ తెలిపారు. ఎమ్మార్పీఎస్, విహెచ్పీఎస్ అనాధ హక్కుల పోరాట వేదిక వ్యవస్థాపక అధ్యక్షులు మందకష్ణ మాదిగ ఎస్సీ వర్గీక'రణకు పార్లమెంట్ ద్వారా చట్ట బద్ధత కల్పించాలని ప్రధాన డిమాండ్ పై భారత ప్రభుత్వం న్యూఢిల్లీ పిలుపు మేరకుమందకష్ణ మాదిగ మంగళవారం అత్యవసరంగా దేశ రాజధాని ఢిల్లీకి వెళ్ళినారు. బుధవారం ములుగు జిల్లా కేంద్రంలో మధ్యాహ్నం ఒంటిగంటకు జరగవలసిన మాదిగ విశ్వరూప మహాసభ ములుగు జిల్లా సన్నాహక సభ మళ్లీ త్వరలో తేదీ ఖరారు చేయడం నిర్ణయించడం జరుగుతుందని ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి ములుగు జిల్లా ఇన్చార్జి గుగ్గిళ్ళ పీరయ్య మాదిగ జిల్లా ప్రజలకు మాదిగ ఉపకులాలకు ప్రజాస్వామ్య మేధావులకు పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ఎంఎస్పీ హైదరాబాద్ జిల్లాలోని ఇన్చార్జి జన్ను రవి మాదిగ, జిల్లా సమన్వయకర్త నెమలి నర్సయ్యమాదిగ,ఎమ్మెస్పీ నియోజకవర్గ ఇన్చార్జి మాదిగ మహిళా సమైక్య జిల్లా ఇంచార్జ్ స్వామి మాదిగ, జిల్లా కన్వీనర్ పుల్లూరు కరుణాకర్ మాదిగ, మహిళ కళామండలి జిల్లా ఇన్చార్జి కల్లేపల్లి రమేష్ మాదిగ, యువసేన జిల్లా ఇన్చార్జి కడపాక శ్యామ్ మాదిగ, మహాజన భవన నిర్మాణ కార్మిక శాఖ జిల్లా ఇన్చార్జి ఎంపీలు మల్లేష్ మాదిగ, వద్దులు వితంతువుల జిల్లా ఇంచార్జ్ గజ్జల ప్రసాద్ మాదిగ, ఈదులు సైదులు మాదిగలు పాల్గొన్నారు.

పెద్దంపల్లిలో విషాదఛాయలు..

- ఒకే కుటుంబానికి చెందిన ఇద్దరు అన్నదమ్ముల మృత్యువాత...

నవతెలంగాణ-రేగొండ



పలువురిని కంట తడి పెట్టించిన సంఘటన. నవ తెలంగాణ రేగొండ. మండలంలోని పెద్దంపల్లి గ్రామానికి చెందిన దోపతి జగన్ రెడ్డి 32,మల్లారెడ్డి 30, సంవత్సరాలు. హైదరాబాదులోని జగన్ రెడ్డి సాఫ్ట్వేర్ ఇంజనీరింగ్ గా తమ్ముడు మల్లారెడ్డి బ్యాంకులో ఉద్యోగం చేస్తున్నారు. ఈ క్రమంలో దసరా పండుగకు సొంత గ్రామమైన పెద్దంపల్లి గ్రామానికి వచ్చారు. ఈ క్రమంలో దసరా వేడుకలు ముగించుకుని, తన అత్తగారు ఊరు పరకాల మండలం వరి కోల్ గ్రామానికి వెళ్లారు. ఈ క్రమంలో తన కుటుంబ సభ్యులతో సరదాగా వెళ్లారు. ఈ క్రమంలో సరదా కోస%శీ% నార్లపూర్ గ్రామంలోని చెక్ డ్యాం వద్దకు కుటుంబ సభ్యులతో అందరు కలిసి వెళ్లారు. అన్నదమ్ములు ఇద్దరు సరదాగా వాగులో ఈత కొడుతున్న క్రమంలో ప్రమాదవశాత్తు లోతు ప్రాంతానికి వెళ్లగా ఇద్దరు మునిగి పోయారు. ఈత రాకపోవడంతో అన్నదమ్ములు ఇద్దరు వాగులో మునిగి శవాలుగా తేలారు. కుటుంబ సభ్యులు వారి రాక కోసం ఎదురుచూడంతో రాకపోవడంతో వారికోసం వెతకగా నీళ్లపై శవాలగా కనిపించడంతో ఒక్కసారిగా లబోదిబోమంటూ ఏడుస్తూ కేకలు వేశారు. విషయం కుటుంబ సభ్యులకు తెలియడంతో కన్నీరుగా ఏడుస్తూ సంఘటన స్థలానికి చేరుకున్నారు. ఇద్దరు అన్నదమ్ములు ఒకేసారిగా మత్యువాత పడడంతో పెద్దంపల్లి గ్రామంలోని కుటుంబ సభ్యులతో పాటు గ్రామంలో విషాయాలు అలుముకున్నాయి. యొక్క అంతిమ యాత్రలో ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణ రెడ్డి బిజెపి నాయకురాలు కీర్తి రెడ్డి సంఘటన స్థలానికి చేరుకొని కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ యొక్క యొక్క మత్యు వార్త తెలుసుకున్న మండల ప్రజలు తండోపతండాలుగా తరలివచ్చి, మత్యువాత పడ్డ జగన్ రెడ్డి మల్లారెడ్డి ని చూసి పలువురు కంటతడి పెట్టారు.ఒకే కుటుంబంలోని ఇద్దరు అన్నదమ్ములు ఒకేసారి మత్యు గ్రామంలోని మండలంలోని ప్రజలు జీర్ణించుకోలేకపోతున్నారు. కాగా మతి చెందిన ఇద్దరు అన్నదమ్ములకు ఒక్కొక్కరికి ఇద్దరు కూతురు ఉండడంతో పలువురు కంటతడి పెట్టారు.

రూ.మూడు లక్షల నగదు పట్టివేత

నవతెలంగాణ-రేగొండ

ఎన్నికల కోడ్ దృష్ట్యా మండలంలోని రూపిరెడ్డిపల్లి సమీపంలోని కొప్పుల క్రాస్ వద్ద ఇంటర్ డిస్టిక్ చెక్‌పోస్ట్ ఏర్పాటు చేయగా మంగళవారం వాహనాల తనిఖీల్లో భాగంగా ఎలాంటి ఆధారం లేకుండా రూ.మూడు లక్షలు నగదును తరలిస్తున్న వాహన యజమానిని పట్టుకొని డబ్బును సీజ్ చేసినట్లు రేగొండ ఎస్సై మాధవ్ తెలిపారు. అలాగే నంబర్ ప్లేట్ లేని పదకొండు వాహనాలను పోలీస్ స్టేషన్‌కు తరలించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రేగొండ పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మేడిగడ్డ గేట్లు ఎత్తివేయడంతో.. 262 గొర్రెలు గల్లంతు


నవతెలంగాణ-మహదేవ్‌పూర్

మహాదేవపూర్ మండలంలోని మేడిగడ్డ బ్యారేజీ శనివారం రాత్రి బ్లాక్ ఆరు బ్లాక్ ఆరువద్ద 20 ఇరవై ఒక్క గేట్ల వద్ద కుంగిపోవడంతో అదే రాత్రిఎలాంటి సమాచారం ఇవ్వకుండాగేట్లు ఎత్తి ఇవ్వడంతోమహారాష్ట్ర గడ్చిరోల్ జిల్లా సిరివంచ తాలూకా రంగంపేటగ్రామానికి చెందిన 8 మంది గొర్రెల కాపర్లు గోదావరిలో మేత కోసం వెళ్లి అక్కడే గొర్రెలతోపాటు కాపర్లు పడుకున్నారు. అనుకోకుండా గేటు ఎత్తివేయడంతోసుమారు 262 గొర్రెలు గోదావరిలో కొట్టుకపోయినట్లు అందులో కొన్ని వచ్చి బయటికి వచ్చినట్టు గొర్రెల కాపర్లు గంగుల దేవన్నదీనవేనా మనోర్రాజేందర్మహేష్, జక్కుల రాజేష్ కట్ల బాలయ్య, గండ్రకోట మహేష్‌లు తెలిపారు. తమకు ఎలాంటి సమాచారం వేయకుండా గేట్లు ఎత్తివేయడంతో గొర్రెలు కొట్టుకుపోయాయని తెలంగాణ ప్రభుత్వం ఆదుకోవాలని గొర్రెల కాపర్లు కోరారు.

నీటీపారుదల శాఖ పిటీషన్ మేరకు కేసు నమోదు

- అన్నికోణాల్లో దర్యాప్తు: ఎస్పీ కిరణ్‌ఖరే

నవతెలంగాణ-మహదేవ్‌పూర్



నీటిపారుదల శాఖ అధికారి ఇచ్చిన పిటీషన్ మేరకు పోలీసులు మహదేవ్‌పూర్ పీఎస్‌లో ఎఫ్ ఐఆర్ 174/2023 యూ/ఎస్ ఐపీసీ427, సెక్షన్ 3 పీడీపీపీ యాక్ట్ నమోదు చేశారు. 22వ తేదీనన పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. 21న ఎల్అండ్‌టి కార్మికులు వంతెన వంగినట్లు గమని ంచడంతో పాటు పిల్లర్‌లో పగుళ్లు కనిపించాయని, ఈ అంశంపై అన్ని కోణాల్లో క్షుణ్ణంగా దర్యాప్తు చేయాలని నీటిపారుదల శాఖ ఏఈ పోలీసులకు పిర్యాదు చేశారని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పి కిరణ్ ఖరే ఐపీఎస్ తెలిపారు. దీనిపై దర్యాప్తు చేసేందుకు పోలీసులు ప్రత్యేక బందాన్ని ఏర్పాటు చేశామని,. ఎఫ్ఎస్ఎల్ టీమ్‌లు, క్లూస్ టీమ్‌ల ద్వారా పోలీసులు ఆధారాలు సేకరి స్తున్నారని. ఈ నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ (ఎన్‌డీఎస్ఏ) నిపుణుల కమిటీ బ్యారేజీని పరిశీలిం చిందని, నిపుణుల కమిటీ నిర్ధారణ తర్వాత పోలీసులు ఓ నిర్ధారణకు రానున్నారని ఎస్పి తెలిపారు. నీటిపారుదల శాఖ ఇచ్చిన అభ్యర్థన మేరకు, భద్రతా సమస్య ప్రమాదాల నివారణ కోసం మెడిగడ్డ బ్రిడ్జి పై నుంచి రాక పోకలు నిలిపివేశామని ఎస్పి కిరణ్ ఖ రే పేర్కొన్నారు.

పంప్ హౌస్ ద్వారా నీటిని తోడేస్తే పూర్తిస్థాయిలో పరిశీలనకు అవకాశం

నవతెలంగాణ-మహదేవ్‌పూర్

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలంలోని మేడిగడ్డ బ్యారేజ్ పిల్లర్లుశనివారం కుంగిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో కన్నెపల్లి పంప్ హౌస్ ద్వారా నీటిని పూర్తిస్థాయిలో తోడి నీటి ప్రవాహం తగ్గి పూర్తి స్థాయిలో పరిశీలించే అవకాశం ఉంటుందని మేధావులు విశ్లేషకులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. లక్ష కోట్లతో నిర్మించిన ప్రతిష్టాత్మక ప్రాజెక్టు నిర్మించి ప్రారంభించిన స్వల్పకాలంలోనే కుంగిపోవడం ఆశ్చర్యానికి గురి చేస్తుందని దీనిపై రాబోయే రోజుల్లో ఎలాంటి ప్రమాదం చోటు చేసుకుంటుందోనని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు గత నాలుగు రోజులుగా లోతట్టు నది పరివాహక ప్రాంత ప్రజలు ఆందోళనకు గురవుతున్నారని ఇలాంటి పరిస్థితుల్లో ప్రజలకు స్పష్టమైన సమాచారం అందించాల్సిన బాధ్యత ప్రభుత్వం అధికారులపై ఉందని అభిప్రాయం వ్యక్తం అవుతుంది ఇది ఏమైనా ప్రజలకు సమాధానం చెప్పాల్సిన బాధ్యత అధికారులపై ఉంది.

మేడిగడ్డ ఘటన వెనుక సంఘ విద్రోహ శక్తులు ఉన్నాయి

నవతెలంగాణ-మహదేవ్‌పూర్

మేడిగడ్డ లక్ష్మి బ్యారేజ్‌లోని6, 7 మధ్య బ్లాక్ వద్ద మూడు పిల్లర్లు కుంగడంపై కేసు నమోదు చేసిన మహదేవ్‌పూర్ పోలీసులు పిల్లర్ కింద భారీ శబ్దం రావడంతో కుట్ర కోణం ఉందన్న అనుమానంతో ఫిర్యాదు చేశారు. అసెంబ్లీ ఎన్నికలకు కొద్ది రోజుల ముందు పిల్లర్లు కుంగటంపై కుట్ర ఉందన్న కోణంలో అనుమానాలు వ్యక్తం చేస్తున్న అధికారులు అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పబ్లిక్ ప్రాపర్టీ డ్యామేజ్ 3, 4 సెక్షన్లతో పాటు ఐపీసీ 427 కింద కేసు నమోదు కేసు విచారణకు ప్రత్యక టీమ్స్ ఏర్పాటు .చేసి దర్యాప్తు చేస్తున్నట్టు పోలీసులు తెలిపారు.

సంపూర్ణ మద్దతు చీఫ్‌విప్ దాస్యం వినయ్‌కే



నవతెలంగాణ-హన్మకొండ

వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో పశ్చిమ నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి దాస్యం వినయ్ భాస్కర్ కు సంపూర్ణ మద్దతు ఉంటుందని టెంపుల్ ట్రీ విల్లాస్ వాసులు ప్రకటించారు. మంగళవారం వరంగల్ పశ్చిమ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి దాస్యం వినయ్ భాస్కర్ కు న్యూ శాయంపేట టెంపుల్ ట్రీ విల్లాస్ వాసులు మరియు రెడ్డి సంఘం నాయకులు రానున్న అసెంబ్లీ ఎన్నికలలో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి వినయ్ భాస్కర్ గారిని భారీ మెజారిటీతో గెలిపిస్తామని మూకుమ్మడిగా వాగ్దానం చేసి వినయ్ భాస్కర్ గారికి హామీ ఇచ్చారు. తదనంతరం వినయ్ భాస్కర్ మాట్లాడుతూ తమ సంపూర్ణ మద్దతు ప్రకటించినందుకు కతజ్ఞతలు తెలుపుతూ రానున్న ఎన్నికల్లో తమవంతుగా కషిచేసి భారీ మెజారిటీకి దోహదపడాలని ఆశిస్తూ ఒక్కొక్కరు తమకు సాధ్యమైనంత వరకు బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివద్ధి ప్రచారం చేసి ఈ 35 రోజులు తనకు అండగా నిలిస్తే రానున్న ఐదు సంవత్సరాలు ఎల్లవేళలా మీకు మీకోసం కష్టపడతానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టెంపుల్ ట్రీ విల్లాస్ ప్రెసిడెంట్ రాజిరెడ్డి, సెక్రెటరీ మంత శ్రీనివాస్, కమిటీ మెంబెర్స్ ఏం.సహెూదరురెడ్డి, కరుణాకర్ రెడ్డి, సంపత్ రెడ్డి, వి.నరేందర్, మధుసూదన్ రావు తదితరులు పాల్గొన్నారు.

పేకాట స్థావరంపై పోలీసుల దాడి



నవతెలంగాణ-ఖానాపురం

మండలంలోని మనుబోతుల గడ్డ గ్రామ శివారులో పేకాట నిర్వహిస్తున్న స్థావరంపై పక్కా సమాచారంతో స్థానిక పోలీసులు ఎస్సై బొంగు మాధవ్ గౌడ్ ఆధ్వర్యంలో దాడులు నిర్వహించారు. పేకాట ఆడుతున్న సూర ఆరోగ్యం, సూర రాజు, శివరాత్రి మోహన్, శివరాత్రి సురేష్ వద్దనుండి 6320 నగదు స్వాధీనం చేసుకొని నలుగురు వ్యక్తులు వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రభుత్వ వ్యతిరేక చర్యలకు పాల్పడుతూ పేకటలో పాల్గొంటున్న ప్రతి ఒక్కరు పై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

పేకాటరాయుళ్ల అరెస్ట్



నవతెలంగాణ-ధర్మసాగర్

విశ్వసనీయ సమాచారం మేరకు మండలంలోని ముప్పారం గ్రామ శివారులో పేకాట ఆడుతున్నారన్న 9 మంది వ్యక్తులను అరెస్ట్ చేసినట్లు సిఐ శ్రీధర్ రావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. వారి వివరాల ప్రకారం కొందరు విశ్వాసనీయ సమాచారం మేరకు ముప్పారం గ్రామంలో పేకాట ఆడుతున్నారని సమాచారం తెలిసిందని, మా సిబ్బందితో హుటాహుటిన సంఘటన స్థావరానికి వెళ్లగా అక్కడ పేకాట ఆడుతున్న 9 మంది వ్యక్తులను పట్టుకున్నట్లు వారు తెలిపారు.వారి వద్ద నుండి 20991 నగదు రూపాయలను, 6 సెల్ ఫోన్లు,5 బైకులను స్వాధీనం చేసుకొని వారిపై కేసు నమోదు చేయడం జరిగిందని తెలిపారు. ఈ ఘటనలో చాకచక్యంగా వీధులు నిర్వహించిన పోలీస్ కానిస్టేబుల్స్ రాజేందర్, జన్ను రమేష్, సంపత్, ఇతర సిబ్బందిని వారు అభినందించారు.

ఘనంగా దాస్యం విజయభాస్కర్ జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-శాయంపేట

మండలంలోని పెద్దకొడపాకలోని రాజరాజేశ్వర ఆలయంలో మంగళవారం తెలంగాణ జాగృతి రాష్ట్రఉపాధ్యక్షులు దాస్యం విజయభాస్కర్ జన్మదిన వేడుకలను టీజేవై రాష్ట్ర కార్యదర్శి అమ్మఅశోక్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా రాజరాజేశ్వరాలయంలో, దుర్గామాత వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఇమ్మడిశెట్టి రవీందర్, కుక్కల గణేష్, ఆలయ ప్రధాన అర్చకులు అనుదీప్ శర్మ, తిరుపతి, రాజేందర్, మనోజ్, రమేష్, నవీన్, ప్రణయ్ పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణ బిల్లును పార్లమెంట్‌లో ప్రవేశపెట్టాలి

ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణమాదిగ



నవతెలంగాణ-వర్ధన్నపేట

ఎస్సీ వర్గీకరణ బిల్లును పార్లమెంట్లో ప్రవేశపెట్టి ఎస్సైలను ఏబిసిడి లు కావాలి ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ డిమాండ్ చేశారు. మంగళవారం వర్ధన్నపేట నియోజకవర్గ కేంద్రంలో వర్ధన్నపేట నియోజకవర్గ కేంద్రంలో ఎమ్మార్పీఎస్ గోలి సుధాకర్‌మాదిగ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశా నికి ముఖ్యఅతిథిగా మందకృష్ణ మాదిగ హాజరై మాట్లాడుతూ ఎస్సీల వర్గీకరణకు కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం పూర్తి బాధ్యత వహించాలని హెచ్చరించారు. ఒకవేళ బిజెపి ప్రభుత్వం వర్గీకరణ చేయకుంటే మాదిగల చేతిలో రాజకీయ సమాధి చేస్తాం అన్నారు. అదేక్రమంలో ప్రతిపక్ష పార్టీలైన కాంగ్రెస్ పార్టీ అధినేత రాహుల్ గాంధీ , రాష్ట్రంలో అధికారంలో ఉన్న కేసీఆర్ పూర్తిస్థాయిలో మద్దతు తెలిపి వర్గీకరణ సాధన కోసం ప్రయత్నం చేయకుంటే ఈ పార్టీలో కూడా రాజకీయంగా దెబ్బతిస్తామని హెచ్చరించారు. ప్రస్తుతం సుప్రీంకోర్టులో వర్గీకరణ సమస్య మీద ఏడు మంది జడ్జిలతో ధర్మాసనం వేయడం జరిగిందని చివరకు ఏది ఏమైనా ధర్మం మాదిగల వైపున ఉన్నదని సుప్రీంకోర్టులోకూడా మాదిగలకు అనుకూలంగా వర్గీకరణకు అనుకూలంగా తీర్పువచ్చే అవకాశం ఉందన్నారు. ఇలాంటి కీలకమైన సమయంలో మాదిగలందరూ ఐక్యతతో ఉండాలని పిలుపునిచ్చారు. ఇదేక్రమంలో నవంబర్ రెండో వారంలో హైదరాబాదులో జరిగే మాదిగల విశ్వరూప బహిరంగ సభకు లక్షలాదిమంది మాదిగలు, ఇతర ఉపకులాల ప్రజలు హాజరై కేంద్ర ప్రభుత్వంతో తాడోపేడో తేల్చుకోవాలన్నారు. ఈ సమావేశంలో రాజశేఖర్‌మాదిగ, బిర్రు మహేందర్‌మాదిగ, బొడ్డు దయాకర్ మాదిగ, మంద రాజు మాదిగ, మాసాని గోపాల్ మాదిగ, కొయ్యడ మల్లేష్ మాదిగ, డాక్టర్ సంకినేని వెంకట్ మాదిగ, కల్లపల్లి ప్రణతి మాదిగ, పీర్ల కుమార్ మావయ్య, కడుగుల విజయ , బిర్రు యామని రాధిక, జన్ను మధుకర్, ఈసంపల్లి రాజు, సాతల రమేష్, తాళ్ల రమేష్, బిర్రు గోపాల్. తదితరులు పాల్గొన్నారు.



పోలీస్ స్టేషన్లో ఆయుధపూజ



నవతెలంగాణ-దామెర

దసరా వేడుకలను పురస్కరించుకొని దామెర పోలీస్ స్టేషన్లో ఎస్సై ముత్యం రాజేందర్ ఆధ్వర్యంలో వేద పండితుల సమక్షంలోఆయుధ పూజ వాహన పూజను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు. కేంద్ర బలగాల కవాతు మంగళవారం దామెర మండల కేంద్రంలోని దామెరతోపాటు ఊరుగొండ గ్రామాలలో శాసనసభ ఎన్నికల నేపథ్యంలో కేంద్ర బలగాల తో కవాతు నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో పరకాల ఏసీపీ కిషోర్ కుమార్, సిఐ మల్లేష్, ఎస్సై ముత్యం రాజేందర్, కేంద్రబల గాల కమాండెంట్ తదితరులు పాల్గొన్నారు.

చెన్నారావుపేట : విజయదశమి అంటేనే విజయమని మండల ప్రజలకు శుభాకాంక్షలు తెలిపిన ఎస్సై తోట మహేందర్. మంగళవారం మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషన్ కార్యాలయంలో ఆయుధాలకు మరియు పోలీసు వాహనాలకు, జమ్మి చెట్టు వద్ద ఎస్సై తోట మహేందర్ సిబ్బందితో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, ఎన్నికల సందర్భంగా ఫిర్యాదులు ఎలాచేయాలనే అంశములపై క్షేత్రస్థాయిలో ప్రజలు అవగాహన కలిగి ఉండాలని , ఓటరుగా నమోదైన ప్రతి ఒక్కరు నైతిక బాధ్యతగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు.

ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

సిద్ధాపురంలో గీత కార్మికుడు మృతి

నవతెలంగాణ-హసన్‌పర్తి



మండలంలోని సిద్ధాపురంలో గీత కార్మికుడు కొక్కిస రమేష్ (35) ప్రమాద వశాత్తు ద్విచక్ర వాహనంపై నుంచి కింద పడి మృతి చెందినట్టు ఇన్ స్పెక్టర్ తుమ్మ గోపి తెలిపారు. ఇన్ స్పెక్టర్ కథనం ప్రకారం... సిద్ధాపురం గ్రామానికి చెందిన కొక్కిస రమేష్ (35) అనే గీత కార్మికుడు కల్లు అమ్ముకొని కుటుంబాన్ని పోషించుకునేవాడు. మంగళవారం రోజువారీ కార్యక్రమంలో భాగంగానే సిద్ధాపురం శివారులోని తాటి వనానికి వెళ్లి పనులు ముగించుకొని తన ద్విచక్రవాహనంపై తిరిగి వస్తున్నాడు. ఈ క్రమంలో ఊరు శివారులో తన ద్విచక్రవాహనం అదుపుతప్పి కిందపడడంతో గాయాలయ్యాయి. స్థానికులు చికిత్స నిమిత్తం ఎంజీఎంకు తరలించగా అప్పటికే మతి చెందినట్లు వైద్యులు తెలిపారు. మృతుడి భార్య స్వప్న ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి పోస్టుమార్టం అనంతరం మతదేహాన్ని కుటుంబసభ్యులకు అప్పగించినట్లు సీఐ తెలిపారు.

సిద్ధాపురం బెల్ట్‌షాపులో పోలీసు దాడులు

అక్రమ మద్యం పట్టివేత



నవతెలంగాణ-హసన్ పర్తి

మండలంలోని సిద్ధాపూర్ లోని ఓ బెల్ట్ షాపుపై హసన్ పర్తి ఎస్సై కందాల అశోక్ పోలీసు సిబ్బందితో కలిసి దాడి చేసి అక్రమంగా ఇంట్లో నిలువ చేసిన 19 బీర్లను స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేశారు. వివరాల్లోకి వెళితే.. సిద్ధాపురం గ్రామానికి చెందిన తాబెటి సాంబయ్య గ్రామంలో బెల్టు షాపు నిర్వహిస్తున్నట్లు పక్కా సమాచారం మేరకు ఇన్ స్పెక్టర్ తుమ్మ గోపి ఆదేశాల మేరకు ఎస్సై అశోక్ పోలీసు సిబ్బందితో దాడులు నిర్వహించారు. ఈ దాడిలో ఎన్నికల కోడ్ అమలులో ఉండగా నిబంధనలకు విరుద్ధంగా అక్రమంగా 19 బీరు సీసాలు నిల్వ ఉన్నాయి. వాటిని స్వాధీనం చేసుకొని సీజ్ చేసి కేసు నమోదు చేసినట్లు ఇన్ స్పెక్టర్ తుమ్మ గోపి తెలిపారు.

కాళేశ్వరంలో దేవస్థానంలో దసరా వేడుకలు

నవతెలంగాణ-మహదేవ్‌పూర్

మహదేవ్‌పూర్‌మండలంలోని కాళేశ్వర దేవస్థానంలో దసరా వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం దేవస్థానం కార్య నిర్వహణ అధికారితో పాటు అధికారులు, సర్పంచ్, వసంత మోహన్ రెడ్డి, ఎంపిటిసి మమతా నాగరాజు, దేవస్థానం పాలకవర్గ సభ్యులు, గ్రామస్తులు, దేవస్థానం సిబ్బంది పాల్గొన్నారు.



యువత ఆటపాటల్లో రాణించాలి

నవతెలంగాణ-మల్హర్ రావు

యువత ఆటపాటల్లో రాణించాలని మండల వైస్ ఎంపిపి బడితేల స్వరూప రాజయ్య అన్నారు. దసరా ఉత్సవాలు పురస్కరించుకుని మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీదర్ బాబు,శ్రీపాద ట్రస్ట్ చైర్మన్ దుద్దిళ్ల శ్రీనుబాబు ఆదేశాల మేరకు మంగళవారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బడితేల రాజయ్య ఆధ్వర్యంలో మండలంలోని రుద్రారం గ్రామంలో యువతకు శ్రీపాద ట్రస్ట్ పేరిట గ్రామస్థాయి క్రికెట్ టోర్నీ నిర్వహించారు. ఈ ఫోటీల్లో గెలుపొందిన వారికి ప్రథమ బహుమతి రూ.3,016 ద్వితీయ బహుమతి రూ.1016 నగదు అందజేశారు.

ఈ కార్యక్రమంలో సింగిల్ విండో డైరెక్టర్ సంగ్గెం రమేష్, కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షుడు భోగే మల్లయ్య, గట్టయ్య, బుచ్చయ్య పాల్గొన్నారు.



సమాజంలో ఎల్లప్పుడూ ధర్మం మాత్రమే గెలుస్తుంది

- ప్రపంచానికి మార్గనిర్దేశ్యం చేసే శక్తిగా ఎదిగిన భారత్
- రిటైర్డ్ ప్రొఫెసర్, ప్రముఖ సామాజిక, సాహితీవేత్త గిరిజామనోహర్ బాబు
- ములుగులో వైభవంగా రావణాసురవధ
- వేలాదిగా తరలివచ్చిన జనం

నవతెలంగాణ-ములుగు

విజయదశమి అంటేనే విజయానికి చిహ్నమని, సమాజంలో ఎల్లప్పుడు ధర్మం మాత్రమే విజయం సాధిస్తుందని రిటైర్డ్? ప్రొఫెసర్?, ప్రముఖ సామాజిక, సాహితీ, విద్యావేత్త గన్నమరాజు గిరిజామనోహర్? బాబు అన్నారు. సనాతన ధర్మం ద్వారా జ్ఞానాన్ని పంచిన నేల అయిన భారతదేశం ఇప్పుడు ప్రపంచానికి మార్గనిర్దేశ్యం చేస్తోందని కొనియడారు. ధర్మజాగరణ ఉత్సవ కమిటీ అధ్యక్షుడు గంద్రకోట కుమార్? ఆధ్వర్యంలో విజయదశమి(దసరా) పర్వదినాన్ని పురస్కరించుకొని సోమవారం ములుగులోని సాధన స్కూల్? సమీపంలో నిర్వహించిన రావణాసురవధ కార్యక్రమానికి గిరిజనా మనోహర్ బాబు ముఖ్య వ్యక్తగా హాజరయ్యారు. సుమారు 10వేల మంది హాజరైన ఈ కార్యక్రమంలో చిన్నారుల సాంస్కృతిక, జానపద నత్యాలు, జబర్దస్త్? నటుడు ఈలపీట ఈశ్వర్?, ప్రభాకర్? బందంతో మిమిక్రీ, సినీ గేయాలు, మల్లెపందిరి, నాగుపాము బుసకొట్టుట లాంటి అద్భుతమైన ఫైర్ వర్క్స్ లాంటి కార్యక్రమాలు అలరించాయి. ఈ సందర్భంగా సాహితీవేత్త గిరిజామనోహర్? బాబు మాట్లాడుతూ రావణాసురవధ కార్యక్రమం ఒక వ్యక్తిని చంపడం కాదని, వ్యక్తిలోని చెడును సంహరించి ప్రజలకు సందేహం ఇచ్చే గొప్ప కార్యమన్నారు. భారతదేశం ఎందరో పుణ్యపురుషులు, రుషులు, మహర్షులు నడిచిన నేల అని, ధర్మం కోసం పోరాటం చేసిన భారతమాత వారసులమన్నారు. ఎదుటి వ్యక్తి ఎంతటి బలవంతుడైనా ధర్మం ముందు తలవంచాల్సిందేనన్నారు. అందుకు ఉదాహరణ రామాయణ గాథ అని పేర్కొన్నారు. అధర్మం, అన్యాయాలను సమాజం నుంచి పారద్రోలిన చరిత్ర శ్రీరామచంద్రుడిది అన్నారు. రామాయణంలో వనవాసం ఏలిన రాముడు అడవుల్లో గిరిజనుల సహకారం తీసుకోవడం, చెడుపై విజయం సాధించడం లాంటి ఘట్టాలు ఎన్నో ఉన్నాయన్నారు. వేదాలు, ఉపనిషత్తులు, రామాయణం, మహాభారతం, ప్రతీ ఒక్కదాని సారాంశం ధర్మాన్ని ఆచరించడమేనని స్పష్టం చేశారు. తల్లిదండ్రులు తమ పిల్లలకు చిన్నప్పటి నుంచే మంచి, చెడులకు వ్యత్యాసాన్ని తెలపాలని అప్పుడే సమాజంలో నేరాలు తగ్గుముఖం పడుతాయన్నారు. కష్టం వచ్చినప్పుడు ఎదుర్కొనే మానసిక ధైర్యాన్ని అలవాటు చేయాలన్నారు. పురాణాల ద్వారా ఎంతో నేర్చుకోవచ్చని, ములుగు ప్రాంతంలో ఇంత గొప్ప కార్యక్రమం నిర్వహించి వేలాదిమందికి సన్మార్గం గురించి చాటిచెప్పడంపట్ల కమిటీ సభ్యులను అభినందించారు.



- విద్యార్థులు, యువత సన్మార్గంలో నడవాలి : సీఐ రంజిత్ కుమార్

సమాజంలో చెడును దరిచేరనీయకుండా విద్యార్తులు, యువత సన్మార్గంలో నడవాలని ములుగు సీఐ మేకల రంజిత్ కుమార్? సూచించారు. చరిత్రను గుర్తిస్తూ మంచి కోసం పాటుపడాలన్నారు. తల్లిదండ్రులు వారి పిల్లలకు చిన్ననాటి నుంచి మంచిని అలవాటు చేయాలన్నారు. వ్యక్తులు, వ్యవస్థపట్ల అవగాహన కల్పించాలని, దాని ద్వారా సమాజంలో మంచి మార్పులు వస్తాయని పేర్కొన్నారు. అనంతరం రావణ బొమ్మకు ముఖ్య వక్త, అథితులు నిప్పు పెట్టి వధ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మల్లంపల్లి మండలం ఏర్పాటుకోసం ఉద్యమం చేసిన గోల్కొండ రాజు, ఎడ్ల అనిల్ రెడ్డి, గాజు అజయ్, వనపాకల దిలీప్, పొనుగోటి రవి, జింక వేణు, చిమ్మని నరేష్, బక్కి నాగరాజు, బలుగు గణేష్, చిల్ల వినోద్?, తోటకూరి శ్రీకాంత్ తదితరులను ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎస్సైలు టి.వెంకటేశ్వర్, హరికష్ణ, తాజోద్దీన్, రావణాసురవధ ఉత్సవ కమిటీ అధ్యక్షుడు గంద్రకోట కుమార్, స్వాగత నిర్మాణ కమిటీ సభ్యులు సైకం శ్రీకాంత్‌రెడ్డి, సుంకరి రవి, కనుకుల చంద్రారెడ్డి, గంగిశెట్టి శ్రీనివాస్, బీస రమేష్, చింతనిప్పుల భిక్షపతి, సల్లగొండ పద్మాకర్ రెడ్డి, శీలం మధు, గంద్రకోట రవీందర్, పెట్టెం రాజు, సముద్రాల రఘు, బోగినేని వెంగయ్య, తుమ్మ పిచ్చిరెడ్డి, వేల్పూరి సత్యం, కొమురవెళ్లి హరినాథ్, ఇమ్మడి ఓదెలు, బుర్ర జనార్ధన్?, మందల వెంకటరమణారెడ్డి, కన్నోజు సునీల్ కుమార్, సత్తు రామనాథం, భూక్య జంపన్న, మోహన్, సిద్ధగోపాల్ రెడ్డి, ఉత్సవ కమిటీ సభ్యులు చెలుమల్ల రాజేందర్, సుతారి సతీష్, నగరపు రమేష్, గాదం దేవేందర్?, సానికొమ్ము శ్రీనాథ్ రెడ్డి, అనుముల సురేష్, కొత్త సురేందర్, ఓడ రాజు, పాద్య చంటి, మేడుదుల మమన్, శ్రీతన్, లకావత్ రాజ్‌కుమార్, కల్లెపెల్లి ప్రవీణ్, భూక్య కళ్యాణ్ నాయక్, భూక్య సుధీర్, పోరిక జశ్వంత్, ఉప్పుల శ్రీకాంత్, కొండబోయిన చందు, నూనావత్ రాజశేఖర్, గుండెబోయిన రమేష్, భూమ నరేష్, రవిరెడ్డి, నూనె శ్రీనాథ్, మాదరి జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.

దుర్గమ్మా నీ చల్లని చూపులతో గ్రామం సుభిక్షంగా ఉండాలి



నవతెలంగాణ-మహదేవ్‌పూర్

మహాదేవపూర్ గ్రామంలో విజయదశమి – దసరా ఉత్సవం గ్రామ సర్పంచ్ శ్రీపతిబాపు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.గ్రామ పెద్దలతో కలిసి కూరగాయల మార్కెట్ ప్రాంగణంలో దుర్గాదేవి చిత్రపటానికి ప్రత్యేక పూజలు చేసి, ఏటా పిల్లలతో మంగళవాయిద్యాలు భజా బజంత్రీలు,పంబాలోల్ల లెల్లారే లెల్లాయి డుబ్బు శబ్దాల నడుమ ఊరేగింపుగా బయలుదేరి శ్రీ ఉమామహేశ్వర ఆలయంలో జమ్మి పూజలు చేశారు.గడి హనుమాన్ ఆలయంలో ప్రత్యేక పూజలు, బొడ్రాయి, గడి మైసమ్మ వద్ద మొక్కులు చెల్లించి ఉత్సవ జెండా ఎగురవేశారు.గ్రామ ప్రజల ఇలవేల్పు మందరగిరి శ్రీ వేంకటేశ్వరస్వామి వారికి గ్రామ పొలిమేరలో ఆలయ పూజారి తిరునగిరి నవీన్ చార్యులు నిర్వహించిన శమీ పూజలో సర్పంచ్ శ్రీపతి బాపు పాల్గొన్నారు.అనంతరం జమ్మి ఆకులు బంగారంలా ఒకరికి ఒకరు ఇచ్చుకుంటూ దసరా శుభాకాంక్షలు తెలుపుకున్నారు. స్వామి వారు గడి మైసమ్మ ప్రాంగణంలోకి రాగానే విజయోత్సవానికి సంకేతంగా బాణా సంచా కాల్చి తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు.చేపట్టిన కార్యాల్లో విజయాలు చేకూర్చే శక్తిని ప్రసాదించాలని,మీ చల్లని చూపులతో గ్రామం సుభిక్షంగా ఉండేలా చూడాలని శ్రీ దేవి దుర్గమ్మ ను సర్పంచ్ శ్రీపతిబాపు వేడుకున్నారు.

దుర్గుణాలు నిర్మూలించే శక్తి జమ్మి లో ఉందని ప్రజల విశ్వాసంగా ,తమ్మి ఆకులు బంగారంలా ఇచ్చిపుచ్చుకోవడం ఆనవాయితీగా వస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సల్మాన్ ఖాన్ మరియు పంచాయతీ పాలకవర్గ సభ్యులు,గ్రామ పెద్దలు,నాయకులు,యువత,మహిళలు,చిన్నారులు దసరా ఉత్సవ ఘట్టం ను కనులారా తిలకించారు.

ఓసిపిలో ఏఎమ్మార్ సిఎండి మహేశ్వర్ రెడ్డి ప్రత్యేక పూజలు



నవతెలంగాణ-మల్హర్ రావు

దేవీ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా విజయదశమి సందర్భంగా తాడిచెర్ల ఓసిపి బ్లాక్-1లో నోగ్గు తవ్వకాలు చేపట్టిన ఏఎమ్మార్ సిఎండి మహేశ్వర్ రెడ్డి దంపతులు దుర్గామాత వద్ద ప్రత్యేక పూజలు, హెూమాలు నిర్వహించారు.ఈ సందర్భంగా వేద పండితుల మంత్రోచ్చారణాల నడుమ దుర్గామాతకు పూజలు, అభిషేకాలు నిర్వహించారు. అనంతరం నిర్వహించిన హెూమం దుర్గామాత శరణు ఘోషతో ఆలయ ఆవరణం భక్తులు ఉద్యోగులు, కార్మికుల, అధికారులతో మారు మ్రోగింది. అనంతరం నిర్వహించిన మహా అన్నదాన కార్యక్రమంలో భక్తులు, ఉద్యోగులు, కార్మికుల, అధికారులు పాల్గొన్నారు. కార్మికుల సంక్షేమానికి పూజలు, హెూమాలు నిర్వహించినట్లు ఏఎమ్ఆర్ అధికారులు తెలిపారు. ఓసి ఆవరణంలోని సమూహ దేవాలయాల వద్ద ఏర్పాటు చేసిన దుర్గామాత వద్ద నవరాత్రి పూజలు అట్టహాసంగాసాగాయి. దుర్గామాత ప్రతిష్ఠాపన రోజు ఏఎంఆర్ అధినేత మహేశ్వర్ రెడ్డి దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఏఎమ్మార్ వైస్ ప్రెసిడెంట్ ప్రభాకర్ రెడ్డి, సీనియర్ జనరల్ మేనేజర్ చంద్రమౌళి, సేఫ్టీ ఆఫీసర్ సురేష్ బాబు, డీజీఎంలు విశ్వప్రసాద్, రవికుమార్ లతోపాటు అధిక సంఖ్యలో అధికారులు, భక్తులు, ఉద్యోగులు,సూపర్వైజర్లు, కార్మికులు పాల్గొన్నారు.

తాడ్వాయిలో పోలీసుల ఆయుధపూజ..

నవతెలంగాణ -తాడ్వాయి



ములుగు జిల్లా తాడ్వాయి పోలీస్ స్టేషన్ లో ఆయుధ పూజలు నిర్వహించారు. విజయదశమి పండుగను పురస్కరించుకుని వ్యాపా రస్తులు, ఉద్యోగస్తులు, ఇతర వత్తి పనివారంతా తాము ఉపయో గించే పని ముట్లను, యంత్రాలను, వాహనాలను శుభ్రం చేసుకుని ఆయుధ పూజలు చేయడం ఆనవాయితీగా వస్తోంది. ఇలా చేయటం వల్ల దోష నివారణ జరిగి చేసే పనులు విజయవంతం అవుతాయని విశ్వసిస్తుంటారు. అందులో భాగంగా విజయదశమి పండుగను పురస్కరించుకొని తాడ్వాయి స్టేషన్ లో ఉపయోగించే తుపాకులు వాహనాలకు ఎస్సై ఓంకార్ యాదవ్ పోలీసులు అప్పల రమేష్, జాజా సాంబయ్య, చింత నారాయణ పోలీస్ అధికారులు మహిళా పోలీసులు సాంప్రదాయ బద్ధంగా ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఎస్సై ఓంకార్ యాదవ్ మాట్లాడారు. విజయదశమి రోజును ఏ కార్యక్రమం చేపట్టినా దేవుడి ఆశీస్సులు ఉంటాయని, కత్తి మీద సాము లాంటి వత్తిలో ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ పోలీసులు సేవలు అందిస్తున్నారని ఆయన అన్నారు. పోలీస్ స్టేషన్లు ఆధునిక దేవాలయాలుగా మారాలని, ఎవరు సహాయం కోసం వచ్చినా పోలీసులు వారికి జాతి మత కుల వివక్ష లేకుండా సహాయం చేయాలని పోలీసు సిబ్బందికి ఎస్సై గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో ఏఎస్సై, కానిస్టేబుల్స్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

భూపాలపల్లి ఎమ్మెల్యే బరిలో ఆర్ఎంపీ వైద్యులు

నవతెలంగాణ-మల్హర్ రావు

రాజకీయాల్లో నూతన మలుపులు సంతరించుకుంటున్నాయి. రాజకీయ నాయకులు ఎన్ని ఎత్తుగడలు వేసిన ప్రజల మనుషులను మాత్రం అంచనా వేయలేకపోతున్నారు.వారు చేసిన పనులు,చేష్టలను దృష్టిలో ఉంచుకొని తగిన గుణపాఠం చెప్పేందుకు అవకాశం కోసం సిద్ధంగా ఉన్నారు.అదే తరుణంలో నియోజక వర్గంలో ఉన్న ఆర్ఎంపీ పీఎంపి వైద్యులు సైతం మాట తప్పిన నాయకుని ఓటమికై కంకణం కట్టుకున్నట్లు సమాచారం. ఎన్నికల సమయంలో ఆర్ఎంపి పిఎంపి వెల్ఫేర్ అసోసియేషన్ జయశంకర్ భూపాలపల్లి జిల్లా సంఘానికి స్థలాన్ని కేటాయించి కమిటీ హాల్ నిర్మించి ఇస్తానని మాట ఇచ్చిన నాయకుడు ఎన్నికల్లో గెలిచాక ఇచ్చిన మాటకై అడగడానికి వెళ్లిన ఆర్ఎంపి వైద్యులను అవమానించి పంపారని ఆవేదన వ్యక్తం చేశారు.కనీసం మర్యాద చూపని చిత్తశుద్ధి లేని నాయకుల తంతుపై ఇటీవల కొడవటంచలో సమావేశమైన గ్రామీణ వైద్యులు ఏకగ్రీవంగా ఒక నిర్ణయానికి వచ్చి ఒక అభ్యర్థిని ఎన్నుకొని ఆర్ఎంపీల సత్తాను చూపెట్టేందుకు నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం.మరో పక్షం రోజుల్లో జిల్లా కేంద్రంగా ఆర్ఎంపీ ల మహసభ జరిపి అభ్యర్థిని ప్రకటించే అవకాశం ఉంది.ఏది ఏమైనా రాష్ట్ర రాజకీయాల్లో ఆర్ఎంపీల పాత్ర కీలకం. గ్రామీణ ప్రాంత ప్రజల్లో ఆర్ఎంపీలపై విశ్వాసం ఎక్కువ. ఆర్ఎంపీలు ఏకమై ఒక అభ్యర్థికి సపోర్ట్ చేసినా కనీసం యాభైవేల ఓటర్లను ప్రభావితం చేయగలరన్నది అభ్యర్థులు సైతం ఎరిగిన సత్యం.

బీఆర్ఎస్ నుండి కాంగ్రెస్‌లోకి భారీగా చేరికలు

నవతెలంగాణ-రేగొండ

కొత్తపల్లిగోరి మండలం వెంకటేశ్వర్లపల్లి, సుల్తాన్ పూర్ గ్రామాల నుండి బిఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలోకి సుమారు 250 మంది కార్యకర్తలు కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. వెంకటేశ్వర పల్లి గ్రామానికి చెందిన టిఆర్ఎస్ పార్టీ మాజీ సర్పంచు నాండ్రె రాజయ్య, కాంగ్రెస్ పార్టీలోకి చేరగా గండ్ర సత్యనారాయణ రావు ఆయనకు కాంగ్రెస్ పార్టీ కండువప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఆయనతోపాటు వెంకటేశ్వరపల్లి పల్లి గ్రామంలోనికాంగ్రెస్ గ్రామ కమిటీల ఆధ్వర్యంలో రెండు గ్రామాల మాజీ ప్రజా ప్రతినిధులు, యూత్ నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరిన వారికి గణపురం మండలంలోని చెల్పూరు గ్రామంలోని లక్కం జయచంద్ర గార్డెన్స్ లో కండువా కప్పి ఆహ్వానించిన గండ్ర సత్యనారాయణ రావు పార్టీలోకి ఆహ్వానించారు. టిఆర్ఎస్ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరిన వారు గ్రామ మాజీ సర్పంచ్ రాజయ్య, మొగిలి , దైనంపల్లి వెంకన్న, పల్లెబోయిన కుమార్, గాజే వీరన్న, కాడవేన ఎర్రకొమురు, ఒరంగంటి రాజన్న, కాడవేన ఐలయ్య, బీస సాంబయ్య, బండారి శ్రీనివాస్, పల్లెబోయిన విజేందర్, ఇప్ప రమేష్, బానోతు రాజు నాయక్, పాలకుర్తి తిరుపతి, బానోతు మొగిలి బానోతు సూర్యనాయక్, బైరపాక రాజు, మార్త రాజు, బీస రవి, బానోత్ రవీందర్, బొంతల రాజు, పోగు చిరంజీవి, కాడవేన నవీన్, కాడవేన లక్ష్మణ్, దువ్వ బిక్షపతి, బోడ పాపయ్య, వేముల తిరుపతి తదితరులు కాంగ్రెస్ పార్టీలోకి చేరారు.సుల్తాన్ పూర్ గ్రామం నుండి.గంధం కష్ణారావు మాజీ సర్పంచ్, ఒరంగంటి రాజేందర్ , గట్టు బిక్షపతి, ఓరుగంటి వెంకటేష్, అంబాల కుమారస్వామి, గాజర్ల రామస్వామి, ఓరుగంటి బిక్షపతి, ముక్కెర సాంబయ్య, మార్క వీరస్వామి, వేముల మల్లయ్య, బొంగు రవి, పులి శివకష్ణ, అంబాల శ్రీరామ్, మార్క నాగరాజు, మంద శశి, కోడూరు సన్నీ, మార్క గౌతమ్, గండు సిద్ధార్థ తో పాటు మరికొందరు చేరారు. వీరందరికీ గండ్ర సత్యనారాయణ రావు గారు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కాంగ్రెస్ కుటుంబంలోకి చేరిన వారికి ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ, కంటికి రెప్పలా కాపాడుకుంటానని తెలిపారు. కాగా, భూపాలపల్లి లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరడం ఖాయమని, అత్యధిక మెజారిటీతో గెలిపించుకుంటామని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి రేగొండ మండల మాజీ జడ్పిటిసి పత్తి వినోద- ప్రభాకర్, జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి దూడపాక శంకర్, ముఖ్య నాయకులు సూర బాబురావు, చిగురుమామిడి కుమారస్వామి, కాశెట్టి రాజయ్య, పత్తి తిరుపతి, బోయిని వినోద్, బోయిని కుమారస్వామి, కాడవేన యుగెంధర్, రెండు గ్రామాల అధ్యక్షులు కాడవేన వెంకటేష్, కానుగుల తిరుపతి, సుల్తాన్పూర్ గ్రామ యూత్ నాయకుడు మంద శివ తో పాటు పలువురు నాయకులు ఉన్నారు.



గర్భ గౌరీ ఆలయ సన్నిధిలో శ్రీ దుర్గా దేవీ ఉద్వాసన పూజలు



నవతెలంగాణ-మహదేవ్‌పూర్

మహాదేవపూర్ మండల కేంద్రంలో గర్భగౌరీ సేవా సంస్థాన్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో దసరా శరన్నవరాత్రులు సందర్భంగా పురోహితులు మాడుగుల చెంద్రశేఖర్ శర్మ ఆధ్వర్యంలో విశేష పూజలు అందుకున్న శ్రీ దుర్గా దేవి అమ్మ వారి ఉద్వాసన పూజల్లో కాళేశ్వరం దేవస్థానం ఛైర్మెన్ లింగంపల్లి శ్రీనివాసరావు,సర్పంచ్ శ్రీపతిబాపు పాల్గొన్నారు.గర్భ గౌరీ అమ్మ వారి దేవాలయ నిర్మాణ సంకల్పంతో అమ్మ వారి పూజలు చేయడం జరిగిందని, వచ్చే ఏడూ దసరా నాటికి విగ్రహ ప్రతిష్టాపన చేసుకొని దేవాలయంలోనే అమ్మ వారిని నెలకొల్పడానికి సంకల్పం తీసుకుందామని పురోహితులు చంద్ర శేఖర్ శర్మ అన్నారు.కాళేశ్వరం వెళ్లే దారిలో ఈ దేవాలయం నిర్మాణం చేయాలని సంకల్పించడం గొప్ప విషయమని,ఈ దేవాలయం పూర్తయితే పర్యాటకులను విశేషంగా ఆకర్షిస్తోందని,గొప్ప క్షేత్రంగా రాణిస్తుందని దేవస్థాన ఛైర్మెన్ లింగంపల్లి శ్రీనివాసరావు అన్నారు.గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం వెల్లివిరిసేలా,సంతానం ఇచ్చే తల్లీ గర్భ గౌరీ మాత దేవాలయం నిర్మాణం చేసుకుందామని,ఈ దేవాలయం పూర్తి చేయడానికి మా సహకారం ఉంటుందని సర్పంచ్ శ్రీపతిబాపు అన్నారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు మోటం వెంకటేశ్వర్లు,మెరుగు లక్ష్మణ్,పోత రామకష్ణ,మెరుగు నరసింహ స్వామీ, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

మైనార్టీ సెల్ మండల, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులకు ఘన సన్మానం

నవతెలంగాణ-మహదేవ్‌పూర్



జిల్లా మైనార్టీ సెల్ అధ్వర్యంలో మంగళవారం మండల కేంద్రంలో మైనార్టీ సెల్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అశ్రార్ ఖురేషి మైనార్టీ సెల్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు అజాస్ అహ్మద్ లకి సన్మానించారు. జిల్లా మైనార్టీ సెల్ ఉపాధ్యక్షులు ఇర్షాద్ భాయ్ ప్రధాన కార్యదర్శి సలాఒద్దిన్‌లు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం, శ్రీధర్ బాబురని అత్యధిక మెజారిటీతో గెలిపించడమే లక్ష్యంగా కృషి చేయాలని అన్నారుఅనంతరం అశ్రార్ ఖురేషి మరియు అజాస్ అహ్మద్ మాట్లాడుతూ మాపై నమ్మకంతో మమ్మల్ని నియమించిన ఏఐసీసీ సెక్రెటరీ, మాజీ మంత్రివర్యులు ,మంథని శాసనసభ సభ్యులు దుద్దిల్ల శ్రీధర్ బాబు, శ్రీను బాబు, జయశంకర్ భూపాలపల్లి కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు ఐత ప్రకాష్ రెడ్డి , భూపాలపల్లి జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు అబ్దుల్ ఫాజిల్ గారికి మా ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ గుడాల అరుణ శ్రీనివాస్, ఎంపీపీ రాణి భాయ్ రామరావు, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కటకం అశోక్, జిల్లా మైనార్టీ సెల్ ఉపాధ్యక్షులు ఇర్షాద్, ప్రధాన కార్యదర్శి సలాఒద్దిన్,కార్యదర్శి గాయాజ్ ఖాన్, మండల యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ముక్తేష్, టౌన్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు నయింఒద్దిన్,ఎంపీటీసీ అకుతోట సుధాకర్, సీనియర్ నాయకులు వామన్ రావు, వరప్రసాద్, శివరాజ్, రహమాన్,జావిద్, యువ నాయకులు ఇంతియాజ్, రావుఫ్, హాఖిమ్, ఉబెద్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా దసరా వేడుకలు

నవతెలంగాణ-రేగొండ

మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో సోమవారం ప్రజలు దసరా వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. మండల కేంద్రంలోని గ్రామ సర్పంచ్ ఏడు నూతల నిషిద్ధర్‌రెడ్డి ఆధ్వర్యంలో ప్రజలు దసరా వేడుకలను నిర్వహించుకున్నారు. వేడుకల్లో వివిధ కుల సంఘాల పెద్దలు నాయకులు అధికసంఖ్యలో పాల్గొని దసరా వేడుకలను విజయవంతంగా నిర్వహించుకు న్నారు.

మల్హర్ రావు:

విజయదశమి దసరా పండుగను పురస్కరించుకుని మండలంలోని అన్ని గ్రామాల్లో ఘనంగా దసరా వేడుకలు అన్ని వర్గాల ప్రజలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో మండల ఎంపిపి చింతలపల్లి మల్హర్ రావు,వైస్ ఎంపిపి బడితేల స్వరూప రాజయ్య, ఆయా గ్రామాల సర్పంచ్ లు,ఎంపిటిసి సభ్యులు,ఆయా రాజకీయ పార్టీల నాయకులు పాల్గొన్నారు.చెడుపై మంచి విజయం జరిగిన నేపథ్యంలో మనం జరుపుకునే విజయదశమి వేడుకలు ప్రతి ఒక్కరి దశ మార్చేలా ఉండాలని ఈ సందర్భంగా ఎంపిపి కోరారు.

మృతుని కుటుంబానికి పరామర్శ

నవతెలంగాణ-గణపురం

మండలంలోని బుద్దారం గ్రామానికి చెందిన పెరుమాండ్ల సారయ్య అనారోగ్యంతో మరణించగా మంగళవారం బి ఆర్ ఎస్ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు మోతే కరుణాకర్‌రెడ్డి వారిపార్థివ దేహానికి నివాళులు అర్పించి,వారి కుటుంబ సభ్యులను పరామర్శించి,తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. వారి వెంట గ్రామశాఖ అధ్యక్షులు అంబటిపల్లి సంపత్‌రావు, నాయకులు అమరాజు తిరుపతి, కొంతం గణపతిచెలమల్ల మొగిలి, నల్లబెల్లి రవీందర్ రావు, అచ్చునూరి సంపత్,కట్ల పవన్,దైద రంజిత్,జానపట్ల భాస్కర్,హాఫీజ్ తదితరులు ఉన్నారు.

బీఎస్పీతోనే బీసీలకు న్యాయం



నవతెలంగాణ-మల్హర్ రావు

బహుజన్ సమాజ్ పార్టీతోనే బీసీలకు న్యాయం జరుగుతుందని బిఎస్పీ మంథని నియోజకవర్గం ఇంచార్జి అట్టెం రమేష్ అన్నారు.మంగళవారం మండల కేంద్రమైన తాడిచెర్లలో ముదిరాజ్ కులస్తులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా బీసీలకు బహుజన సమాజ్ పార్టీతోనే అన్నివిధాలా న్యాయం జరుగుతుందన్నారు.ఇందుకు ముదిరాజ్ కులస్తులు బిఎస్పీ పార్టీకి ఓటు వేసి గెలిపించాలని కోరారు.

ఈ కార్యక్రమంలో బహుజన సమాజ్ పార్టీ మంథని నియోజకవర్గ అధ్యక్షులు రామిల్ల రాకెష్, మండల అధ్యక్షులు రాజ్ కుమార్, నాయకులు శంకర్, మత్స్యశాఖ అధ్యక్షులు,సభ్యులు,ముదిరాజ్ కులస్తులు పాల్గొన్నారు.

కాటారం పోలీస్ స్టేషన్‌లో ఆయుధపూజ



నవతెలంగాణ-కాటారం

కాటారం పోలీస్ స్టేషన్లో ఆయుధ పూజలు నిర్వహించారు. పోలీస్ స్టేషన్లో ఉపయోగించే తుపాకులు వాహనాలకు సీఐ రంజిత్ రావు, ఎస్సైలు అభినవ్, శ్రీనివాస్, ప్రసాద్ సాంప్రదాయ బద్దంగా ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా సిఐ రంజిత్ రావు మాట్లాడుతూ విజయదశమి రోజున ఏ కార్యక్రమం చేపట్టిన దేవుడు ఆశీస్సులు ఉంటాయని, కత్తి మీద సాము లాంటి వత్తిలో ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ పోలీసులు సేవలు అందిస్తున్నారని రంజిత్ రావు పేర్కొన్నారు.

పోలీస్ స్టేషన్ కు సహాయం కోసం వచ్చిన వారికి జాతి మత కుల వివక్ష లేకుండా సహాయం చేయాలని పోలీస్ సిబ్బందికి సిఐ గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కొయ్యూర్ పోలీస్ స్టేషన్‌లో ఆయుధ పూజ



నవతెలంగాణ-మల్హర్‌రావు

మండలంలోని కొయ్యూర్ పోలీస్ స్టేషన్లో దసరా పండగ పురస్కరించుకుని కొయ్యూర్ ఎస్ఐ వడ్లకొండ నరేశ్ ఆధ్వర్యంలో ఆయుధ పూజ నిర్వహించారు. ఆయుదాలతోపాటు, వాహనాలకు పూజలు నిర్వహించారు. చెడుపై విజయం సాధించిన విజయానికి గుర్తుగా విజయదశమి పండగను నిర్వహించుకుంటామని ఈ సందర్భంగా ఎస్ఐ చెప్పారు. సమాజంలో చెడును పారద్రోలాడానికి పోలీసులు నిరంతరం కషి చేయునట్లుగా తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ కుమారస్వామి, పోలీసులు పాల్గొన్నారు.

26న బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తల సమావేశం

నవతెలంగాణ-మహదేవ్‌పూర్

మహాదేవపూర్, పలిమెల మండలాల బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తల సమావేశం.తేదీ 26వతేదీ గురువారం ఉదయం 10.గంటలకు మహాదేవపూర్ మండల కేంద్రంలో , మహాదేవపూర్, పలిమెల మండలాల బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తల సమావేశం జరుగునని, . ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా మంథని నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధుకర్ , జయశంకర్ భూపాలపల్లి జిల్లా జెడ్పి చైర్ పర్సన్ జక్కు శ్రీహర్షిని-రాకేష్ పాల్గొంటారు. ఈసమావేశానికి బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు పాల్గొని విజయవంతం .చేయాలని మండల పార్టీ అధ్యక్షులు, దేవస్థానం చైర్మన్ లింగంపల్లి .శ్రీనివాసరావు మంగళవారం తెలిపారు